సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com
శనివారం | 24 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 120
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ పౌర్ణమి సా.5.11, మఖ రా.9.45 వ్యర్జం ఉ.8.33 నుంచి 10.19 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.02 వరకు



6 లో

## అర్ధరాత్రి వేళ..
# రోడ్‌పై ప్రధాని

● కొత్తగా నిర్మించిన రహదారి మార్గం తనిఖీ ● రూ. 360 కోట్లతో ఇటీవలే ఈ మార్గం ప్రారంభించిన మోడీ ● రాత్రి వేళ విషయం తెలియగానే చూసేందుకు బారులు తీరిన ప్రజలు ● శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని ● సెయింట్ గురు రవిదాస్ 647వ జయంతి వేడుకల్లో ప్రత్యేక పూజలు ● కాశీ మినీ పంజాబ్‌ను తలపిస్తుందని వ్యాఖ్యలు


వారణాసిలో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ. గురువారం రాత్రి తన సొంత నియోజకవర్గం వారణాసి చేరుకున్న ఆయన.. వచ్చీ రాగానే స్థానికంగా ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన శివ్పూర్– ఫుల్వరియా – లహ్రతారా మార్గ్ను అర్ధరాత్రి వేళ తనిఖీ చేశారు. ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని సోషల్ మీడియాలో పంచుకున్నారు. రూ.360కోట్లతో నిర్మించిన ఈ మార్గ్ను ఇటీవలే ప్రారంభించారు. దీని వల్ల దక్షిణ వారణాసి ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయని మోదీ తెలిపారు.

## చైనాది మైండ్ గేమ్..



6 లో

● రష్యాది పాలనా దక్షత
● విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్



6 లో

## చంద్రుడి ఉపరితలం చేరిన
# తొలి ప్రైవేటు ల్యాండర్
### ప్రకటించిన ఇంట్యూటివ్ మెషీన్స్

అమెరికాకు చెందిన ప్రైవేటు ల్యాండర్ ఒడిస్సస్ గురువారం చంద్రుడిపై దిగింది. 1972లో అపోలో మిషన్ తర్వాత నాసా చేపట్టిన చంద్రమండల యాత్ర ఇదే కావడం గమనార్హం. తాజా ప్రయోగంతో ఒక ప్రైవేటు సంస్థ చంద్ర మండల యాత్రను తొలిసారిగా దిగ్విజయంగా చేపట్టినట్లయింది.
గతవారమే ఇంట్యూటివ్ మెషీన్స్ ఈ ల్యాండర్తో కూడిన రాకెట్ను ప్రయోగించింది. ల్యాండర్ నుంచి వచ్చే సంకేతాలు బలహీనంగా ఉన్నాయని ఇంట్యూటివ్ మెషీన్స్ వెల్లడించింది. అయితే, చంద్రుడి ఉపరితలంపై దిగిందని మాత్రం ధ్రువీకరణ అయినట్లు తెలిపింది.

## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



5 లో

## వైసీపీ అరాచకాలను ఎదిరించి గెలవాలి



7 లో

● ఎన్నికల కురుక్షేత్రంలో సై అంటూ ముందుకు కదలాలి
● సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపు
● చిత్తూరులో కార్యకర్త మోహన్ కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ

## వామపక్షాలతో ఎన్నికల పొత్తుపై చర్చించాం



2 లో

● రాష్ట్రాల వారీగా ఇండియా కూటమి సీట్ల సర్దుబాటు
● ఏపీలో వామపక్ష నేతలతో చర్చించిన షర్మిల
● కాంగ్రెస్‌తోనే ఏపీకి మేలు జరుగుతుంది
● విభజన హామీలు నెరవేరాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యం ● కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు



7 లో

## మేడారం జాతరలో పాల్గొనడం సంతోషకరం



3 లో

● తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్
● దేశంలోనే అతిపెద్ద ట్రైబల్ మహా జాతర సందర్భంగా ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక శుభాకాంక్షలు
● కేంద్ర గిరిజన మంత్రితో కలిసి సమ్మక్క సారలమ్మ మహా జాతరలో పాల్గొన్న గవర్నర్ దంపతులు

## ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను నిందితురాలిగా చేర్చిన సీబీఐ..



6 లో

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితకు మరో షాక్ తగిలింది. కవితను నిందితురాలిగా చేర్చుతూ సీబీఐ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 26న విచారణకు రావాలని ఆదేశించింది.గతంలో సమాచారం కోసం కవితను ప్రశ్నించిన సీబీఐ తాజాగా ఢిల్లీ లిక్కర్ కేసులో కల్వకుంట్ల కవితను నిందితురాలిగా చేర్చుతూ నోటీసులు జారీ చేసింది. మాగుంట రాఘవ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కవితను నిందితుల జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. దీంతో బీఆఎస్ వర్గాల్లో టెన్షన్ మొదలయ్యింది.

## ప్రతీ అడుగు...
# పేదల సంక్షేమం కోసమే



2 లో

● అక్కచెల్లెమ్మలను మిలీనియర్లుగా చేస్తున్నాం ● నామినేటెడ్ పదవుల్ని చట్టం చేసి 50 శాతం పేదల చేతుల్లో పెట్టాం ● రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లు నిర్మించాం ● చరిత్రలోనే తొలిసారి పేదలకు 31.19 లక్షల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ అందజేస్తున్నాం ● ఎన్నికలకు మనం సిద్ధం అంటే కుప్పంలో ప్రజలు బాబుకి బైబై అంటున్నారు ● ఒంగోలులో పేదల ఇళ్ల పట్టాల పంపిణీ ● కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

## కంటోన్మెట్ ఎమ్మెల్యే... రోడ్డు ప్రమాదంలో
# దుర్మరణం



6 లో

● పటాన్‌చెరు సమీపంలో ఓఆర్ఆర్‌పై ఘటన ● ప్రమాద స్థలంలోనే మృతి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే ● లాస్య నందిత మృతి పట్ల పలువురి సంతాపం ● అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు



3 లో

## 27న రెండు హామీల అమలు

● రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే రైతులకు శుభవార్త ● సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 24న జగన్ అక్రమ ఇసుక దోపిడిపై
# టీడీపీ- జనసేన ఆందోళనలు



2 లో

ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

జగన్ రెడ్డి అక్రమ ఇసుక దోపిడిపై శనివారం టీడీపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## అద్దంకి సిద్ధం సభ చరిత్రలో నిలవాలి



7 లో

● సిద్ధం సభ ఏర్పాట్ల సన్నాహక సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి




2 లో

## వివాదాలకు ఆస్కారం లేకుండా
# కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు

● గుర్తింపు పొందిన పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోండి ● ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరించండి ● ఎన్నికల బందోబస్తు, సీజర్ అంశాలపై ఎస్పీలతో ప్రతి వారం సమీక్షా ● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

## నేడు టీడీపీ మొదటి జాబితా?



7 లో

● మంచి ముహూర్తం వచ్చేసిందన్న నేతలు
● సీనియర్లతో బాబు కీలక భేటీ



## వివాదాలకు ఆస్కారం లేకుండా కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు

- గుర్తింపు పొందిన పార్టీ ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోండి
- ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరించండి
- ఎన్నికల బందోబస్తు, సీజర్ అంశాలపై ఎస్పీలతో ప్రతి వారం సమీక్షా
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు మరియు ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి అందే ఫిర్యాదుల పరిష్కారం విషయంలో ఎంతో పారదర్శకంగా వ్యవహరించాలని, నిర్ణీత కాలవ్యవధిలో ఆ ఫిర్యాదులను పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదికను సంబంధిత పార్టీల ప్రతినిధులకు, ఫిర్యాదుదారునికి అందజేయాలని సూచించారు. అదే విధంగా దిన పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తాంశాలపై కూడా తగు చర్యలు తీసుకుని, సంబందిత వివరాలను ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశలో వివరించాలన్నారు.

# ప్రతీ అడుగు పేదల సంక్షేమం కోసమే

- అక్కచెల్లెమ్మలను మిలీనియర్లుగా చేస్తున్నాం
- నామినేటెడ్ పదవుల్ని చట్టం చేసి 50 శాతం పేదల చేతుల్లో పెట్టాం
- రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లు నిర్మించాం
- చరిత్రలోనే తొలిసారి పేదలకు 31.19 లక్షల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ అందజేస్తున్నాం
- ఎన్నికలకు మనం సిద్ధం అంటే కుప్పంలో ప్రజలు బాబుకి బైబై అంటున్నారు
- మన ప్రభుత్వంలో పెత్తందారులకు కాదు పేదలకే పదవులు
- ప్రకాశం జిల్లా ఒంగోలులో పేదల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి






ఒంగోలు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రెండు లక్షల యాభై ఐదు వేల కోట్ల రూపాయలు ఇంటింటికీ అందించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఒంగోలు బహిరంగ సభలో మాట్లాడుతూ గతంలో అందని నామినేటెడ్ పదవుల్ని చట్టం చేసి 50 శాతం పేదల చేతుల్లో పెట్టామన్నారు. ఎమ్మెల్యేలకు, ఐఎఎస్ అధికారులకు ఇచ్చే నిబంధనల ప్రకారమే పేదలకు ఇళ్ళ పట్టాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. పది సంవత్సరాల తరువాత అమ్ముకునే హక్కు లబ్దిదారులకు లభిస్తాయన్నారు. ప్రతిపక్ష పార్టీలు సృష్టించిన అవరోధాలు దాటుకుని పని చేస్తున్నామని జగన్ అన్నారు. ప్రైవేటు లే లేఔట్లకి ధీటుగా ఊళ్లు నిర్మిస్తున్నామని జగన్ తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లు నిర్మాణం జరుగుతోందన్నారు. అక్కచెల్లెమ్మలను మిలీనియర్లుగా చేస్తున్నామన్నారు. 1191 కేసులు వేశారు : రెండు లక్షల కోట్ల నుంచి మూడు లక్షల కోట్లు ఇళ్ళ కోసం ఖర్చు చేస్తున్నామని జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒక సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా రాక్షసుల్లా అడ్డుకునేందుకు చంద్రబాబు, ఆయన మనుషులు 1191 కేసులు వేశారన్నారు. పెత్తందారి బాబు పేదలకు ఇచ్చింది కన్నీళ్లేనన్నారు. ఒక్క ఒంగోలులోనే 21 వేల మంది పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నామన్నారు. ఒంగోలులో ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా అడ్డుకునేందుకు చంద్రబాబు కోర్టులో కేసు వేశాడన్నారు. రూ.334 కోట్లతో ఒంగోలులో రోజూ తాగు నీరు అందించేందుకు శంఖుస్థాపన చేశామన్నారు. అమరావతి రాజధానిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తుంటే అడ్డుకున్నారని జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇదే సమయంలో దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 58 నెలల కాలంలో పేదల బతుకులు మారాలని అడుగులు వేశాం. ప్రతీ అడుగు పేదల సంక్షేమం కోసం వేశామన్నారు. చరిత్రలోనే తొలిసారిగా పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ జరిగాయి. ఇళ్ల స్థలాలపై లబ్ధిదారులకు సర్వహక్కులు కల్పిస్తున్నాం. పేదల కోసం పెత్తందారులపై అనేక పోరాటాలు చేశామన్నారు. 20,840 ఇళ్ల స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ పంపిణీ : చరిత్రలోనే తొలిసారి పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ అందజేస్తున్నాం. తద్వారా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తున్నాం. మరో మంచి పనికి ఒంగోలు నుంచి శ్రీకారం చుడుతున్నాం. ప్రతీ అడుగు పేదల సంక్షేమం కోసం వేశాం. ఈ 58 నెలల్లో పేదల బతుకులు మారాలని అడుగులు వేశాం. దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయం ఉండకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాం అని సీఎం జగన్ పేర్కొన్నారు.

ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, కట్టుకోడానికి ఇళ్లు కూడా మంజూరు చేసి, ఆ పత్రాలు కూడా పంపిణీని సీఎం జగన్ ప్రారంభించారు.

దీంతో పాటు 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' కింద రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరు మీదుగానే సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని సీఎం జగన్ ఒంగోలు వేదికగా లాంఛనంగా ప్రారంభించారు. అర్హులైన 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు ఇంటి స్థలాల కోసం ప్రభుత్వం మల్లేశ్వరపురం, అగ్రహారం, యరజర్ల, వెంగముక్కల పాలెం గ్రామాల్లో 536.11 ఎకరాలను భూసేకరణ ద్వారా సమీకరించి రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్ అందజేసినట్లు సీఎం జగన్ వివరించారు. భూమి కొనుగోలు, జగనన్న టౌన్ షిప్ ల అభివృద్ధికి రూ.210 కోట్లు.. లే అవుట్ల అభివృద్ధికి రూ. 21.33 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

మన ప్రభుత్వంలో పెత్తందారులకు కాదు పేదలకే పదవులు : గతంలో పెత్తందారులకు మాత్రమే నామినేటెడ్ పదవులు ఉండేవని, మన ప్రభుత్వంలో బలహీన వర్గాలకు పదవులు ఇచ్చామని సీఎం జగన్ పేర్కొన్నారు. పెత్తం దారులతో జరిగే ఈ యుద్ధంలో ప్రజలు గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించాలని విజ్ఞప్తి చేశారు. పేదల ఆత్మగౌరవం గురించి గతంలో ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదన్నారు. అక్కచెల్లెమ్మల కోసం అనేక పథకాలు తెచ్చామని, మన ప్రభుత్వంలో అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారత పెరిగిందని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు ఎన్.అగ్రహారంలో నిర్వహించిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీని సీఎం జగన్ ప్రారంభించారు. అంతకు ముందు ఒంగోలు తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ మన ప్రభుత్వంలో పేద మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చి ఆర్థిక అంతరాలు తొలగించామన్నారు. ఈ మేరకు ఇళ్ల పట్టాలకు సంబంధించి గ్రామ సచివాలయాల నుంచి సర్టిఫైడ్ కాపీలు అందిస్తున్నట్లు సీఎం జగన్ వివరించారు. పేదల కోసం పెత్తందారులపై అనేక పోరాటాలు చేశామని, ఇంటింటికీ తలుపు వద్దే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. నాడు నేడుతో విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు : నాడు నేడుతో విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చినట్లు సీఎం జగన్ తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తుండటంతో పాటు చికిత్స కోసం వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తూ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచినట్లు వివరించారు. ఎక్కువ వ్యాధులను ఆరోగ్య శ్రీ కింద కవర్ అయ్యేలా ప్రొసీజర్స్ను 3,300కు పెంచామన్నారు. పేదల ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు చేస్తూ రోగులు కోలుకునేంత వరకు ప్రభుత్వమే ఆసరా అందిస్తుందన్నారు. ఎస్సీ కులాల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు : ముఖ్యమంత్రి స్థాయిలో ఉంటూ చంద్రబాబు ఎస్సీ కులాల్లో పుట్టాలని ఎవరైనా పుట్టాలనుకుంటారా అని అన్యాయమైన స్టేట్ మెంట్ ఇచ్చి, ఎస్సీలంతా గుణపాఠం చెబుతారనే భయం లేకుండా, బాబు రాజకీయంగా బరితెగించి ఉండగలుగుతున్నాడంటే ఇంతకన్నా దారుణం ఎక్కడైనా ఉంటుందా? అని సీఎం జగన్ ప్రశ్నించారు.

బీసీల తోకలు కత్తిరిస్తా, ఖబడ్దార్ అని కూడా బాబు ఈ రాష్ట్ర రాజకీయాల్లో బీసీలంతా తనకు గుణపాఠం చెబుతారన్న విషయం చంద్రబాబు అర్ధం కావడం లేదా అన్నారు. పేద వర్గాలకు ఇళ్ల నిర్మాణం చేయకపోయినా, రైతులకు బేషరతుగా పూర్తిగా రుణమాఫీ చేస్తానని మోసం చేసిన ఈ మాయలోడు ఏ జంకూగొంకూ లేకుండా ఇప్పటికీ ఈ రాష్ట్ర రాజకీయాల్లో ఉండటం కంటే దారుణం మరొకటి ఉండదన్నారు. పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు మొదటి సంతకంతోనే రుణాలుమాఫీ చేస్తానని ఒక్క రూపాయి కూడా మాఫీ చేయని చంద్రబాబుకు ప్రజలే గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. 2014 ఎన్నికల్లో 650 వాగ్దానాలిచ్చి మేనిఫెస్టోగా చూపించి ప్రతి సామాజికవర్గానికి అది చేస్తా ఇది చేస్తానని 10 శాతం కూడా అమలు చేయకపోయినా, ప్రజలు తనను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం లేదని తెలిసినా, నిస్సిగ్గుగా మళ్లీ ఎన్నికలొచ్చేసరికి కొత్త మేనిఫెస్టో తెచ్చి ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంజ్ కారు కొనిస్తానంటూ చంద్రబాబు ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

## 24న జగన్ అక్రమ ఇసుక దోపిడిపై టీడీపీ- జనసేన ఆందోళనలు

**ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్ రెడ్డి అక్రమ ఇసుక దోపిడిపై శనివారం టీడీపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే టీడీపీ ఇచ్చిన ఉచిత ఇసుకను రద్దు చేసి ఇసుక మాఫియాతో జగన్ రెడ్డి ఐదేళ్లలో రూ. 50 వేల కోట్ల లూటీకి పాల్పడ్డారని చెప్పారు. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని అక్రమ తవ్వకాల ఫొటోలు, నకిలీ బిల్లు పుస్తకాలు, తదితర ఆధారాలతో సహా కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఎంఓఈఎఫ్), ఎన్జీటి నిర్ధారించాయని, అయినా జగన్ రెడ్డి మాత్రం ఇసుక దోపిడిని ఆపటం లేదని మండిపడ్డారు. ఏపీ వ్యాప్తంగా వైసీపీ నేతల కనుసన్నల్లో 500కి పైగా ఇసుక రీచ్లో అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని చెప్పారు. ఈ అక్రమ ఇసుక తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన కూటమి నేతలు, కార్యకర్తలు ఆందోళనలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా టీడీపీ, జనసేన శ్రేణులు ఇసుక రీచ్ల వద్ద నిరసనలు తెలపటంతో పాటు వైసీపీ అక్రమ ఇసుక దోపిడికి సంబంధించిన ఫొటోలు, సెల్ఫీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అచ్చెన్నాయుడు అన్నారు.

## ఆ విషయంలో వారిద్దరూ జైలుకెళ్లడం ఖాయం

**టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్**



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఇసుకాసురుడు జగన్ రెడ్డి..మంత్ర పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన దోపిడీకి జైలుకెళ్లడం ఖాయమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అక్రమ ఇసుక తవ్వకాలపై కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఎన్జీటీకి ఇచ్చిన నివేదికపై జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి ఎందుకు నోరువిప్పడం లేదని ప్రశ్నించారు. తన తొత్తు డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డితో కలిసి పెద్దిరెడ్డి మీడియా ముందుకొచ్చి ఎన్జీటీ నివేదికపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏపీలో జరుగుతున్న ఇసుక దోపిడీని కప్పిపుచ్చుతూ గతంలో వెంకటరెడ్డి ఏకంగా ఎన్జీటీకే తప్పుడు సమాచారమిచ్చారని మండిపడ్డారు. ఇసుకాసురుడు జగన్ రెడ్డి మొత్తంగా పాల్పడిన ఇసుక లూఠీ రూ.50వేల నుంచి రూ.60వేల కోట్లని గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజెంటేషన్ ద్వారా చెప్పింది నూటికి నూరుశాతం వాస్తవమని నేడు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఉమ్మడి కమిటీ తేల్చిచెప్పిందన్నారు. పేదలు ఇళ్లు నిర్మించుకోవడానికి వీల్లేకుండా వేల కోట్ల ఇసుక దోపిడీకి పాల్పడిన జగన్ రెడ్డి పేదవాడా? అని నిలదీశారు. తన ఇసుక దోపిడీ కోసం ముఖ్యమంత్రే ఏకంగా ప్రభుత్వ అధికారులతో ఏకంగా ఎన్జీటీకే తప్పుడు నివేదికలు ఇప్పించే స్థాయికి వెళ్లారని ధ్వజమెత్తారు. ఒక్కరోజు కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఇసుక తవ్వకాలపై సమీక్ష చేసింది లేదన్నారు. తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకున్నది లేదని మండిపడ్డారు.

## వైసీపీ కనుమరుగు కావడం ఖాయం

**మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



పల్నాడు, సూర్య బ్యూరో ప్రతినిధి : సీఎం జగన్రెడ్డికి పేదల ఉసురు తగిలి రాబోయే ఎన్నికల్లో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. గృహ నిర్మాణంపై ప్రభుత్వానికి పుల్లారావు శుక్రవారం సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. టిడ్కో ఇళ్ల వద్ద టీడీపీ - జనసేన నాయకులతో ఆందోళనకు దిగారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయంలో రికార్డు స్థాయిలో గృహనిర్మాణాలు జరిగాయని తెలిపారు. టిడ్కో ఇళ్ల సముదాయంలో అన్ని వసతులు ఆనాడే కల్పించామని చెప్పారు. వైసీపీ పాలనలో 500 కుటుంబాలు కూడా ఇళ్లలోకి రాలేదని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా టిడ్కో ఇళ్ల సముదాయం మారిందని మండిపడ్డారు. ఐదేళ్లలో వైసీపీ కట్టిన ఇళ్లెన్ని? అవి ఎక్కడ? జవాబు చెప్పగలరా? అని ప్రశ్నించారు. పేదల ఉసురు తగలబట్టే ఆరు నెలల ముందే వైసీపీ నేతలు గుంటూరు పారిపోయారని ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు.

## ప్రజాధనంతో జగన్ హెలికాప్టర్లు ఎలా సమకూర్చుకుంటారు?

**జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



తాడేపల్లిగూడెం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఈ నెల 28న జనసేన-టీడీపీ సభ నిర్వహిస్తోందని, ఉమ్మడి ప్రణాళికలను సభ ద్వారా వెల్లడించబోతున్నామని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసమే తమ పొత్తు అని వివరించారు. ప్రజా ధనంతో జగన్ హెలికాప్టర్లు ఎలా సమకూర్చుకుంటారని ప్రశ్నించారు. దిగిపోయే ముందు కూడా జగన్ ఖజానా ఖాళీ చేస్తున్నారు. వైసీపీ ప్రచారం కోసం ప్రభుత్వ ధనం ఎలా వాడతారు? హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవడంపై విచారణ చేపట్టాలి. జనసేన, టీడీపీతో భాజపా కలవాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సాయం అవసరమని నాదెండ్ల మనోహర్ అన్నారు.

## వామపక్షాలతో ఎన్నికల పొత్తుపై చర్చించాం

- రాష్ట్రాల వారీగా ఇండియా కూటమి సీట్ల సర్దుబాటు
- ఏపీలో వామపక్ష నేతలతో చర్చించిన షర్మిల
- కాంగ్రెస్‌తోనే ఏపీకి మేలు జరుగుతుంది
- విభజన హామీలు నెరవేరాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో వామపక్షాలతో పొత్తుల దిశగా కాంగ్రెస్ చర్చలు ప్రారంభించింది. విజయవాడలోని పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్లో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో సీపీఐ, సీపీఎం నేతలు సమావేశమయ్యారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అంశం, పొత్తులు, సీట్ల సర్దుబాటుపై వారు చర్చించారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో వామ పక్ష పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. భేటీ అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ జగన్ మనకు రాజధాని లేకుండా చేశారు. ఉమ్మడిగా ప్రజా పోరాటాలు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. హోదా తెస్తాం.. అధికారం ఇవ్వండని జగన్ అన్నారు. బీజేపీ మెడలు వంచుతామన్న జగన్ ఒక్క పోరాటం కూడా చేయలేదు. హోదా ఇవ్వకపోవడం వల్లే ఏపీకి పరిశ్రమలు రావడం లేదు. కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే ఏపీకి అప్పుడే ప్రత్యేక హోదా వచ్చేదని షర్మిల పేర్కొన్నారు. సీట్ల సర్దుబాటుపై త్వరలోనే నిర్ణయం : విపక్ష ఇండియా కూటమి రాష్ట్రాల వారీగా సీట్ల సర్దుబాటు చేసుకుంటూ వస్తోంది. ఇండియా కూటమిలో ప్రధాన పార్టీగా ఉన్న కాంగ్రెస్ తన మిత్ర పక్షాలతో వివిధ రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై చర్చలు జరుపుతోంది.

ఏపీలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. సీపీఐ, సీపీఎం అగ్రనేతలతో శుక్రవారం సమావేశమయ్యారు. సీపీఐ నుంచి రామకృష్ణ, జల్లి విల్సన్, అక్కినేని వనజ, నాగేశ్వరరావు, సీపీఎం నుంచి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, గఫూర్ హాజరయ్యారు. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని షర్మిల ఇప్పటికే ప్రకటించారు. అయితే ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కూడా దృష్టిలో ఉంచుకుని, నేడు మిత్ర పక్షాలకు సీట్ల కేటాయింపుపై చర్చించారు. దీనిపై షర్మిల ట్వీట్ చేశారు. ఆంధ్ర రాష్ట్ర హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తు, ఉమ్మడి పోరాటం సాగించే అంశాలపై చర్చ జరిగింది. కలిసికట్టుగా పోరాటాలు చేస్తే ఏదైనా సాధ్యం. ఉమ్మడి కార్యాచరణ, సీట్ల సర్దుబాటుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు బీజేపీకి బానిసలుగా మారి మన హక్కులను కాలరాస్తున్నాయి. రాష్ట్రానికి మేలు జరగాలన్నా, విభజన హామీలు నెరవేరాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని షర్మిల స్పష్టం చేశారు.

ఆళ్ల రామకృష్ణారెడ్డిపై ఉన్న ఒత్తిడి అంతా ఇంతా కాదు : మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తనకు దగ్గర మనిషి అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆయన ఎక్కడున్నా సంతోషంగా ఉండాలన్నారు. ఆళ్లపై ఉన్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఆయన చెల్లిగా నేను అర్థం చేసుకోగలను. ఒక మంచి పర్సన్ రాంగ్ ప్లేస్లో ఉన్నారని షర్మిల వ్యాఖ్యానించారు. శుక్రవారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఆర్.కే అన్నతో నాకు ఉన్న అనుబంధం వేరు.

ఆయన ఎన్ని ఒత్తిడులు ఉంటే పార్టీ మారారో నాకు తెలుసు. హీ రైట్ మ్యాన్ ఇన్ ది రాంగ్ ప్లేస్. రామకృష్ణకు నాకు రాజకీయాలు లేవు. నా మనస్సుకి దగ్గరైన వ్యక్తి రామకృష్ణ. రాజకీయంగా కారణాలు లేకపోతే వ్యక్తిగతంగా టార్గెట్ చేయాలి. వ్యక్తిగతంగా టార్గెట్ చేయమని చెప్పే అవసరం నాకు లేదని షర్మిల చెప్పుకొచ్చారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మళ్లీ వైసీపీ లో చేరిన విషయం తెలిసిందే. మంగళగిరిలో ఆయనను కాదని, ముఖ్యమంత్రి జగన్ మరొకరిని ఇన్చార్జిగా నియమించడంతో డిసెంబరు 11న వైసీపీకి , ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఆర్కే ఇకపై వైఎస్ షర్మిల నాయకత్వంలోనే నడుస్తా అంటూ ఆమె సమక్షంలో జనవరి 21న కాంగ్రెస్లో చేరారు. నెల తిరక్కుండానే ఆ పార్టీని వీడి తిరిగి వైసీపీ గూటికి చేరారు.

## వైసీపీ ప్రభుత్వం ఏ చట్టం పాటిస్తుంది?

### దిగిపోయే ముందు ప్రజాధనానికి గండి

- రూ. 25 కోట్లు ఖర్చు చేస్తూ హెలీకాప్టర్లు తీసుకున్నారు
- ప్రధాన మంత్రికి తప్ప ఎన్నికల సమయంలో ప్రభుత్వ హెలీకాప్టర్లు వాడే హక్కు ఎవరికీ లేదు
- జగన్ రెడ్డికి ఉన్న భద్రతా కారణాలు ఏంటో ప్రజలకు చెప్పాలి
- పజా ధనం దుర్వినియోగంపై విచారణ చేపడతాం
- బాధ్యులైన అధికారులపై చర్యలు తప్పవు
- తాడేపల్లిగూడెం జనసేన, టీడీపీ సభ రాష్ట్రానికి దిక్సూచి అవుతుంది
- తాడేపల్లిగూడెంలో మీడియాతో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్
- సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు పరిశీలన



తాడేపల్లిగూడెం, సూర్య బ్యూరో ప్రతినిధి : మరో 45 రోజుల్లో దిగిపోయే ముఖ్యమంత్రి రూ. 25 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసి రెండు హెలీకాప్టర్లు తీసుకోవడం కచ్చితంగా బాధ్యతారాహిత్యమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ వాహనాలు వాడరాదన్న చట్టాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం ఉల్లంఘించిందన్నారు. ఎన్నికల సమయంలో భద్రతా కారణాలతో ప్రభుత్వ హెలీకాప్టర్లు వాడే అవకాశం కేవలం ప్రధాన మంత్రికి మాత్రమే ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ రకం భద్రతా కారణాలతో ఎందుకు ఇబ్బంది పడుతున్నారో, ఎందుకు ప్రజల డబ్బు దుర్వినియోగం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం వద్ద జనసేన, టీడీపీ ఉమ్మడిగా నిర్వహించబోయే బహిరంగ సభ ప్రాంగణం వద్ద ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. సభ ఏర్పాట్లపై ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ సమాజంలో పెత్తందార్ల కోసం పని చేసే ఈ ముఖ్యమంత్రి ప్రజాధనంతో, వ్యక్తిగత భద్రత పేరు చెప్పి రెండు హెలీకాప్టర్లు తీసుకున్నారు. ఈ పోకడలను ఖండిస్తున్నాం. ప్రజల డబ్బుని పార్టీ కోసం, ఎన్నికల ప్రచారం కోసం ఎలా వినియోగిస్తారో చెప్పాలి? ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యక్రమాల వేదికలన్నింటినీ కూడా- ఈ ముఖ్యమంత్రి రాజకీయ అంశాల కోసం, ప్రతిపక్ష నేతలను విమర్శించడం కోసమే వినియోగించారు. ఇప్పుడు సిద్ధం అని సభలు నిర్వహించుకుంటున్నారు. ఇంత అవినీతి చేసిన ఈ ముఖ్యమంత్రి తన డబ్బులతో హెలీకాప్టర్లు పెట్టుకోలేకపోయారా? ప్రభుత్వ నిధులతో అద్దెకు తీసుకుంటున్న హెలికాప్టర్ల వ్యవహారం వెనుక ఉన్న అధికారులు కచ్చితంగా బాధ్యత వహించాలి. ప్రభుత్వం మారిన తర్వాత ఈ వ్యవహారంపై విచారణ జరుపుతాం. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వం ఏ చట్టం పాటిస్తుందో చెప్పాలి. రాజకీయ లబ్ది కోసం ప్రజాధనాన్ని వృథా చేయటం ఏంటి? ఈ వ్యవహారాన్ని వదిలిపెట్టం. ప్రజా క్షేత్రంలో ప్రశ్నిస్తామన్నారు.

బహిరంగ సభ రాష్ట్ర ప్రజలకు అంకితం : ఈ నెల 28న తాడేపల్లిగూడెం వద్ద జనసేన, తెలుగుదేశం పార్టీలు సంయుక్తంగా భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నాం.

## ఎర్రన్నాయుడు పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

**టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్**



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : మాజీ కేంద్ర మంత్రి కింజరావు ఎర్రన్నాయుడు పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు టీడీపీ జిల్లా కార్యాలయంలో దివంగత నేత ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమం జరిపారు. ఎర్రన్నాయుడు చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీలో ఉత్తరాంధ్ర వాణిని వినిపించిన వ్యక్తి ఎర్రన్నాయుడని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. వైసీపీ నాయకులు విచ్చలవిడిగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారంలో ఉన్న ఒక్క నెలలో అయిన సీఎం జగన్ సక్రమమైన పాలన అందించాలని పల్లా శ్రీనివాస్ కోరారు.



# ఎమ్మెల్యే మృతి పట్ల కేసీఆర్ సంతాపం

● పార్థివ దేహం వద్ద నివాళులు

● పార్టీ అండగా ఉంటుందని ప్రకటన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని తన విచారం వ్యక్తం చేశారు. కష్టకాలం లో వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా వుంటుందన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రత్యేక ప్రతినిధి పదవికి మల్లు రవి రాజీనామా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పటికే లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఆయన నాగర్కర్నూల్ లోక్సభ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఫలితంగానే రాజీనామా చేయాల్సి వచ్చింది అని చెప్పారు.

# 27న రెండు హామీల అమలు

● రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే రైతులకు శుభవార్త ● సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




మేడారం సూర్య బృందం/తెలంగాణ బ్యూరో ప్రతినిధి, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్): ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.500కే గ్యాస్ సిలెండర్, తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న చిక్కుముడులు విప్పుతూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మలకు ముఖ్యమంత్రి రేవంతడ్డి నిలువెత్తు బంగారం (బెల్లం), పసువు, కుంకుమ,గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు. రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీనిపై బ్యాంకులతో చర్చిస్తున్నామని, త్వరలోనే రైతులకు మంచి శుభవార్త చెప్పబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని ముఖ్యమంత్రి వునరుద్ఘాటించారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పామో...దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిని ప్రజలకు కనిపించేలా.. కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్బీ స్టేడియంలోనే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మామాఅల్లుళ్లు,తండ్రీకొడుకలు తమ ప్రభుత్వంపై గోబెల్సా అబద్ధవు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

**త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్ను నియమిస్తాం :** త్వరలోనే ప్రెస్ అకాడమీ ఛైర్మన్ను నియమిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి వంద రోజులు కాలేదని, పదేళ్లు ఓపిక పట్టారని, త్వరలోనే జర్నలిస్టుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వాన్ని తేవడంతోనే జర్నలిస్టుల పని అయిపోలేదని కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టడానికి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. వాళ్లు ఇద్దరి (బీజేపీ-బీఆర్ఎస్ను ఉద్దేశించి) సమన్వయం మీకు తెలుసని, ఉదయం, సాయంత్రం మాట్లాడుకుంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. పది సీట్లు బీజేపీకి, ఏడు సీట్లు కేసీఆర్కు మాట్లాడుకొని ఎన్నికలకు రాబోతున్నారని, ఆ చీకటి ఒప్పందాన్ని మీడియా మిత్రులు తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తితో.... :** సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలు విలసిల్లాలని, తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సమ్మక్క సారలమ్మను వేడుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంతడ్డి తెలిపారు. ఈ ప్రాంతంతో, ఈ ప్రాంత శాసనసభ్యురాలు, మంత్రి సీతక్కతో తనకున్న వ్యక్తిగత అనుబంధం.. రాజకీయంగా తామిద్దరం కలిసి చేసిన ప్రయాణం అందరికీ తెలుసని ముఖ్యమంత్రి అన్నారు. తాము ఏ ముఖ్య కార్యక్రమం తీసుకున్నాఇక్కడ సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు తీసుకొనే మొదలుపెట్టామన్నారు. 2023, ఫిబ్రవరి ఆరో తేదీన హాత్ సే హాత్ జోడోను ఇక్కడ నుంచే ప్రారంభించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రజా తీర్పు కాంగ్రెస్కు అనుకూలంగా ఉంటుంది.. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వ ఏర్పడుతుందని తాము ఆనాడే చెప్పామన్నారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులకు అసౌకర్యం కలగకుండా, అన్నిరకాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి చేస్తామని ఆనాడే చెప్పామని, అలానే చేశామన్నారు. అమ్మల ఆశీస్సులతో సీతక్క, కొండా సురేఖ మంత్రులయ్యారని, తమందరికీ వివిధ హోదాలు, బాధ్యతలు వచ్చాయనన్నారు. ఆ బాధ్యతతోనే సుమారు ఒక కోటి యాభై లక్షల మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దని, ఏర్పాట్లలో లోపం ఉండదనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం రూ.110 కోట్లను జాతరకు కేటాయించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికలు పూర్తికాగానే జాతరపై దృష్టి పెట్టాల్సి రావడంతో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను బృందంగా ఏర్పాటు చేసి సమన్వయంతో పనులు చేయించినట్లు చెప్పారు. ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే తమ ప్రభుత్వ తొలి నిర్ణయమని, జాతరకు ఆడ బిడ్డలు పెద్ద ఎత్తున వస్తున్న నేపథ్యంలో ఆరు వేల ఆర్టీసీ బస్సులతో రవాణా సౌకర్యం ఏర్పాటు చేశామని, అన్ని డిపోల నుంచి బస్సులను ఇక్కడి పంపాలని ఆదేశించడంతో పాటు అదనంగా వంద కొత్త బస్సులు కొనుగోలు చేసి జాతరకు వాటిని వినియోగించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 18 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత బస్సులు వినియోగించుకున్నారని, జాతరకు లక్షలాది మంది మహిళలు వచ్చేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడిందని ముఖ్యమంత్రి అన్నారు. సమ్మక్క-సారలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి అని, ప్రజలపై ఆధిపత్యం చలాయించాలనుకున్న, ప్రజలను పీడించైనా పన్నులు వసూలు చేయాలనుకున్న రాజులను పేదలు, ఆదివాసీ బిడ్డలైన తల్లీబిడ్డలు, తండ్రీ కొడుకులు అంతా కలిసికట్టుగా పోరాడారని ఆయన కొనియాడారు. బడుగుల, ఆదివాసీల పక్షాన కొట్లాడి నేలకు ఒరిగినందునే వందల సంవత్సరాలైనా సమ్మక్క సారలమ్మను దేవుళ్లుగా కొలుస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. తమను నమ్ముకున్న ప్రజల కోసం నిలబడి పాలకులతో కొట్లాడినందుకు అమరులై వారు దేవతలుగా వెలిశారని ముఖ్యమంత్రి శ్లాఘించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు పాలకుడు ప్రజలను వేధించినప్పుడు, పీడించినప్పుడు, ఆధిపత్యం చలాయించాలనుకుప్పుడల్లా ఎవరో ఒకరు నిలబడతారని, నిలబడ్డవాడు, నిటారుగా నిలబడి పేద ప్రజల పక్షాన కొట్లాడినవాడు విజయం సాధిస్తారనే స్ఫూర్తిని సమ్మక్క-సారలమ్మ నుంచి తాము పొందామని ముఖ్యమంత్రి అన్నారు. ఆ స్ఫూర్తితోనే పదేళ్లుగా పాలకులు చేస్తున్న అరాచకాన్ని, దోపిడీని, ప్రజలపై ఆధిపత్యం చలాయించాలనుకొని తామే రాజులం, శాశ్వతం అనుకున్న వారిపై తిరగబడి ప్రజల తరవున కొట్లాడామన్నారు. ఆ రోజు ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నిలబడినందునే ఈ రోజు పేదల ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి తెలిపారు. సమ్మక్క-సారలమ్మల స్ఫూర్తి ప్రజాస్వామిక దేశంలో తెలంగాణ రాష్ట్రంలో తమందరిని ప్రభావితం చేసి పోరాటంలో ముందుకు నడిపినందునే ఈరోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు చేరువై ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రయత్నాలతో నూటికి నూరు శాతం సమస్యలు పరిష్కారమయ్యాయని తాను అనలేదని, కానీ ఈ ప్రభుత్వం మాది, ఈ ప్రభుత్వానికి మా సమస్యలు చెప్పుకోవచ్చని, ఈ ప్రభుత్వం దగ్గరకు మేం వెళ్లొచ్చు, ఈ ప్రభుత్వం తమ వద్దకు వస్తుందని, మా గ్రామాల్లో మా మాట వింటుంది... మా సమస్యలు పరిష్కరిస్తుంది, తండాలు, గూడేల్లో కూడా ప్రజా



పాలన ప్రజలకు చేరువవుతందనే ఒక భరోసా, విశ్వాసాన్ని ఈ 75 రోజుల్లో తాము కల్పించే ప్రయత్నం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్తులోనూ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తామని, తమది ప్రజల ఎజెండా అని, ప్రజలు ఏం అంశాలను తమ దృష్టికి తీసుకువస్తున్నారో వాటినే ప్రజల ఎజెండాగా మార్చి ప్రభుత్వ విధానాలుగా మార్చి ముందుకు వెళుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

**ప్రధానమంత్రి సందర్శనకు రావాలి :** దక్షిణ కుంభమేళాలాంటి ఈ జాతరకు కోటిన్నర మంది భక్తులు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ పండగగా గుర్తించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం జాతరను జాతీయ పండగగా గుర్తించాలని తాము ఎన్ని సార్లు కోరినా అలా కుదరదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే వివక్ష చూపడం సరికాదని ముఖ్యమంత్రి హితవు పలికారు.

**కేసీఆర్ కుటుంబ దోపిడీ బీజేపీ ఎందుకు స్పందిచలేదు :** కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీ, అక్రమాలు, నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు చూపామని, కేసీఆర్ కళ్లు మూసుకొని ఫాంహౌస్లో ఉండడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కృష్ణా జలాలను తరలించుకుపోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రాన్ని రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో కేసీఆర్ దివాళా తీయించారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్లుగా దోపిడీకి పాల్పడుతుంటే పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగిన చందంగా ఏనాడూ ప్రధామనంత్రి నరేంద్ర మోదీ అడ్డుకోలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డపై తాము జ్యుడిషియల్ విచారణకు అనుమతి ఇచ్చిన తర్వాత దానిని సీబీఐకి అప్పగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు కేసీఆర్, కేటీఆర్ ఆ కుటుంబంపై కేసు పెట్టారా అని ఆయన ప్రశ్నించారు. సీబీఐ, ఈడీ, ఐటీ అన్నీ కేంద్రం దగ్గరే ఉన్నాఎందుకు స్పందించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

**సామాజిక న్యాయం- పారదర్శకత :** గతంలో ప్రతి పోస్టుకు డబ్బు ఇస్తే తప్ప పోస్టులు వచ్చేవి కావనిముఖ్యమంత్రి రేవంతడ్డి అన్నారు. తాము పారదర్శకంగా, సామాజిక న్యాయం పాటిస్తూ పోస్టింగ్లు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగుల్లో న్యాయం జరిగిందా లేదా అని ప్రభుత్వ ఉద్యోగులను అడగాలని ఆయన ప్రజలకు సూచించారు. గతంలో నెల చివర వరకు జీతాలు వచ్చేవి కావని, మొదటి నెల నాలుగో తేదీన, రెండో నెలలో మొదటి తారీఖు ఇవ్వడంతో ప్రభుత్వ ఉద్యోగులు ఆశ్చర్యపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాలనను గాడిలో పెడుతున్నామని, తాను, మంత్రులు సెలవు తీసుకోకుండా పని చేస్తున్నామని, ప్రజలకు మేలు జరిగేలా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**తెలంగాణ సమాజానికి స్వేచ్ఛ ఇచ్చాం :** సచివాలయంలోకి అందరినీ అనుమతిస్తున్నామని, గతంలో జర్నలిస్టులను సచివాలయంలోకి రానివ్వలేదని, ఇప్పుడు ప్రతి ఛాంబర్కు వెళ్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయానికి వెళ్లాలనుకున్న తనను, సీతక్కను గతంలో వెళ్లనివ్వలేదని ఆయన గుర్తు చేశారు. అంతా సచివాలయానికి వెళ్లే స్వేచ్ఛ ఉందని, తెలంగాణ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు.

## అమ్మవారికి నిలువెత్తు బంగారం ( బెల్లం)

### దర్శించుకుని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:మేడారం మహా జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ పండుగ సంధర్భంగా శుక్రవారం నాడు ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమ్మవారికి నిలువెత్తు బంగారం ( బెల్లం), పసువు కుంకుమ, గాజులు, సమర్పించి దర్శించుకుని ప్రత్యేక వూజలు నిర్వహించారు.ముఖ్య మంత్రి తో పాటు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), టూరిజం , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మురళి నాయక్,పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి , జాతర ప్రత్యేక అధికారులు శరత్ , ఆర్వి కర్ణన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ అంకిత్, ఎస్పీ శబరిష్, తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ మృతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీగా పని చేసిన జన్నత్ హుస్సేన్ తెలుగు రాష్ట్రానికి సుదీర్ఘ సేవలు అందించారని సీఎం గుర్తు చేసుకున్నారు. జన్నత్ హుస్సేన్ ఉమ్మడి రాష్ట్రంలో పలు జిల్లాల కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్న సమయంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా పని చేసి స్పెషల్ సీఎస్ హోదాలో రిటైరయ్యారు. తర్వాత సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ గా పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో అమల్లోకి తెచ్చిన ఉచిత విద్యుత్ పథకం విధివిధానాలను రూపొందించి రైతులకు మేలు చేయటంలో ఆయన విశేషంగా కృషి చేశారు. జన్నత్ హుస్సేన్ మృతి పట్ల ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మోడీతోనే దేశ భవిష్యత్తు : కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించినవని.. మోదీతోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ నాయకులే వద్దంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిందని ఆరోపించారు. దేశంలో సకల సమస్యలకు కాంగ్రెస్ కారణమన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుతో కశ్మీర్లో జాతీయ జెండా రెపరెపలాడుతోందన్నారు. 500 ఏళ్ల క్రితం నాటి అయోధ్య సమస్యను కేంద్ర ప్రభుత్వం శాంతి యుతంగా పరిష్కరించి, రామ మందిరాన్ని నిర్మించిందని తెలిపారు. 370 పార్లమెంటు స్థానాలు బీజేపీకి రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అందులో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూడా ఉండాలన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదని కిషన్రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీ




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీలు అవగా.. పలువురికి పదోన్నతులు లభించాయి. ఈ మేరకు ప్రభుత్వ సీఎస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రెటరీగా ప్రశాంత్ పాటిల్, జనగాం కలెక్టర్గా రిజ్వన్ భాష షేక్ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. సిద్దిపేట కలెక్టర్గా మను చౌదరి ఐఏఎస్ నియమితులయ్యారు. అలాగే జనగాం కలెక్టర్ శివలింగయ్యపై వేటు పడింది. జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శైలజా రామయ్యార్ ఐఏఎస్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# మేడారం జాతరలో పాల్గొనడం సంతోషకరం

● తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్

● దేశంలోనే అతిపెద్ద ట్రైబల్ మహా జాతర సందర్భంగా ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక శుభాకాంక్షలు

● కేంద్ర గిరిజన మంత్రితో కలిసి సమ్మక్క సారలమ్మ మహా జాతరలో పాల్గొన్న గవర్నర్ దంపతులు

మేడారం సూర్య బృందం/తెలంగాణ బ్యూరో ప్రతినిధి, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్): కుంభమేళా మేడారం మహా జాతరలో గవర్నర్ గా 3వ సారి పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ కేంద్ర గిరిజన మంత్రి అర్జున్ ముండా తో కలిసి మేడారం మహా జాతరలో కొలువు తీరిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు.

మేడారం మహా జాతరలో పాల్గొనేందుకు వచ్చిన గవర్నర్ దంపతులు, గిరిజన మంత్రికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ ముఖ్యంగా గిరిజనులు సంతోషంగా ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని, గిరిజనులకు అతి పెద్ద పండుగ మేడారం మహా జాతరలో 3వ సారి పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని గవర్నర్ తెలిపారు. తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర సందర్భంగా రాష్ట్రంలోని దేశంలోని గిరిజనులు అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు గవర్నర్ తెలిపారు. లక్షలాదిమంది భక్తులు వచ్చి అమ్మవార్లకు తమ మొక్కలు చెల్లించు కుంటున్నారని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గవర్నర్ గా విధులు నిర్వహిస్తూ తాను సైతం 6 గిరిజన, ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందని, ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం అవసరమైన కృషి చేస్తానని గవర్నర్ పేర్కొన్నారు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా మాట్లాడుతూ దేశ అభ్యున్నతిలో ఆదివాసీలు గిరిజనులు కీలక పాత్ర పోషిస్తున్నారని, దేశవ్యాప్తంగా దాదావు పది కోట్ల మంది ఆదివాసీలు గిరిజనులు నివసిస్తున్నారని, ఈ మహా జాతర



సందర్భంగా వారందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు.మేడారం మహా జాతరకు వచ్చి అమ్మవారు దర్శించుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలువుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజనుల సైతం మేడారం మహా జాతర గురించి తెలుసుకోవాలని, రాబోయే రోజుల్లో ఇక్కడి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం రాష్ట్ర మంత్రులు తెలంగాణ గవర్నర్ కు కేంద్ర గిరిజన మంత్రి ను సత్కరించారు .ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రత్యేక నోడల్ అధికారులు ఆర్వి కర్ణన్, కృష్ణ ఆదిత్య, జిల్లా ఎస్పీ శబరిష్, ఇతర ఉన్నతాధికారులు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగ సమస్యలపై సీఎం సమీక్ష నిర్వహించాలి

● ఉద్యోగాల భర్తీ క్యాలండర్ను విడుదల చేయాలి ● గురుకుల టీచర్ పోస్టుల భర్తీలో ఆప్షన్ పద్ధతి పాటించాలి

● ఒక్క బ్యాక్ లాగ్ పోస్టు లేకుండా భర్తీ చేయాలి ● యూనివర్సిటీ విద్యార్థుల భారీ ప్రదర్శన

● మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలోని వివిధ ప్రభుత్వ శాఖలల్లోని ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని అందుకోసం జాబ్ క్యాలండర్ను విడుదల చేయాలని కోరారు. శుక్రవారం రిలింక్వాష్/ ఆప్షన్ పాటించిఒకరికి ఒకే పోస్టు ఇచ్చి, మిగతా వారికి తదుపరి మెరిట్ వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులు యూనివర్సిటీ నుండి బి.సి సంఘం ఆఫీసు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. పోస్టు ఇచ్చి రాష్ట ప్రభుత్వం ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాలలో 12 వేల టీచర్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఇటీవల ఫలితాలు కూడా ప్రకటించారు. ఇందులో 5 కేటగిరి పోస్టులు యున్న జూనియర్ పిజి టీచర్స్, గ్రాడ్యుకేట్ టీచర్స్ పోస్టులు. ఇందులో సెలెక్ట్ అయిన అభ్యర్థులలో 400 మందికి పోస్టులు వచ్చినాయి. అయిన వారు ఒకే పోస్టును ఎంపిక చేసుకుంటారు. నిరుద్యోగ సమస్య తీవ్రతరంగా యున్న ఈ కాలంలో వేలాది బ్యాక్ లాగ్ గా మిగిలి పోతున్నాయి. 4 సంవత్సరాలు వందలాది సార్లు ధర్నా జరిపి టీచర్ పోస్టుల నోటిఫికేషన్ వేయించుకుంటే, పెద్ద ఎత్తున పోస్టులు బ్యాక్ లాగ్ గా ఉంచడం న్యాయమా? అని ప్రశ్నించారు. అందుకే రిలింక్వాష్ పద్ధతి ప్రవేశపెట్టి, ఆప్షన్ పద్ధతి ద్వారా మిగతా పోస్టులను మెరిట్ లో ఉన్న వారితో నింపాలన్నారు. చాలా గురుకుల అభ్యర్థులు అన్ని పోస్టులకు పరీక్షలు రాశారు. చాలా ఎక్కువమంది ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు ఎంపిక అవుతున్నారు. ఒక అభ్యర్థి డిఎల్కి ఎంపికైన వ్యక్తియే జెఎల్, పిజిటి, టిజిటి, పిడిలలో కూడా ఎంపిక అవుతున్నాడు. కానీ ఆ సదరు వ్యక్తి ఇన్ని ఉద్యోగాలు చేయలేడు. పై స్థాయి పోస్టులను ఎంపిక చేసుకుంటాడు. దీనివలన మిగతా ఉద్యోగాలలో బాక్లాగ్స్ ఏర్పడతాయి. కావున మొదట పై స్థాయి నుండి క్రింది స్థాయి పోస్టులను నింపగలరు. మరియు కొన్ని కారణాలవల్ల ఎంపికైన వ్యక్తి ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోవడం వల్ల ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ఎంపిక కావడం వల్ల ఆ ఉద్యోగంలో చేరక లేకపోతే గత ప్రభుత్వాలు రద్దు చేసిన ఆప్షన్ వునరుద్దించి దాన్ని తీసుకొని ఆ తదుపరి మెరిట్లో ఉన్న వ్యక్తిని ఎంపిక చేసినట్లయితే చాలా మంది అభ్యర్థులకు న్యాయం జరుగుతుంది. ఒక్క బ్యాక్లాగ్ పోస్టు ఉండకుండా భర్తీ చేయాలని కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ ర్యాలీకి నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీల వెంకటేష్, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నందగోపాల్, సి. రాజేందర్, అనంతయ్య, రామలింగం, రేగుల మధుసూదన్, హస్మ బేగం, ఉపేంద్ర, బాలరాజు, రాజేందర్, సుజాత లావణ్య, అలేఖ్య, లక్ష్మి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, హైదరాబాద్
జప్తు చేసిన వాహనాల విక్రయ ప్రకటన
Rc నెం. 3036/2024/S5, తేది: 22-02-2024
1. అటవీ శాఖ జప్తు చేసిన/ఖండించబడిన వాహనాలను యథాతథంగా, ఎక్కడ ఆధారం / షరతుగా ఉందో దానిని కొనుగోలు చేయడానికి బిడ్డర్ల నుండి జిల్లా అటవీ అధికారి, హైదరాబాద్ ద్వారా సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తోంది. 2. మొత్తం వాహనాల సంఖ్య (6) మరియు ఇన్నోవా, జైలో, క్వాలిస్, బొలెరో మరియు టాటా ఇండిగో రకాలు ఉన్నాయి. 3. టెండర్ ఫారమ్లను కార్యాలయం నుండి ఏదైనా పని దినములలో 01-03-2024 నుండి 13-03-2024 వరకుపొందవచ్చు. 4. టెండర్లు 13-03-2024 మ॥ 1.00 గంటల వరకు స్వీకరించబడతాయి
DIPR.RO.No.2791-DP/CL/Advt/1/2023-24, Dt : 23-02 -2024 సం/- డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
నిట్ టెండరు నోటీసు నెం.01/EE(PD-WZ-I)/GHMC/2023-24, తేది: 22-02-2024
**పని పేరు:** జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ నెం. 45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్ మరియు KBR ఎంట్రన్స్ జంక్షన్ వద్ద గ్రేడ్ సెపరేటర్ ప్రతిపాదనల సమీక్ష కోసం కన్సల్టెన్సీ సేవలు.. **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 23-02-2024 మ॥ 5.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 27-02-2024 మ॥ 4.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ కె. నవ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, (PD-WZ-I), GHMC, సెల్: 9989930522.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (PD-WZ-I), GHMC
DIPR.RO.No.10809-PP/CL/Advt/1/2023-24 , Dt : 23-02-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, ఎస్ఎల్పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్మెంట్ ప్రకటన
నిట్ నెం.43/EE/CIR-20/SLPZ/GHMC/2023-24, తేది: 22-02-2024
**పని వర్గీకరణ:** ఇతర పని. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 2.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 22-02-2024 మ॥ 4.00 గం॥ల నుండి **బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ మరియు సమయం:** 23-02-2024 మ॥ 4.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 20, ఎస్-ఎల్పి జోన్, GHMC, సెల్: 9849906745.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
DIPR.RO.No.10784-PP/CL/Advt/1/2023-24 , Dt : 23-02-2024

సూర్య
హైదరాబాద్
శనివారం
24 ఫిబ్రవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

## మయన్మార్ అంతర్ ఘర్షణలతో ప్రజల ఇబ్బంది

మయన్మార్ అగ్నేయాసియా దేశలలో ఒకటి. ఈ దేశానికి భారతదేశం, బంగ్లాదేశ్, చైనా, లావోస్, తాయ్ లాండ్ దేశాలు సరిహద్దు దేశాలుగా ఉన్నాయి. మొత్తం సరిహద్దు 1,930 కిలోమీటర్ల (1,200) పొడవులో మూడవ వంతు అడ్డంకులు లేని బంగాళా ఖాతం, అండమాన్ సముద్రతీరం ఉన్నాయి. దక్షిణాసియా దేశాలలో ఇది పొడవులో 2వ స్థానంలో ఉంది. జనసాంద్రతలో ప్రపంచంలో 24వ స్థానంలో ఉంది. బర్మా జన సంఖ్య 5.88 కోట్లు. మయన్మార్ గ్యాసోలిన్, ఎరువులు, ఫార్మాస్యూటికల్ వస్తువులు, పామాయిల్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారాల దిగుమతులపై ఎక్కువగా ఆధారపడు తుంది. మయన్మార్‌లో ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని తొలగించి మూడేళ్ల క్రితం మిలటరీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అప్పటి నుండి ఆర్మీ దళాలు సాయుధ ప్రతిపక్ష సమూహాల తో పోరాడుతున్నాయి. సైన్యం విచక్షణారహితంగా ఫిరంగిదళాలు మరియు వైమానిక దాడులను ఉపయోగించడం వలన అనేక మంది పౌరులు మరణించారు మరియు గాయపడ్డారు. పాఠశాలలతో సహా గ్రామాలు దెబ్బతిన్నాయి. వేలాది మంది పారిపోవాల్సి వచ్చింది. దేశంలోని అనేక ప్రాంతాలలో మొబైల్ ఇంటర్నెట్ డేటా మరియు నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగింది. ఇక్కడ మయన్మార్ మిలిటరీ మరియు ప్రజాస్వామ్య అనుకూల సాయుధ సమూహాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఇది అక్కడ సామూహిక స్థానభ్రంశం మరియు ప్రాణనష్టానికి దారితీశాయి. ఐక్యరాజ్యసమితి తాజా గణాంకాలు ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 2.7 మిలియన్ల మంది ప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారని చూపిస్తున్నాయి. ఇందులో దాదాపు 2.4 మిలియన్ల మంది ఫిబ్రవరి 2021 సైనిక స్వాధీనం తర్వాత నిర్మూలించబడ్డారు. సైనిక పాలనలో మూడవ సంవత్సరంలో, మయన్మార్ దేశవ్యాప్తంగా తీవ్ర ఘర్షణలు, తీవ్రమైన స్థూల ఆర్థిక అస్థిరత మరియు ప్రకృతి వైపరీత్యాల కారణంగా 2023లో ఎక్కువ సామాజిక ఆర్థిక కష్టాలను ఎదుర్కొంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో సంఘర్షణ కొనసాగుతోంది. జూలైలో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ కరెన్ని స్టేట్‌లో సైన్యం నిషేధిత మందుపాతరలను ఉపయోగించడం యుద్ధ నేరాలకు సమానమని నివేదించింది. మానవ హక్కుల సంస్థ ఫోర్టిఫై రైట్స్ కూడా కరెన్ని స్టేట్‌లో పౌరులపై దాడులు యుద్ధ నేరాలుగా ఉన్నాయని నివేదించింది. పశ్చిమ తీరంలో ఉన్న రాఖైన్ రాష్ట్రంలో పరిస్థితి దిగజారుతున్నట్లు యు యన్ మానవతా వ్యవహారాల కార్యాలయం ( ఒ సి హెచ్ ఎ ) ఈ వారం ప్రారంభంలో నివేదించింది. ఉత్తర షాన్ రాష్ట్రంలో కాల్పుల విరమణ కొనసాగడం వలన 2023 చివరిలో స్థానభ్రంశం చెందిన చాలా మంది ప్రజలు స్వదేశానికి తిరిగి రావడానికి వీలు కల్పించింది. గత సంవత్సరం ఈ ప్రాంతంలో ఘర్షణలు పెరగడంతో పారిపోయిన దాదాపు 23,000 మంది పౌరులు 15 టౌన్‌షిప్‌లలోని 141 సైట్‌లలో నిరాశ్రయులయ్యారు. వాయువ్య మరియు ఆగ్నేయ మయన్మార్‌లో సంఘర్షణ పరిస్థితి కొనసాగుతోందని సాయుధ ఘర్షణలు, వైమానిక దాడులు మరియు మోర్టార్ షెల్లింగ్‌తో పౌర భద్రత మరియు డ్రైవింగ్ స్థానభ్రంశం ప్రమాదకరంగా ఉందని

ఒ సి హెచ్ ఎ తెలిపింది. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల పురుషులు మరియు 18 నుండి 27 సంవత్సరాల వయస్సు గల స్త్రీలు కొంత కాలంపాటు తప్పనిసరిగా ఇప్పుడు సైన్యంలో పని చేయాలని, పురుషులు మరియు మహిళలు వరుసగా 45 మరియు 35 సంవత్సరాల వరకు కూడా పనిచేసే అవసరం రావచ్చని బలవంతంగా అధికారం చేపట్టిన తర్వాత దేశాన్ని పాలించే సైనిక ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఏప్రిల్ నుంచి నెలకు 5,000 మందిని ఎన్‌రోల్ చేసుకునేలా ప్లాన్ చేస్తోంది. సైనిక సేవను ఎగ్గొట్టిన లేదా ఇతరులకు సహాయం చేసిన వారికి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది. ఈ చర్య పౌరులకు మరింత పెద్ద ముప్పుగా మారుతోంది. ఇది తప్పనిసరి చేయటం వలన గ్రామాల్లో దాడులను రెట్టింపు చేస్తుంది. ఇటీవలి నెలల్లో మయన్మార్ నగరాల వీధుల నుండి యువకులను కిడ్నాప్ చేయబడ్డారని లేదా మిలిటరీలో చేరమని బలవంతంగా నివేదించారని అయితే గ్రామస్తులను పోర్టర్‌లుగా మరియు మానవ కవచాలుగా ఉపయోగించుకున్నారు. నిర్బంధం నుండి తప్పించుకోవడానికి సరిహద్దులు దాటి పారిపోయే సంఖ్యలు ఖచ్చితంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఒ సి హెచ్ ఎ హక్కుల నిపుణుడు మయన్మార్ లో ప్రభావితమైన కమ్యూనిటీల కోసం మానవతా సహాయం అందించాలని పిలుపు నిచ్చారు. దానితో సహా సరిహద్దుల మధ్య సహాయాన్ని అందించడంతోపాటు ప్రజాస్వామ్య పరివర్తనకు కట్టుబడి ఉన్న నాయకులకు మద్దతు తెలిపారు. ఇప్పుడు గతంలో కంటే అంతర్జాతీయ సమాజం మయన్మార్ ప్రజలను రక్షించడానికి అత్యవసరంగా వ్యవహరించాలి. అధిక ద్రవ్యోల్బణం, లాజిస్టిక్స్ అంతరాయం మరియు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సంఘర్షణల కారణంగా వ్యవసాయం, తయారీ మరియు వాణిజ్యంతో సహా వివిధ రంగాలలో మందగమనం కారణంగా 2024లో మయన్మార్ జిడిపి కేవలం 1 శాతం మాత్రమే పెరుగుతుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
suryaeditpage@gmail.com

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

# ప్రజాస్వామ్యం శాశ్వతంగా మిగలాలి

■ ఎన్నికలంటే ప్రజాస్వామ్య మనుగడకు ఒక వరం ■ ఓటు హక్కు ప్రజల తలరాతలను మార్చేలా ఉండాలి ■ రాజకీయ చదరంగ క్రీడా విన్యాసంలో ఓటర్లే పావులు ■ మనోధైర్యం గలవారే రాజకీయ స్థితప్రజ్ఞులు ■ రణమో, శరణమో తెలియక అయోమయావస్థలో కొంతమంది ■ అసాధ్యాలను మాటలతో సుసాధ్యాలు గా భ్రమింపచేస్తున్న వైనం



- సుంకవల్లి సత్తిరాజు
9704903463.

రాజకీయ పరమపద సోపానంలో ఎక్కించే నిచ్చెనలుంటాయి. క్రిందకు లాగేసే పాములు కూడా ఉంటాయి. రాజకీయ రణక్షేత్రంలో సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్న రాజకీయ యోధులు, వారిని నడిపించే రాజకీయ అతిరథ,మహారథులు ఈ విషయాన్ని గుర్తించాలి. నిరంతరం ప్రజాక్షేమం కోసం తపించిన వారు ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా వెలుగొందుతారు. వారికి జయాపజయాలతో సంబంధం లేదు. ఓడినా,గెలిచినా గెలు పోటములను సమానంగా స్వీకరించే మనోధైర్యం గలవారే రాజకీయ స్థితప్రజ్ఞులు. త్వరలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల సమర శంఖారావం పూరించనున్నది. రాజకీయ పక్షాలన్నీ ఇప్పటికే తమ అమ్ముల పొదిని విమర్శనాస్త్రాలతో నింపుకుని, ప్రత్యర్థులపై సంధించడానికి సిద్ధమైపోయాయి. విజయమో, వీర ఓటమో తెలియని సందిగ్ధంలో రాజకీయ రణ యోధులు వ్యూహ ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. రణమో, శరణమో తెలియక అయోమయావస్థలో కొంతమంది కొట్టుమిట్టాడుతున్నారు.ఎన్నికలు...ఎన్నెన్నో కలలు...అసాధ్యాలను మాటలతో సుసాధ్యాలు గా భ్రమింపచేస్తూ సాగే రాజకీయ క్రీడా ప్రహసనంలో గెలిచేది రాజకీయ పక్షాలు...ఓడిపోయేది ప్రజలు మాత్రమే. ఎన్నికలంటే ప్రజాస్వామ్య మనుగడకు ఒక వరం. ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కు ప్రజల తలరాతలను మార్చే విధంగా ఉండాలి. ఓటరు విజ్ఞత పైనే ప్రజాస్వామ్య మనుగడ ఆధారపడి ఉంది.ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర కీలకం. కీలెరిగి వాతపెట్టడం మానవ నైజం.ఓటెరిగి వాత పెట్టడం ఓటరు నైజం. ఎవరి మనసులో ఏముందో ఎవరికెరుక!! జయాపజయాలు దైవాధీనాలంటారు. అదొక విశ్వాసం మాత్రమే.కాని రాజకీయ అభ్యర్థుల తలరాతలు మార్చే ప్రజాస్వామ్య విధాతలు ఓటర్లు. ఎన్నికలప్పుడు అందరికీ గుర్తుకొచ్చే ఏకైక దేవుడు" ఓటరు". ఓటరు లోనే దైవత్వం గని, తన్మయత్వం చెందడం, ఓట్లవేటలో భాగంగా ఓటర్లకు ఎరవేయడం రాజకీయ పక్షాలకు సహజ నైజం. డబ్బుకు లోకం దాసోహం- మద్యానికి ఓటరు దేవుళ్ళ ఓట్లు బలిదానం. ఇదీ మన సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాట ఫలం- ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ఎన్నికల ప్రహసనం.మెదళ్ళను మోకాళ్లలో బంధించి,కనురెప్పలు కంటి పాపను నిద్రపుచ్చి, జోలపాడితే ఆ గమ్మత్తులో కమ్మగా కునుకు తీసి, లేచేసరికి ఊహించిన స్వర్గం కంటి ముందు కానరాక, చుట్టూ కటిక చీకటి కమ్ముకోగా మద్యం మత్తులో దొర్లిన నిద్రమత్తు వదిలి, మరుసటి రోజు వెలుతురొచ్చే సరికి వాస్తవ చిత్రం కనుల ముందు కఠినంగా గోచరిస్తుంది. ఇదీ నేటి రాజకీయ ముఖచిత్రం. రాజకీయమొక వైకుంఠపాళి.ఎక్కే నిచ్చెనలు...మ్రింగేసే సర్పాల పరమపద సోపానంలో ఓటరే అంతిమ పరాజితుడు. రాజకీయ చదరంగ క్రీడా విన్యాసంలో ఓటర్లే పావులు.

క్షణికావేశం కట్టలు త్రెంచుకోగా, రాజకీయ పక్షాలపై అభిమానం వీరావేశమై,అభ్యర్థుల గుణగణాలు క్షణకాలం మసక వెలుతురులో మాయమై,మద్యం మత్తులో నోట్లిచ్చే వారంతా ఆపత్కాలంలో ఆదుకునే వరప్రధాతలౌతారు.భోషాణాల్లో నిదురించి,నలిగిపోయిన నోట్లన్నీ నాలుక తెరచి ఒక్కసారిగా స్వేచ్ఛకోసం బయటకొచ్చి, ఓటరు జేబులో పడి ఎగిరిగంతేస్తే... హుషారెక్కిన యువత తమకిచ్చిన డబ్బుకు బహుమానంగా ఓట్ల డబ్బాలో విలువైన ఓటేసి బయటకొచ్చాక దిగులుగా దిక్కులు చూస్తూ, నేలచూపులు చూస్తూ, యథాశక్తి భారంగా దినదిన గండంగా బ్రతుకీడ్చడం సహజం.ఓట్ల పండగ ముగిసాక,మైకం కమ్మిన కళ్ళు తెరిచాక శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది.నిరాశ దహిస్తుంది. ఓటేసిన దేవుడు దెయ్యంలా అగుపిస్తాడు. సహాయం కోసం అర్థిస్తాడు. "అరువు రేపు..." అన్నట్లుగా ఐదేళ్లకు రా... అంటూ ఓటేయించుకున్న వారంతా గాంభీర్యం ప్రదర్శిస్తారు. ఓటేసిన వారంతా బిక్కమొహం పెట్టుకుని బిక్కచచ్చి మరో ఐదేళ్ళు తిట్టుకుంటూ బ్రతికేస్తారు.కాలం పరుగెత్తుతుంది- పరుగెత్తుతున్న కాలవాహినితో సాగలేక,చతికిల బడి,చేష్టలుడిగి చూస్తుంటే వర్తమానం గతమై వెక్కిరిస్తుంది. రోజులు నెలలుగా, నెలలు సంవత్సరాలుగా గతిస్తాయి. క్యాలెండర్లు మారతాయి. సగటు జీవుల బ్రతుకులు యథాతథంగానే ఉంటాయి.జీవించడానికి అవసరమైన వాటిని త్యజించి, కొద్దిపాటి చిల్లర కోసం అర్థించి, మద్యానికి వెచ్చించి, "ఎవరో వస్తారు...ఏదో చేస్తారు... ఏదోలా బ్రతుకీడ్చేద్దాం... ఆత్మాభిమానం అమ్మేద్దాం... మత్తులో చిత్తయిపోదాం...బ్రతుకు బాటలపై ముళ్ళను పరచుకుని రక్తమాంసాలను సైతం వ్యసనాలకు తగలేద్దాం"అనే ఓటరు నైజం మారాలి. పార్టీలు వేరైనా- రంగులు వేరైనా- కండువాల్లో ఒదిగిన బొమ్మలు ఎవరివైనా - జెండాలు పక్కనబెట్టి మంచి వారికి ఓటేయాలి. వ్యక్తిగత ఎజెండాల కోసం ప్రజలను వంచించే రాజకీయాలు మారాలి.ఓటును నమ్ముకోవాలి...అమ్ముకోకూడదు. పార్టీల గోల మనకెందుకు? మంచి అభ్యర్థికి ఓటేయాలి...కులమొద్దు...మతమొద్దు...పార్టీ రంగులసలే వద్దు... మంచోళ్ళంతా మనోళ్ళే... వారు ఏ పార్టీ వారైనా...ఏ కులమైనా..ఏ మతమైనా... ఇదే నిజమైన ప్రజాస్వామ్యం."కూడు- గూడు- గుడ్డ"- ఇవే ప్రతీ మనిషికి ప్రాథమిక అవసరాలు. విద్య,వైద్యం,ఆరోగ్యం,ఉపాధి బ్రతుకు బాటకు ఆవశ్యకాలు.ఎన్నికల వ్యవస్థలో సమూల మార్పులు రావాలి. రాజకీయ పార్టీల ధోరణి మారాలి.ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అరికట్టాలి. కుల,మత,ద్వేష భావాలు అడుగంటాలి. మంచి వ్యక్తులను తమ అభ్యర్థులుగా అన్నిరాజకీయ పార్టీలు ప్రకటించాలి.రాజకీయాల్లో కుప్పిగంతులను ప్రోత్సహించరాదు. ఆయారామ్- గయారామ్ సంస్కృతిని రాజకీయాలనుండి పారద్రోలాలి. పార్టీల గుర్తులతో ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు పార్టీలు ఫిరాయిస్తే తక్షణమే వారి పదవులు పోయేలా ఫిరాయింపుల చట్టం అమలు చేయాలి. రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు రాజకీయాలకు అతీతంగా ఉండాలి.పార్టీలను బట్టి కాకుండా అభ్యర్థుల గుణగణాలను బట్టి ఓటేసే వివేకం ప్రజల్లో కలగాలి. రాజకీయ వైరానికి స్వస్తి చెప్పాలి.రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తులు స్థానిక సంస్థల్లో పోటీ చేసేలా చట్ట సవరణ చేయాలి. మితిమీరిన ఎన్నికల ప్రచారాలను అరికట్టాలి.రాజకీయ వైరుధ్యాలు వ్యక్తిగత వైరంగా మారితే సమాజంలో అశాంతి ప్రబలుతుంది.అన్ని పార్టీలు దేశ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా తమ మధ్య విబేధాలకు స్వస్తివాక్యం పలకాలి. ఎన్నికల వరకే రాజకీయం.. .ఎన్నికలు ముగిసాక ప్రజా ప్రయోజనాలే పరమావధిగా అన్ని రాజకీయ పక్షాలు పని చేయాలి.ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. ఇవి రాజకీయ విధానాలపైనే ఉండాలి. వీటి ప్రభావం ప్రజలపై పడకూడదు.అప్పట్లో రాజ్ నారాయణ్ అపరకాళిగా వర్ణించే ఇందిరా గాంధీని ఓడించాడు. ఇందిరా గాంధీ అలహాబాద్ ఎన్నిక చెల్లదంటూ అప్పట్లో కోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ప్రకటించి, లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్, అద్వానీ,వాజ్ పేయి వంటి అతిరథ మహారథులను జైళ్ళలో బంధించింది. తదనంతర పరిణామాల్లో జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వం ఎంతో కాలం అధికారంలో కొనసాగలేక పోయినప్పటికీ నాన్- కాంగ్రెస్ ప్రభుత్వాల ఏర్పాటుకు ఇందిరా గాంధీ నిర్ణయాలు దోహదం చేసాయి. అయితే అంతకు ముందు ఏర్పడిన ప్రభుత్వాలు క్రీడా స్ఫూర్తితో పనిచేసాయి.అప్పట్లో ప్రముఖ కార్టూనిస్ట్ ఆర్.కె.లక్ష్మణ్ నెహ్రూపై వ్యంగ్యంగా కార్టూన్ లు వేసేవారు.వీటిని నెహ్రూ ఎంతగానో ఆస్వాదించి ఆర్.కె.లక్ష్మణ్ ను అభినందించేవారు. ఇలాంటి రాజకీయ స్ఫూర్తి నేటి రాజకీయ పక్షాలు అలవరచుకోవాలి. అప్పట్లో ఎన్టీరామారావును జలగం వెంగళరావు రకరకాల పేర్లు పెట్టి విమర్శించేవారు. ఆయన తిట్లే తనకు ఆశీర్వచనాలని ఎన్టీఆర్ అనేవారు. ఎన్.శ్రీనివాసులు రెడ్డి తెలుగు దేశం నుండి బయటకొచ్చిన తర్వాత ఎన్టీ ఆర్ ను తీవ్ర పద జాలంలో విమర్శించేవారు.ఎన్టీఆర్ పై ఎన్నో కార్టూన్లు, అభ్యంతరకరమైన సినిమాలు ప్రదర్శించబడినా, చాలా పత్రికలు పతాక శీర్షికల్లో అభ్యంతర రకమైన భాషను వాడినా వాటికి ఎన్టీఆర్ పెద్దగా స్పందించే వారు కాదు. అప్పట్లో ఓడిపోయి మాజీలైన ప్రధాను లు,ముఖ్యమంత్రులు నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు హాజరై రాజకీయాల్లో గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తి ప్రదర్శించేవారు. అయితే కాలం గడిచే కొద్దీ రాజకీయాల్లో మార్పులు సంభవించాయి.రాజకీయ నాయకుల మధ్య,పార్టీల మధ్య తీవ్రమైన వైరుధ్యాలు నెలకొంటున్నాయి. రాజకీయ కక్షల వలన సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నది. దేశంలోను,రాష్ట్రాలలోను ప్రజలు కుల,మత,వర్గ,ప్రాంత,భాషల పేరుతో విడిపోయారు. ఇలాంటి ధోరణులు అంతిమంగా దేశ సమైక్యతకు తీవ్రవిఘాతం కలిగిస్తాయి. రాజకీయాలంటే కేవలం అధికారం కోసం కొట్లాడు కునే వేదికల్లా దిగజారిపోవడం ప్రజాస్వామ్య హితాభిలాషులకు తీవ్ర వేదన కలిగిస్తున్నాయి.నగరాలు,పట్టణాలు, చివరకు పల్లెల్లో సైతం ప్రజల మధ్య కక్షలు,కార్పణ్యాలు నెలకొనడం బాధాకరం. రాజకీయాలు ప్రజల మధ్య కార్చిచ్చును రాజేయడం క్షంతవ్యం కాదు. ప్రశాంతమైన పల్లెలు సైతం రాజకీయాలకు రణరంగ క్షేత్రాలుగా రూపాంతరం చెందడం ఆందోళన కలిగిస్తున్నది. రాజకీయ పార్టీల్లో సౌహార్దం వెల్లివిరియాలి. రాజకీయ పక్షాల మధ్య పోటీ" క్రీడా స్ఫూర్తి "తో జరగాలి. ఇప్పటికే చాలా మంది రాజకీయాల పట్ల విముఖతతో తటస్థం గా ఉంటున్నారు. ఎన్నికల్లో ధనబలం ప్రాధాన్యత వహించడం వలన ఎంతోమంది విజ్ఞులు ఎన్నికల్లో పోటీ చేయడం మానుకున్నారు. రాజకీయ పక్షాలన్నీ ఒకే తానులోని ముక్కలుగా భావించి చాలామంది ఓటు వేయడం దండగనే నైరాశ్యం ప్రదర్శిస్తున్నారు. విద్యావిహీనుల కంటే విద్యావంతులే ఎన్నికల ప్రహసనం చూసి ఓటు కు దూరంగా ఉంటున్నారు. నగరాల్లో ఈ ధోరణి ఎక్కువగా ఉంది. ఇది కూడా సరైన పద్ధతి కాదు. ఎన్నికల వ్యవస్థలో మార్పు రావాలి. మంచి అభ్యర్థులకు స్థానం కల్పించాలి. ఓట్లను కొనుగోలు చేసే పద్ధతి పోవాలి. ఇందుకోసం రాజకీయాలకతీతంగా పోరాటం జరగాలి. రాజకీయ పోరాటాలు వీధి పోరాటాలు గా మారకూడదు. ప్రశాంత వాతావరణం మధ్య ఎన్నికలు జరగడానికి అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి. రాజకీయాలు అశాశ్వతం..ప్రజాస్వామ్యం శాశ్వతంగా మిగలాలి. ప్రజల ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పక్షాలు పాటుపడాలి.

# 'ఆదిలాబాద్' స్థానంపై కాంగ్రెస్.. కన్ఫ్యూజ్!

■ ఏఐసీసీ, టీపీసీసీలో భిన్నాభిప్రాయాలు ■ 'ఆదివాసీ' కోసం రాష్ట్ర నాయకత్వం పట్టు ■ 'లంబాడా'ల వైపు జాతీయ నాయకత్వం మొగ్గు ■ 'హైకమాండ్' వద్దకు ఎంపీ టికెట్టు ఆశావహులు ఒకరిపై మరొకరి ఫిర్యాదులు ■ ఆసక్తికరంగా 'హస్తం' ఇంటర్నల్ పాలిటిక్స్

-ఫిరోజ్ ఖాన్,
9640466464

రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన తర్వాత.. లోక్ సభ ఎన్నికల్లోనూ సత్తా చాటాలనుకుంటున్న కాంగ్రెస్.. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. శాసనసభ ఎన్నికల ఓట్ షేరింగ్ ను పరిశీలిస్తే ఇక్కడ 'హస్తం' మూడో స్థానంలో ఉన్నది. దీంతో ఈ సెగ్మెంట్ పై స్పెషల్ ఫోకస్ పెట్టేందుకు మంత్రి సీతక్కను పార్లమెంట్ ఇన్ చార్జిగా, జిల్లా ఇన్ చార్జి మంత్రిగా రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఇక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు సుమారు 22 మంది నాయకులు దరఖాస్తు చేసుకోగా.. అభ్యర్థి ఎంపిక విషయంలో ఏఐసీసీ, టీపీసీసీ మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది. పరిశీలనలు, సర్వేల తర్వాత లంబాడాలను క్యాండిడేట్ గా ఎంపిక చేయాలని జాతీయ నాయకత్వం సూచిస్తుండగా.. ఆదివాసీ అభ్యర్థికి టికెట్టు ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఇప్పుడు ఈ పంచాయితీ 'హస్తిన'కు చేరగా... రాహుల్ గాంధీ నిర్ణయమే ఫైనల్ కానున్నట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీలకు ఆదిలాబాద్ ఎంపీ స్థానం 'హాట్ సీట్'గా మారగా, టికెట్టు ఆశిస్తున్న ఆశావహుల సంఖ్య ఎక్కువగానే ఉన్నది. ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు బీజేపీ నాయకత్వానికి 42 మంది దరఖాస్తు చేసుకుంటే.. కాంగ్రెస్ టికెట్టు కోసం 22 మంది అప్లయ్ చేశారు. ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు రాజకీయ నేతలతోపాటు ఆఫీసర్లు, రియల్టర్లు, న్యాయవాదులు, సంఘసేవకులు ఆసక్తి కనబరుస్తున్నారు. కాగా, కాంగ్రెస్ టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాంనాయక్ తోపాటు ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్ చార్జి నరేశ్ జాదవ్, ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రకాశ్ రాథోడ్, రియల్టర్ శ్రీనివాస్ నాయక్, న్యాయవాది జాదవ్ శ్రవణ్ కుమార్ ఉన్నారు. వీరితోపాటు ఆత్రం సుగుణ, జాదవ్ రాంకిషన్




నాయక్, తొడసం ధనలక్ష్మి, కోట్నాక్ తిరుపతి, ఆత్రం రోషన్ కుమార్, ఆత్రం భాస్కర్, సేవాలాల్ రాథోడ్ సైతం రాష్ట్ర నాయకత్వం వద్ద తమ ఆసక్తిని కనబర్చారు.

తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు 309 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ఎలక్షన్, స్క్రీనింగ్ కమిటీలు పలుమార్లు భేటీ అయి ఆదిలాబాద్ నుంచి కొందరి పేర్లను షార్ట్ లిస్ట్ చేసి హై కమాండ్ కు పంపినట్లు తెలిసింది. ఇందులో కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్ చార్జి నరేశ్ జాదవ్, ఐఆర్ఎస్ అధికారి ప్రకాశ్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ తోపాటు పలువురి పేర్లు ఉన్నట్లు సమాచారం. అయితే షార్ట్ లిస్ట్ లో ఉన్న నేతలతోపాటు, తమ పేర్లను ఎందుకు హై కమాండ్ కు పంపించలేదో తెలుసుకోవడానికి ఇతర దరఖాస్తుదారులు సైతం పలుమార్లు హస్తినకు వెళ్లి జాతీయ నేతలతో కలుస్తున్నట్లు సమాచారం.

రాష్ట్రంలో స్క్రీనింగ్ ప్రాసెస్ కంప్లీట్ కావడంతో టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్న నేతలంతా పలుమార్లు ఢిల్లీ వెళ్లి వస్తున్నారు. తమ గురించి ఆలోచించాలని జాతీయ నేతలను వేడుకుంటున్నారు. అయితే ఒకరిపై మరొకరు ఫిర్యాదులు సైతం చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన ఓ నేత.. దశాబ్దాలుగా పార్టీని అంటిపెట్టుకొని ఉన్న వారిని కాదని.. అధికారులు, రియల్టర్లకు ఎలా ప్రాధాన్యతనిస్తున్నారని ప్రశ్నించినట్లు సమాచారం. అంతేకాకుండా తనకు టికెట్టు కేటాయించాలని రాష్ట్ర నాయకత్వానికి మొరపెట్టుకున్న ఓ మాజీ ఎమ్మెల్యే.. వారు ససేమీరా అనడంతో నేరుగా ఢిల్లీకు వెళ్లినట్లు తెలిసింది. అక్కడ డైరెక్ట్ గా డీకే శివకుమార్ తో మంతనాలు జరిపినట్లు సమాచారం. ఈ వ్యవహారాలు ఇలా ఉండగా.. ఓ కాంగ్రెస్ నేత అయితే తనకు ఇంటర్నల్ గా ఇండికేషన్ ఇచ్చారంటూ 'సోషల్ మీడియా'లో ప్రచారాన్ని సైతం మొదలుపెట్టడం గమనార్హం.

దరఖాస్తుతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ లాస్ట్ టైమ్ లో ఎవరికైనా టికెట్టు కేటాయించే అవకాశాలున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ పోటీ చేసే వారి నుంచి అప్లికేషన్లను ఆహ్వానించింది. ప్రతి సెగ్మెంట్ నుంచి పదుల సంఖ్యలో దరఖాస్తులు వెళ్లాయి. అయితే చెన్నూరు నియోజకవర్గం నుంచి కూడా పలువురు దరఖాస్తు చేసుకోగా.. అసలు దరఖాస్తు చేసుకోని, బీజేపీ నుంచి చేరిన గడ్డం వివేక్ ను టికెట్టు ఇచ్చి బరిలో దింపింది. ఆదిలాబాద్ ఎంపీ స్థానం విషయంలో కూడా కొంతమేర ఇలాగే జరిగే అవకాశాలున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.లను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# భద్రతా మండలి విస్తరణ లేనే లేదు

ఐక్యరాజ్య సమితి, భద్రతమండలిలో ఎప్పటి నుంచో ఐదు దేశాలకే శాశ్వత హోదా ఉంది. ఆరవ దేశం చేరికపై భారత్ పేరు అప్పుడప్పుడు వినిపించినా అదంతా ఓ నాటకం. శాశ్వత హోదా ఉన్న దేశాలు అమెరికా, రష్యా, చైనా ఫ్రాన్స్ , బ్రిటన్ మొదలగు దేశాలు ఏ నాడైనా సమీష్టిగా కూర్చొని మాటలాడు కున్నట్లు ఎక్కడా కనిపించదు. ఉట్టిగానే భారత్ కు శాశ్వత హోదా ఇవ్వడం సమచితం అని ఆయా దేశాలు పలుకు తున్నా అది నెరవేరేది కాదు. చైనా ఏనాడు కూడా భారత్ కు మద్దతు ఇవ్వదు. భారత్ కు ఆరవ దేశంగా అవకాశం ఇవ్వదు. పైగా అడ్డు పుల్ల వేస్తుంది. అన్ని దేశాలు ఒక వేళ ఒప్పుకున్నా తనకున్న వీటో అధికారం తో తోసిపుచ్చు తుంది. అందుకే ఆయా రాజ్యాలు ఏక సమావేశం కావడం లేదు. ఇదంతా 'వీటో 'దపవర్ తెస్తున్న చిక్కు. ముందు 'వీటో 'పవర్ ను రద్దు చేయాలి. ఈ పవర్ ను రద్దు చేయాలి అంటే అది అగ్రదేశంతో సహా అన్ని రాజ్యాలు పూనుకోవాలి. దానికి అవి సుముఖంగా ఉండవు. భద్రతా మండలి లో తలవని తలంపుగా భారత్ శాశ్వత హోదాలో



చేరితే అటు చైన, ఇటు పాక్ తాళలేవు. భారత్ చేరికను అవి ఎట్టి పరిస్థితులలో చేరానివ్వవు. ఇక్కడ పాక్ కు ఆ అధికారం లేకపోయినా నక్క జిత్తులతో అది శాశ్వత రాజ్యలతో రాయబారం నడుపుతుంది. ఫ్రాన్స్ దేశం భారత్ కు సంపూర్ణ మద్దతు అంటుంది. కాని ఆచరణలో అది జరగదు. రష్యా అయితే ఒకే మాట మీద నిలబడుతుంది. భారతకు అన్ని హంగులు, లక్షణాలు ఉన్నాయి అని చెబుతుంది. ఇలా నాలుగు శాశ్వత రాజ్యాలు చెప్పకనే చెబుతాయి. కాని చైనా మాట వరుసకు కూడా భారత్ పేరు ఎత్తదు. ఆరవ దేశంగా భారత్ యే కాక సౌత్ ఆఫ్రికా, బ్రెజీల్, జర్మనీ ఇత్యాది దేశాలు కూడా భద్రతా మండలిలో శాశ్వత హోదాలో చేరాలి అని ఉవిళ్లూరుతున్నాయి. కాని అది నెరవేరే లక్ష్యం కనుచూపు మేరలో కనిపించడం లేదు.

అసలు యే దేశాన్ని కూడా చేర్చుకోవాలి అనే ద్యాస కూడా లేదు. మా దే జరగాలి, మేము మాత్రమే ఉండాలి అనే ధోరణి కనిపిస్తోంది. సంస్కరణలు ఎన్నో చేస్తున్నాయి. అటువంటప్పుడు భద్రతా మండలిలో ఎందుకు సంస్కరణలు తేలేక పోతున్నారు. శాశ్వత హోదా గల దేశాలు ఆలోచించాలి. ఊహు అటువంటివి ఆయా దేశాలు ఆలోచించవు. వివిధ దేశాల శిఖరాగ్ర సమావేశాల లో భద్రతా మండలిని సంస్కరిస్తాం అని ఊదరగొడుతుంటాయి. అప్పుడు మాత్రమే భారత్ పేరు గుర్తు వస్తుంది. తర్వాత ఆ ఊసే ఉండదు. ఆ రాజ్యాలు వివిధ రాజకీయాలతోను, కార్యకలాపాలతోను మునిగి ఉంటాయి. వాస్తవంగా చొరవ తీసుకోవాలి అంటే అమెరికానే ముందడుగు వేయాలి. క్యాలెండరు ఇయర్ లో భద్రతా మండలి సమావేశం కేవలం శాశ్వత సభ్య దేశాలే పాల్గొనాలి అని ఒక తారీఖు కేటాయించాలి. ఆ సభ్య దేశాల సమావేశం లో ఒక ఆచరణాత్మక నిర్ణయాన్ని ఉమ్మడిగా ప్రకటించాలి. వీటో అధికారం రద్దు చేయాలి.ఒక వేళ సమావేశానికి యే దేశమైన హాజరు కాకపోతే తొలగించి మరో దేశాన్ని చేర్చుకునే అంశాన్ని పరిశీలించాలి. ఇదంతా పారదర్శకంగా జరగాలి. సభ్య దేశాలు అన్ని ఒక మాటకు కట్టుబడి ఉండాలి. అప్పుడు కాని భద్రతా మండలిలో ఆరవ దేశం కాదు, మరిన్ని దేశాలు చేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే భద్రతా మండలి లో సంస్కరణలు జరగవు. అంతా ఎండ మావే, విస్తరణ అనే మాట ఉండదు.

**కనుమ ఎల్లారెడ్డి, 93915 23027.**

## హైదరాబాద్‌లో 30 వేల క్యాబ్స్‌తో రాపిడో సేవలు



చంపపేట్ ప్రధాన రహదారిలోని మినర్వ గార్డెన్ లో గురువారం క్యాబ్ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాపిడో ఫౌండర్ పవన్ గుంటుపల్లి ,మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం ఆత్మ చరణ్ రెడ్డి, జైంట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్ పాల్గొని రాపిడో కెప్టెన్ కు( డ్రైవర్లు) పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు మాసాలుగా హైదరాబాద్ నగరంలో 30 వేల క్యాబ్స్ రాపిడో ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని మారుమూల కాలనీకి బుకింగ్ చేసిన వెంటనే వెళ్లి వారిని గమ్యస్థానానికి సమయానికి తీసుకు వెళుతున్నట్లు తెలిపారు.మంచిగా పేరుపొందిన కెప్టెన్ ని అభినందించి బహుమతులను అందజేశారు .సుమారు 1500 మంది కెప్టెన్లు హాజరైనట్లు తెలిపారు.

2023 మేలో హైదరాబాద్ నగరంలో క్యాబ్ వ్యాపారం లోకి రాపిడో ప్రవేశించిందని ఒక సంవత్సరంలోపే 50వేల కంటే ఎక్కువ క్యాప్ కెప్టెన్లను తమ ప్లాట్ఫారంపై నమోదు చేసుకున్నారని తెలిపారు.



## డికాజో సొల్యూషన్స్‌తో బౌల్ట్ భాగస్వామ్యం

విజయవాడ:- భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వేరబుల్ బ్రాండ్ బౌల్ట్ ఇప్పటికే ఎన్నో వినూత్నమైన ఉత్పత్తులను లాంచ్ చేసి దేశ యువతను మెప్పించిందనీ దక్షిణాదిలో కూడా తమ ఉనికి చాటుకునేందుకు ప్రయత్నిస్తూనే తాజాగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణా మార్కెట్లకు పంపిణీదారు అయినటువంటి డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుందని బౌల్ట్ వ్యవస్థాపకులు వరుణ్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... దీనిద్వారా వ్యూహాత్మక రిటైల్ విస్తరణ ప్రణాళికల్లో బౌల్ట్ సరికొత్త సంచలనాలు సృష్టించేందుకు సిద్ధమైందన్నారు. బౌల్ట్ యొక్క మార్కెట్ ను మరింతగా దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించేందుకు డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు అయినటువంటి రహీల్ ఇక్బాల్ సంసిద్ధతను వ్యక్తం చేశారన్నారు. ఇంకా చెప్పాలంటే ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో బౌల్ట్ కోసం ప్రత్యేక భాగస్వామిగా డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నియమించబడందన్నారు. 2023 కంటే ముందు బౌల్ట్ భారతదేశంలో బలమైన రిటైల్ విస్తరణతో అద్భుతమైన అభివృద్ధిని నమోదు చేసింది. అందులో భాగంగా దేశవ్యాప్తంగా 5000 స్టోర్లను (ప్రత్యేకమైన ప్లస్ ఫ్రాంచైజీలు) కలిగి ఉందని, అంతేకాకుండా యునైటెడ్ స్టేట్స్ యునైటెడ్ కింగ్డమ్లో ఉనికిని కలిగి ఉందన్నారు. దీనికితోడు ఇప్పుడు సరికొత్తగా గ్లోబల్ ఆఫ్లైన్ రిటైల్ నెట్వర్క్లో భాగంగా నేపాల్ మార్కెట్ లోకి కూడా ప్రవేశించిందని, తద్వారా వ్యూహాత్మక రిటైల్ విస్తరణ ప్రణాళికల్లో మరో అడుగు ముందుకు వేసిందనీ చెప్పారు.

## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ ( ) సూచీలు శుక్రవారం ఫ్లాట్గా ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఆఖర్లో లాభాల స్వీకరణతో ఫ్లాట్గా ముగిశాయి. టీసీఎస్, హెచ్సీఎల్, ఐటీసీ షేర్లలో అమ్మకాలు సూచీలను వెనక్కి లాగాయి. సెన్సెక్స్ ఈ ఉదయం 73,394.44 వద్ద (క్రితం ముగింపు 73,158.24) లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,413.93 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 15.45 పాయింట్ల నష్టంతో 73,142.80 వద్ద ముగిసింది. నిఫ్టీ ఆరంభంలోనే 22,297.50 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. మార్కెట్ ముగిసేసరికి 4.75 పాయింట్ల నష్టంతో 22,212.70 వద్ద స్థిర పడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 82.94గా ఉంది. సెన్సెక్స్-30 సూచీలో బజాజ్ ఫిన్సర్వ్, ఎంఅండ్ఎం, టైటాన్, విప్రో, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. హెచ్సీఎల్టెక్, మారుతీ సుజుకీ, ఏషియన్ పెయింట్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఎస్బీఐ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 82.58 డాలర్లు వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2027.10 వద్ద ట్రేడవుతోంది. రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనకు సంబంధించిన విషయాన్ని గురించి చర్చించేందుకు ఫిబ్రవరి 27న బోర్డు సమావేశం నిర్వహించినట్లు వొడాఫోన్ ఐడియా ప్రకటించింది. ఈనేపథ్యంలో వొడా షేరు వరుసగా రెండోరోజూ లాభపడింది. నిన్నటి ట్రేడింగ్ సెషన్లో 6 శాతం పెరిగిన షేరు విలువ.. ఈరోజు మరో 7.67 శాతం పెరిగి రూ.17.55 వద్ద ముగిసింది.

### పెయింట్ పరిశ్రమలో సామర్థ్యాన్ని

## 40 % పెంచేందుకు ఆదిత్య బిర్లా గ్రూప్ రెడీ




హైదరాబాద్ : ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్, కుమార్ మంగళం బిర్లా, తమ కొత్త డెకరేటివ్ పెయింట్స్ బ్రాండ్ బిర్లా ఓపస్ క్రింద ఉత్పత్తులు మరియు సేవలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇది 3 సంవత్సరాల పూర్తి స్థాయి కార్యకలాపాల ద్వారా రూ.10,000 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా చేసుకుంది. బిర్లా ఓపస్ వ్యాపారాన్ని గ్రూప్ ఫ్లాగ్షిప్ కంపెనీ గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తోంది. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, పెయింట్ పరిశ్రమ ప్రస్తుత సామర్థ్యానికి 40% అదనంగా తోడ్పాటు అందించటానికి బిర్లా ఓపస్ సిద్ధంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఏ పెయింట్ కంపెనీ కూడా ఒక్కసారిగా తమ కార్యకలాపాలు ప్రారంభించలేదు. మేము ప్రారంభించబోయే ఫ్యాక్టరీలు, కార్యకలాపాలు, ఉత్పత్తులు మరియు సేవలతో దీనిని సాధ్యం చేస్తున్నాము. బిర్లా ఓపస్ని ఆదిత్య బిర్లా గ్రూప్ ఇంక్యుబేట్ చేసిన స్టార్టప్గా చూడాలి అని అన్నారు.

## ఎంసిఎ - మెటా వాట్సాప్ హెల్ప్‌లైన్

తప్పుడు సమాచార కాంబాట్ ఎలియన్స్ మరియు మెటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ని ఉపయోగించి జనరేట్ చేయబడిన మీడియాను ఎదుర్కోవడానికి, సాధారణంగా డీప్ఫేక్లు అని పిలవబడే ప్రజా ప్రాముఖ్యత విషయాలపై ప్రజలను మోసం చేసే ప్రయత్నంలో వాట్సాప్లో ప్రత్యేక వాస్తవ తనిఖీ హెల్ప్లైన్ను ప్రారంభించేందుకు కృషి చేస్తున్నారు. ఈ హెల్ప్ లైన్ 2024 మార్చ్ నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటుంది. మెటా భారత పబ్లిక్ పాలసీ డైరెక్టర్ శివనాథ్ తుకరల్ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ మేము ఏ ఐ- రూపొందించిన తప్పుడు సమాచారం చుట్టూ ఉన్న ఆందోళనలను గుర్తించాము మరియు దీనిని ఎదుర్కోవడానికి పరిశ్రమ అంతటా ఖచ్చితమైన మరియు సహకార చర్యలు అవసరమని నమ్ముతున్నాము. టెక్ ఒప్పందం ప్రకారం ప్రజలను మోసగించే డీప్ఫేక్లను తొలగించడానికి అంకితమైన వాట్సాప్ హెల్ప్లైన్ను ప్రారంభించేందుకు ఎం సి ఏ తో మా సహకారం బాగుంది. ఏ ఐ సాధనాలను ఉపయోగించి రూపొందించబడిన కంటెంట్ను గుర్తించడం మరియు తప్పుడు సమాచారం యొక్క వ్యాప్తిని అరికట్టడం వారికి సులభతరం చేసే సాధనాలు. అని అన్నారు.

## వండర్‌లా కేవలం రూ.929/- ప్రత్యేక ఆఫర్




దేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్ వండర్లా హాలిడేస్, ఫిబ్రవరి 24 నుండి 29వ తేదీ వరకు బెంగళూరు, హైదరాబాద్ మరియు కొచ్చి పార్కులలో తమ ప్రత్యేకమైన లీప్ వీక్ ఆఫర్ను ప్రకటించింది. కేవలం రూ. 929 ధర తో పార్క్ లోకి ప్రవేశించవచ్చు. ఈ ఆఫర్ అడ్వెంచర్ అన్వేషకులు మరియు థ్రిల్ ప్రేమికులకు ఒక వారం ఉల్లాసకరమైన, వినోదభరితాలను ఆస్వాదించడానికి ఇదొక అవకాశం. సందర్శకులకు లీప్ వీక్ ఆఫర్ను మరింతగా ఆకర్షించడానికి కేవలం రూ.1229తో పార్క్ టిక్కెట్ మరియు ఫుడ్తో కూడిన కాంబో టిక్కెట్లను కొనుగోలు చేసే అవకాశం కూడా అందిస్తుంది. లీప్ వీక్ ఆఫర్ ఆన్లైన్ కొనుగోళ్లకు మాత్రమే వర్తిస్తుంది. బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఈ పరిమిత-కాలవు ఆఫర్, ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి అందుబాటులో ఉంటుంది, సందర్శకులకు వండర్లా యొక్క అత్యున్నత శ్రేణి రైడ్లు, ఆకర్షణలు మరియు వినోదాలను చాలా తక్కువ ధరలో ఆస్వాదించే అవకాశాన్ని కల్పిస్తుంది.

మరవురాని అనుభవాలను అందించడంలో వండర్లా యొక్క స్థిరమైన నిబద్ధతను ప్రతిబింబిస్తూ, ఈ లీప్ వీక్ ఆఫర్ అన్ని వయసుల అతిథులు మరియు అది అందించే ఉత్సాహం, పులకరింతలను ఆస్వాదించగలరని నిర్ధారించడానికి మా పార్క్ అంకితభావాన్ని తెలియచేస్తుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వండర్లా హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె. చిట్టిలప్పిల్లి ఆహ్వానిస్తూ వండర్లా అంటే కేవలం సవారీలు మరియు ఆకర్షణలు మాత్రమే కాదు-ప్రతి సందర్శకుడికి అద్భుత క్షణాలు మరియు జ్ఞాపకాలను సృష్టించడం. ఈ లీప్ వీక్ ఆఫర్ కుటుంబాలు, స్నేహితులు మరియు సాహస ఔత్సాహికులు ఒక చోట చేరి, వండర్లా వద్ద అపరిమితమైన ఉత్సాహం, నవ్వులు మరియు ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలలో మునిగిపోవడానికి సరైన అవకాశాన్ని అందిస్తుంది అని అన్నారు.

## కళామందిర్ సేల్ సోఫోర్స్

Kalamandir
Symbol Of South

బెంగళూరు గ్లోబల్ సీఆర్ఎం.. లీడర్గా ఉన్న సేల్స్ఫోర్స్, తన కస్టమర్ల కోసం అభ్యంతరం లేని మరియు వ్యక్తిగతీకరించిన ప్రయాణాన్ని రూపొందించడానికి ఎత్నిక్ ఫ్యాషన్ బ్రాండ్ అయిన సాయి సిల్క్స్ ( కళామందిర్ ) లిమిటెడ్తో వ్యూహాత్మక సహకారాన్ని ప్రకటించింది. కస్టమర్ అనుభవాలను విప్లవాత్మకంగా మార్చడం, వ్యాపార వృద్ధిని పెంచడం మరియు రిటైల్ పరిశ్రమలో అగ్రగామిగా కళామందిర్ స్థానాన్ని పటిష్టం చేయడం ఈ సహకారం యొక్క లక్ష్యం.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం కళామందిర్ లక్ష్యంతో జతకట్టింది. సాయి సిల్క్స్ (కళామందిర్) లిమిటెడ్ కస్టమర్లకు అసాధారణమైన అనుభవాన్ని అందించడానికి, దీర్ఘకాలిక విజయం మరియు వ్యాపార ఫలితాలను ప్రోత్సహించడానికి డేటా క్లౌడ్తో దాని బృందాలు మరియు కీలక వాటాదారులకు అధికారం కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

వివిధ పారామితులలో డేటాను సమర్ధవంతంగా విభజించడానికి, ప్రతి కార్యాచరణ మరియు విక్రయాల కోణంలో డెల్టాలను అంచనా వేయడానికి మరియు దాని వాటాదారుల యొక్క విభిన్న అంచనాలను అందుకోవడానికి సేల్స్ఫోర్స్ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ భావిస్తోంది. కస్టమర్-సెంట్రిసిటీ అనేది మా వ్యాపార విధానంలో ప్రధానమైనది. సాంకేతికతతో నడిచే రిటైల్ పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి, వ్యక్తిగతీకరించిన సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము మరియు ఈ లక్ష్యాన్ని సాధించడంలో సేల్స్ఫోర్స్ యొక్క శక్తివంతమైన పరిష్కారాలు కీలక పాత్ర పోషిస్తాయి అని ప్రసాద్ చలవాడి అన్నారు .

### ప్రొఫెషనల్ హెయిర్ కేర్ స్టార్టప్‌కు

## పెర్‌సైడ్ వెంచర్స్ - మల్టిప్లై వెంచర్స్ నిధులు



రెనౌరా వెల్నెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణ లోని ఒక ప్రొఫెషనల్ హెయిర్కేర్ బ్రాండ్, ఇలువియా, ఇప్పుడు ఫైర్సైడ్ వెంచర్స్ మరియు మల్టిప్లై వెంచర్స్ నుండి సిరీస్ నిధులను పొందింది. ఈ పెట్టుబడి సంస్థకు కీలకమైన మైలురాయిని సూచిస్తుంది, ఎందుకంటే ఇది అధిక-నైపుణ్యం కలిగిన ఉద్యోగుల నియామకాలు మరియు దాని బ్రాండ్ విస్తరణ కార్యక్రమాలకు తోడ్పడటానికి కంపెనీ ప్రయత్నాలలో కీలక పాత్ర పోషిస్తుంది.

వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థులు నిశాంత్ గుప్తా మరియు పలాష్ పాండే స్థాపించిన ఇలువియా స్వీయ-సంరక్షణలో ఉత్తమమైన వాటిని అందించాలనే అభిరుచితో రూపొందించబడింది. బ్రాండ్ యొక్క రీసెర్చ్ డెవలప్మెంట్ విభాగం భారతదేశపు మొట్టమొదటి హార్డ్ వాటర్ షాంపూ అభివృద్ధితో సహా ప్రొఫెషనల్ హెయిర్కేర్ అవసరాలకు అనుగుణంగా విభిన్న ఉత్పత్తుల పోర్ట్ఫోలియోను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది. ప్రారంభంలో వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఇంక్యుబేట్ చేయబడిన రెనౌరా వెల్నెస్ తర్వాత స్టార్టప్స్ క్లబ్ ఇంక్యురేటర్ నెట్వర్క్ నుండి నిధులను పొందింది.

ఈ మైలురాయిపై రెనౌరా వెల్నెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు నిషాంత్ గుప్తా మరియు పలాష్ పాండే మాట్లాడుతూ ఈ పెట్టుబడి మా లక్ష్యం ని ధృవీకరిస్తుంది . సిరీస్ ఏ ఫండింగ్ రౌండ్ ముగిసినందున, మా అభిరుచిని పంచుకునే నైపుణ్యం కలిగిన నిపుణులను నియమించుకోవడం ద్వారా మా బృందాన్ని విస్తరించడం మా లక్ష్యం అని అన్నారు.


## అక్షయకల్ప ఆర్గానిక్‌తో బిఐఐ అవగాహన ఒప్పందం



బెంగళూరు : అక్షయకల్ప ఆర్గానిక్ బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్మెంట్ పిఎల్సి (బిఐఐ), యుకె డెవలప్మెంట్ ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్ మరియు ఇంపాక్ట్ ఇన్వెస్టర్ మరియు సమున్నతి ఫైనాన్షియల్ ఇంటర్మీడియేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (సమున్నతి) అందించడానికి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణ రాష్ట్రాల్లో 1,500 మంది వరకు చిన్న పాడి రైతులు ఉన్నారు.

ఈ భాగస్వామ్యం ద్వారా కొత్త మరియు ఇప్పటికే ఉన్న అక్షయకల్ప సేంద్రీయ చిన్న హోల్డర్ రైతులకు, సాధారణంగా అధికారిక రుణ పర్యావరణ వ్యవస్థకు వెలుపల ఉన్నవారికి, వారి సేంద్రీయ పాల వ్యాపారాన్ని పెంచడానికి అధికారిక ఫైనాన్సింగ్ను యాక్సెస్ చేయడానికి బిఐఐ హామీలను అందిస్తుంది. అక్షయకల్ప ఆర్గానిక్ సిఈఓ కో-ఫౌండర్ శశి కుమార్, బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ చంద్రు అయ్యర్ - కర్ణాటక కేరళ మరియు దక్షిణాసియా హెచ్ఎం డిప్యూటీ ట్రేడ్ కమీషనర్ అనిల్ కుమార్ జి. సమున్నతి వ్యవస్థాపకుడు సిఈఓ మేనేజింగ్ డైరెక్టర్ మరియు బిఐఐలో ఆసియా అధిపతి శ్రీని నాగరాజన్, . సమక్షంలో ఈ ఎమ్ఒయు సంతకం జరిగిగంది.

## వృద్ధాప్యంలో ఒంటరితనం కథ సంధ్యా ఛాయా



1973లో మరాఠీ నాటక రచయిత జయవంత్ దాల్వీ రచించిన 'సంధ్యా ఛాయా'. వృద్ధాప్యం దానితో పాటు తెచ్చే భావోద్వేగ నిర్జనానికి మరియు ఒంటరితనానికి సంబంధించిన ప్రాథమిక కథనం. జీ థియేటర్ టెలిప్లేలో నటించిన ఫిల్మ్, టెలివిజన్ , థియేటర్ నటుడు దీపక్ ఖాజీర్ కేజ్రీవాల్ దాని తెలుగు మరియు కన్నడ వెర్షన్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలలోని ప్రేక్షకులను కదిలిస్తాయని చెబుతున్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ కథ వృద్ధాప్యంలోని విషాదకరమైన ఒంటరితనాన్ని వర్ణిస్తుంది అని అన్నారు. ఇషాన్ త్రివేది దర్శకత్వం వహించిన సంధ్యా ఛాయా త్వరలో తమ పిల్లలు మరియు మనవరాళ్లతో గడపాలనే ఆశతో జీవించే వృద్ధ జంట చుట్టూ తిరుగుతుంది.

దివంగత ఉత్తరా బావోకర్తో టెలిప్లేలో నటించిన దీపక్ మాట్లాడుతూ, ఈ నాటకం దశాబ్దాలుగా చాలాసార్లు ప్రదర్శించబడింది. మనోహర్ సింగ్ వంటి దిగ్గజాలు నేను ఇప్పుడు పోషిస్తున్న పాత్రకు ప్రాణం పోశారు.

ఇందులో భాగం కావడం చాలా సంతృప్తినిచ్చింది. మానవ స్థితికి సంబంధించిన చాలా ముఖ్యమైన నిజాలను తెలిపిన కథ ఇది. తల్లిదండ్రులకు అన్నింటికంటే ఎక్కువ, వారి పిల్లల శ్రద్ధ అవసరం అని ఈ కథ మనకు గుర్తు చేస్తుంది అన్నారు.

### ప్రపంచంలోనే నంబర్ 1

## సహకార సంస్థగా ఐఎఫ్‌ఎఫ్ సిఓ




న్యూఢిల్లీ : ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ ప్రపంచంలోని అగ్రశ్రేణి 300 సహకార సంస్థలలో నంబర్ 1 కోఆపరేటివ్గా మళ్లీ ర్యాంక్ పొందింది, గత సంవత్సరం నుండి దాని స్థానాన్ని నిలబెట్టుకుంది.

ర్యాంకింగ్ తలసరి స్థూల దేశీయోత్పత్తి (గ్రా )పై టర్నోవర్ నిష్పత్తిపై ఆధారపడి ఉంటుంది. దేశం యొక్క మరియు ఆర్థిక వృద్ధికి ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ గణనీయంగా దోహదపడుతుందని ఇది సూచిస్తుంది.

ఇది ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ ప్రచురించిన 12వ వార్షిక వరల్డ్ కోఆపరేటివ్ మానిటర్ నివేదిక యొక్క 2023 ఎడిషన్ ప్రకారం దేశం యొక్క సంపదకు సంస్థ యొక్క టర్నోవర్కు సంబంధించినది. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరంలో 97వ స్థానం నుండి మొత్తం టర్నోవర్ ర్యాంకింగ్లో 72వ స్థానానికి చేరుకుంది. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ దాని 35,500 సభ్యుల సహకార సంఘాలు, 25,000 మరియు 52,400 పిఎంకెఎస్కె కేంద్రాలు ఆత్మనిర్భర్ భారత్ మరియు ఆత్మనిర్భర్ కృషి దిశగా పురోగమిస్తున్నాయి.

### 50,000 అమ్మకాల మైలురాయిని

## అధిగమించిన టయోటా ఇన్నోవా హైక్రాస్



బెంగుళూరు 4: టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రసిద్ధ మోడల్ ఇన్నోవా హైక్రాస్ యొక్క సంచిత అమ్మకాలు నవంబర్, 2022లో ప్రారంభించినప్పటి నుండి 50,000 యూనిట్లకు పైగా అమ్మకాలను సాధించినట్లు ప్రకటించింది. ఈ విజయంపై టయోటా కిర్లోస్కర్ మోటార్ విపి సేల్స్ మరియు మార్కెటింగ్ మిస్టర్ శబరి మనోహర్ మాట్లాడుతూ, ఇన్నోవా హైక్రాస్ ప్రారంభించిన పద్నాలుగు నెలల స్వల్ప వ్యవధిలో 50,000 యూనిట్ల విక్రయ మైలురాయిని సాధించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ ఉత్పత్తిపై మా కస్టమర్లు అప్పగించిన ప్రతిస్పందన మరియు విశ్వాసానికి మేము చాలా కృతజ్ఞులం.ఇన్నోవా హైక్రాస్ ప్రారంభించిన రోజు నుండి విజయవంతమైంది మరియు ఉత్పత్తి మా లక్ష్య ప్రేక్షకుల నుండి బలమైన కస్టమర్ ఆమోదాన్ని పొందింది. దాని ప్రారంభంతో, ఇన్నోవా హైక్రాస్ ఎంయువి విభాగంలో సౌలభ్యం, సౌలభ్యం, పనితీరు మరియు భద్రత వంటి ఆలోచనలను విప్లవాత్మకంగా మార్చింది. అంతేకాకుండా, ఇన్నోవా బ్రాండ్ యొక్క కల్ట్ లెగసీని ముందుకు తీసుకువెళుతున్నందుకు ఇన్నోవా హైక్రాస్ గురించి మేము చాలా గర్వపడుతున్నామన్నారు.

## కొత్తగూడెంలో రాయల్ ఓక్ ఫర్నిచర్ రిటైల్ స్టోర్స్



కొత్తగూడెం : దేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ఓక్ ఫర్నిచర్, తెలంగాణ రాష్ట్రంలో 25వ స్టోర్గా కొత్తగూడెంలో తమ కొత్త స్టోర్ను ప్రారంభించడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తరించింది. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాయల్ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం, ఫ్రాంచైజీ హెడ్ - కిరణ్ ఛబ్రియా, స్టేట్ హెడ్ - ఆంధ్ర తెలంగాణ అంగర నాగేంద్రబాబు, ఎన్ఎస్ఓ విఎం హెడ్, తమ్మయ్య కోటేర్ మరియు రాజేంద్రప్రసాద్ అగర్వాల్ ప్రేమలత అగర్వాల్ తో పాటుగా పలువురి ప్రముఖుల సమక్షంలో ఈ స్టోర్ ప్రారంభోత్సవం జరిగింది.

## రోగుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

### కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్




హైదరాబాద్ : మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం రోగుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రధాన మంత్రి కార్యాలయంలో సహాయ మంత్రి, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణు శక్తి, అంతరిక్ష శాఖ (వైస్ ప్రెసిడెంట్, సీఎస్ఐఆర్) జితేంద్ర సింగ్ తెలిపారు. అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ పేషెంట్ సేఫ్టీ కాన్ఫరెన్స్ (ఐపీఎస్సీ), ట్రాన్స్ఫార్మింగ్ హెల్త్కేర్ విత్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (టీహెచ్ఐటీ) వార్షిక ఇంటర్నేషనల్ హెల్త్ కాన్ఫరెన్స్ బెంగళూరులోని వైట్ఫీల్డ్ షెరటాన్ గ్రౌండ్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం సార్వత్రిక ఆరోగ్య కవరేజీని పొందే దిశగా పురోగమిస్తుందన్నారు. డిజిటల్ ఆరోగ్య సేవలకు ప్రాధాన్యత ఇవ్వడం కూడా అత్యవసరమన్నారు. ఐపీఎస్సీ, టీహెచ్ఐటీ సమావేశాలు ఆరోగ్య సంరక్షణ విధానాలపై సమగ్రమైన ఫ్రేమ్వర్క్ను రూపొందించడానికి ఉపయోగపడే గొప్ప ఆరోగ్య ప్రచార కార్యక్రమాలు అన్నారు. ఈ ఫ్రేమ్వర్క్ అందరికీ ఆరోగ్య సంరక్షణ కోసం అత్యాధునిక సాంకేతికతతో అనుసంధానించబడిందని తెలిపారు. ప్రపంచంలో ఉన్న నిపుణులతో అంతర్దృష్టులను పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. 'రోగి భద్రత, భవిష్యత్తు' అనే థీమ్ నాణ్యమైన సంరక్షణ పట్ల నిబద్ధత కనిపిస్తుందన్నారు. టెక్నాలజీ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందన్నారు. అయినా సవాళ్లు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. పారదర్శకత, సహకారం, రోగి సాధికారత కీలకమన్నారు. ఈ సదస్సుకు ఆహ్వానం పలికిన డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి, ప్రీతారెడ్డి, సంగీతారెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి అమెజాన్ బిజినెస్ వాల్యూ డేస్




బెంగళూరు : అమెజాన్ బిజినెస్ తన ఫ్లాగ్షిప్ ఈవెంట్, బిజినెస్ వాల్యూ డేస్ను ఫిబ్రవరి 26 నుండి ప్రారంభించి 1 మార్చి 2024 వరకు వ్యాపార కస్టమర్లందరికీ ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఈవెంట్ సరిపోలని డీల్లను ఆస్వాదించగల వ్యాపార కస్టమర్లకు అదనపు ప్రయోజనాలను అందిస్తుంది. స్మార్ట్వాచ్లు, గృహ మరియు వంటగది ఉపకరణాలు, ల్యాప్టాప్లు, ఆఫీస్ ఫర్నిచర్, సెక్యూరిటీ కెమెరాలు, స్మార్ట్ టీవీలు మరియు మరిన్ని వంటి ఉత్పత్తులపై ఆఫర్లు. వ్యాపార కస్టమర్లు ల్యాప్టాప్లు, మానిటర్లు, స్మార్ట్వాచ్లు ఆఫీస్ ఫర్నిచర్, చిన్న మరియు పెద్ద ఉపకరణాలు, సెక్యూరిటీ కెమెరాలు, డెకర్ మరియు ఫర్నిషింగ్ ఉత్పత్తులు, స్మార్ట్ టీవీలు మరియు ఇతర ఆఫీస్ ఇంప్రూవ్మెంట్ ఉత్పత్తులలో లక్షల ఉత్పత్తులపై 70% వరకు తగ్గింపును పొందవచ్చు. పెరుగుతున్న కొద్దీ, వ్యాపార కస్టమర్లు ఈ ఉత్పత్తులపై రూ 49999 కంటే ఎక్కువ ప్రీ-పెయిడ్ ఆర్డర్లపై రూ 5000 వరకు అదనపు క్యాష్బ్యాక్లను కూడా పొందవచ్చు.

సూర్య
హైదరాబాద్
శనివారం
24 ఫిబ్రవరి 2024


## పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మారుతున్న కాలమాన పరిస్థితులు, కేంద్రం ఇతర సంస్థల నుంచి అందుతున్న ఆర్థిక సహాయం తదితర అంశాలను దృ్పష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాల దృ్పష్ట్యా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలి పారు. శుక్రవారం ప్రజాభవన్ లో పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై టి.ఎస్ రెడ్కో అధికారులతో డిప్యూటి సీఎం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాలుష్య రహిత విద్యుత్తు ను ఉత్పత్తి చేయడానికి పునరుత్పాదక విద్యుత్తు వనరులపై దృ్పష్టి కేంద్రీక రించాలని అధికారులను ఆదేశించారు. పునరుత్పాదక విద్యుత్తు పెంచుకునేందుకు బహిరంగ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జలాశయాలను గుర్తించి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవసరమైన అన్ని శాఖలను భాగస్వాములుగా చేసి త్వరలో సమీక్ష చేస్తామన్నారు. గత ఐదు ఏండ్లుగా రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు పాలసీ లేకపోవడం మూలంగా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింద న్నారు. ప్రత్యేక పాలసీ లేకపోవడం మూలంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వినియోగిం చుకోలేకపోయామని, కాలమాన పరిస్థితుల్లో పెరుగు తున్న కాలుష్యాన్ని తగ్గించుకోలేక పోయామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి రంగంలో వస్తున్న మార్పులను గుర్తించి రాష్ట్రంలో వాటిని విస్తృతంగా ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. విద్యుత్తు సబ్ స్టేషన్లలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యుత్తు సంస్థలకు ఏ మేరకు ఆదాయం సమకూరింది,రాష్ట్రంలో మన ఊరు మన బడి కింద 1521 పాఠశాలలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా వీటిలో ఎన్ని పాఠశాలల్లో ఇప్పటి వరకు సోలార్ రూఫ్ టాప్ పనులు పూర్తయ్యాయి, ఎంత మేరకు విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నరన్న అంశాలను అడిగి తెలుసుకున్నారు.

# అర్ధరాత్రి వేళ.. వారణాసి రోడ్‌పై ప్రధాని



- కొత్తగా నిర్మించిన రహదారి మార్గం తనిఖీ
- రూ. 360 కోట్లతో ఇటీవలే ఈ మార్గం ప్రారంభించిన మోడీ
- రాత్రి వేళ విషయం తెలియగానే చూసేందుకు బారులు తీరిన ప్రజలు
- శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రధాని
- సెయింట్ గురు రవిదాస్ 647వ జయంతి వేడుకల్లో ప్రత్యేక పూజలు
- కాశీ మినీ పంజాబ్‌ను తలపిస్తుందని వ్యాఖ్యలు

వారణాసి: వారణాసి లో పర్యటిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ . గురువారం రాత్ర తన సొంత నియోజకవర్గం వారణాసి చేరుకున్న ఆయన.. వచ్చీ రాగానే స్థానికంగా ఇటీవల చేపట్టిన అభివృ్ద్ధి పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన శివ్పుర్– ఫుల్వరియా – లహ్రతారా మార్గ్ను అర్ధరాత్రి వేళ తనిఖీ చేశారు. ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని సోషల్ మీడియాలో పంచుకున్నారు. రూ.360కోట్లతో నిర్మించిన ఈ మార్గ్ను ఇటీవలే ప్రారంభించారు. దీని వల్ల దక్షిణ వారణాసి ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయని మోదీ తెలిపారు. ఈ రహదారి మార్గంతో బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి వారణాసి ఎయిర్పోర్టుకు వెళ్లే సమయం దాదాపు సగం తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ తనిఖీలకు ముందు వారణాసి వీధుల్లో మోదీ రోడ్షోలో పాల్గొన్నారు. రాత్ర వేళ అయినప్పటికీ.. ఆయనను చూసేందుకు ప్రజలు రహదారుల వెంట బారులు తీరారు. ప్రధానిపై పూలవర్షం కురిపించారు.

పర్యటనలో భాగంగా వారణాసిలో పలు అభివృ్ద్ధి కార్యక్రమాలకు ప్రధాని శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. సంత్ గురు రవిదాస్ జన్మస్థలిని దర్శించుకున్నారు.

కాగా వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శుక్రవారం పలు అభివృ్ద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు . కాశీ హిందూ విశ్వవిద్యాలయంలోని స్వతంత్ర భవన్లో ఎంపీ నాలెడ్జ్ పోటీ, ఎంపీ ఫొటోగ్రఫీ పోటీలు, ఎంపీ సంస్కృఎతం పోటీల్లో పాల్గొనే వారితో ప్రధాని సంభాషించారు. . ఈ సందర్భంగా ఐదుగురు ప్రముఖులను కూడా ప్రధాని సత్కంచారు ఇక శుక్రవారం ఉదయం 11.15 గంటలకు సెయింట్ గురు రవిదాస్ జన్మస్థలంలో పూజలు నిర్వహించిన ప్రధాని మోడీ. ఆ తర్వాత సెయింట్ గురు రవిదాస్ 647వ జయంతి వేడుకల్లో పాల్గొ.న్నారు. రవిదాస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మోదీ బహిరంగ సభలో ప్రసంగించారు.

సంత్ రవిదాస్ 647వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడుతు.. సబ్కా సాథ్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ ఔర్ సబ్కా ప్రయాస్ అనే నినాధం అనుసరిస్తూనే ప్రస్తుత ప్రభుత్వం సంత్ రవిదాస్ బోధనలు, ఆదర్శాలను ముందుకు తీసుకువెళుతోందని అన్నారు.

కాశీ మినీ పంజాబ్ను తలపిస్తుంది అన్నారు. కాశీ నుంచి ప్రతినిధిగా సంత్ రవిదాస్ అనుచరులకు సేవ చేసే అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. సమాజంలో స్వాతంత్ర్యానికి అర్థాన్ని అందించడంలో, సామాజిక విభజనలను తగ్గించడంలో సంత్ రవిదాస్ కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. అంటరానితనం, వర్గవివక్ష, వివక్షకు వ్యతిరేకంగా గళం విప్పిన వ్యక్తి సంత్ రవిదాస్ అని తెలిపారు ఆలయ ప్రాంతం అభివృ్ద్ధి, రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు వివిధ పథకాలను కూడా ప్రధాన మంత్రి వివరించారు. సాధువును అభిప్రాయాలు, మతం అనే సిద్ధాంతాలతో ముడిపెట్టలేమని ఆయన అన్నారు. రవిదాస్, ప్రతి ఒక్కరికీ చెందినవారని వివరించారు. ఈ రోజు గొప్ప సాధువు, సంఘ సంస్కర్త గాడ్గే బాబా జన్మదినాన్ని కూడా ఆయన గుర్తుచేసుకున్నారు

# చైనాది మైండ్ గేమ్..




- రష్యాది పాలనా దక్షత
- ద్వైపాక్షిక ఫ్రేమ్‌వర్క్ కింద సమస్యలను తక్కువ చేసి చూపుతోంది
- విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్

ఢిల్లీ: ద్వైపాక్షిక సంబంధాల నేపథ్యంలో చైనా వైఖరిపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ( ) కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్–చైనా సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోవడం, అవి కొనసాగించడమనేది ఇరు దేశాలకు అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా మారుతుందన్నారు. తక్షణ సమస్య మాత్రం బీజింగ్ నిబంధనలు పాటించకపోవడమేనని.. అదే తూర్పు లద్దాఖ్లో ఘర్షణకు దారితీస్తోందన్నారు.

ద్వైపాక్షిక ఫ్రేమ్వర్క్ కింద ఈ సమస్యలను తక్కువ చేసి చూపేందుకు చైనా () మైండ్గేమ్ ఆడుతుందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. భారత్ మాత్రం అంతర్జాతీయ అంశాలను దృ్పష్టిలో ఉంచుకొని వ్యవహరిస్తోందన్నారు. దిల్లీలో జరుగుతోన్న రైసినా డైలాగ్–2024లో మాట్లాడిన ఆయన.. ద్వైపాక్షిక సంబంధాలలో భారత్–చైనాలు సమతుల్యతను కొనసాగిస్తాయా? అన్న ప్రశ్నకు ఈవిధంగా బదులిచ్చారు. రష్యా ఎంతో పాలనా దక్షత కలిగిన శక్తిమంతమైన దేశమని, అది ఆసియా వైపు చూస్తోందని ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిణామాలు, వాటి పతనంపై మాట్లాడిన ఆయన.. బీజింగ్తో రష్యాకు పెరుగుతోన్న సాన్నిహిత్యంపైనా స్పందించారు. పశ్చిమ దేశాల విధానాలే ఆ రెండు దేశాలను దగ్గర చేస్తున్నాయని అన్నారు.అపారమైన పాలనా దక్షత కలిగిన దేశం రష్యా. అటువంటి శక్తులు ఉన్న దేశాలు ఒకే కోణంలో సంబంధాలు కొనసాగించవు. ఇది వారి విధానానికి వ్యతిరేకం అని జైశంకర్ పేర్కొన్నారు. భిన్న దేశాలతో సత్సంబంధాలు కొనసాగించడం రష్యాకు అనేక ఐచ్ఛికాలను కల్పిస్తుందని భావిస్తున్నానన్నారు. రష్యాతో కలిసి పనిచేయడం ఆసియా దేశాలకు ఎంతో ముఖ్యమన్నారు.

## చంద్రుడి ఉపరితలం చేరిన తొలి ప్రైవేటు ల్యాండర్



కేప్ కెనవెరాల్: అమెరికాకు చెందిన ప్రైవేటు ల్యాండర్ ఒడిస్సస్ గురువారం చంద్రుడిపై దిగింది. 1972లో అపోలో మిషన్ తర్వాత నాసా చేపట్టిన చంద్రమండల యాత్ర ఇదే కావడం గమనార్హం. తాజా

### ప్రకటించిన ఇంట్యూటివ్ మెషీన్స్

ప్రయోగంతో ఒక ప్రైవేటు సంస్థ చంద్ర మండల యాత్రను తొలిసారిగా దిగ్విజయంగా చేపట్టినట్లయింది. గతవారమే ఇంట్యూటివ్ మెషీన్స్ ఈ ల్యాండర్తో కూడిన రాకెట్ను ప్రయోగించింది.ల్యాండర్ నుంచి వచ్చే సంకేతాలు బలహీనంగా ఉన్నాయని ఇంట్యూటివ్ మెషీన్స్ వెల్లడించింది. అయితే, చంద్రుడి ఉపరితలంపై దిగిందని మాత్రం ధ్రువీకరణ అయినట్లు తెలిపింది. ప్రస్తుతం దాని పరిస్థితి ఏంటి? ఏ ప్రాంతంలో ల్యాండ్ అయ్యిందనే విషయాలను మాత్రం వెల్లడించలేదు. చంద్రుడిపై దిగినట్లు ప్రకటించిన వెంటనే లైవ్ వెబ్క్యాస్ట్ను నిలిపివేశారు. ల్యాండర్ నుంచి వస్తున్న బలహీన సిగ్నల్స్ను ఎలా మెరుగుపర్చాలో విశ్లేషిస్తున్నామని ఈ ప్రాజెక్టు డైరెక్టర్ టిమ్ క్రెయిన్ ప్రకటించారు. ఈ ప్రయోగంతో దాదాపు 50 ఏళ్ల తర్వాత అమెరికా చంద్రమండల యాత్ర చేపట్టినట్లయింది. మరోవైపు చంద్రుడి ఉపరితలంపైకి చేరిన తొలి ప్రైవేటు కంపెనీగా ఇంట్యూటివ్ మెషీన్స్ ( నిలిచింది. గత నెలలో ఆస్ట్రోబోటిక్ ఆ దిశగా అడుగులు వేసినప్పటికీ.. అది విఫలమైంది. ఒడిస్సస్ ప్రయోగం కోసం ఇంట్యూటివ్కు నాసా 118 మిలియన్ డాలర్ల నిధులను అందజేసింది. రోదసీ యాత్రలను వాణిజ్యీకరించడంలో భాగంగా దీన్ని చేపట్టింది.దక్షిణ ధ్రువానికి 300 కిలోమీటర్ల దూరంలో ల్యాండర్ను దింపాలని ఇంట్యూటివ్ మెషీన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. మాలాపెర్ట్ ఏ అనే బిలానికి సమీపంలో అనువైన ప్రాంతాన్ని ఎంచుకొని ల్యాండయ్యేలా ప్రోగ్రామ్ చేశారు. వారం పాటు పనిచేసేలా దీన్ని రూపొందించారు.

# కంటోన్మెట్ ఎమ్మెల్యే..: రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

- పటాన్‌చెరు సమీపంలో ఓఆర్ఆర్‌పై ఘటన
- ప్రమాద స్థలంలోనే మృతి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే
- లాస్య నందిత మృతి పట్ల పలువురి సంతాపం
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందితమృతి చెందారు. పటాన్చెరు సమీపంలో ఓఆర్ఆర్ పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ను ఢీకొట్టింది. దీంతో లాస్య నందిత అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. నందిత మృతితో కుటుంబ సభ్యులు, అభిమానులు, అనుచరులు కన్నీరుమున్నీరవుతున్నారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. కష్టకాలంలో వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా వుంటుందన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. లాస్య నందిత ఇక లేరు అనే అత్యంత విషాదకరమైన షాకింగ్ న్యూస్ ఇప్పుడే తెలుసుకున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. చాల మంచి యువ శాసనసభ్యురాలిని కోల్పోవడం తీవ్ర నష్టమని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆమె కుటుంబానికి బలం చేకూర్చాలని తన హృదయపూర్వక ప్రార్థనలని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. బీఅర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత ఆకస్మిక మరణం తీవ్ర విషాదమని, తండ్రి అకాలమరణంతో చిన్న వయసులో.. విద్యాధికురాలైన ఆమెకు ఎమ్మెల్యేగా అవకాశం దక్కిందని, అంతలోనే రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించడం దురదృ్పష్టకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని నిరంజన్ రెడ్డి దేవుని ప్రార్థించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చాలా బాధాకరమని బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో లాస్య నందిత మృతి వార్త తెలుసుకొని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలిచిన లాస్య మూడు నెలల్లోనే ఇలా అందరికీ దూరం అవుతుందని అనుకోలేదన్నారు. లాస్య కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలుపుతున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కాగా.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి లాస్య నందిత ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతేడాది ఫిబ్రవరిలో ఆమె తండ్రి, ఎమ్మెల్యే సాయన్న మృతి చెందారు. ఇటీవల నల్గొండ సభకు వెళ్లిన సమయంలోనూ నందిత కారుకు ప్రమాదం జరిగింది. అప్పుడు స్వల్ప గాయాలతోనే ఆమె బయటపడ్డారు

**ఎమ్మెల్యే లాస్యను వెంటాడిన ప్రమాదాలు**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. కనీసం ఎమ్మెల్యేగా ఆమె పదవిని చేపట్టి ఏడాది కూడా కాకమునుపే కన్నుమూశారు. లాస్య నందితకు ఎమ్మెల్యేగా కాలం కలిసి రాలేదని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. తొలుత లిఫ్ట్లో ఇరుక్కుని తొలి ప్రమాదం నుంచి ఆమె బయటి పడ్డారు. ఆ తరువాత నల్గొండ బహిరంగ సభకు వెళ్లొస్తూ ఫిబ్రవరి 13న రెండవ సారి ప్రమాదానికి గురయ్యారు. మూడవ సారి ఓఆర్ఆర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. నల్గొండ ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య కారు ఢీకొని హోంగార్డ్ మృతి చెందారు. ఆ సమయంలో ఆమెకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. పది రోజులు గడువక ముందే మరో రోడ్డు ప్రమాదం జరిగింది. అన్ని గండాలు తప్పించిన భగవంతుడు ఈ ఒక్కసారి గట్టెక్కించి ఉంటే బాగుండేదని అభిమానులు, అనుచరులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఓఆర్ఆర్ వద్ద డివైడర్ను ఢీ కొని లాస్య కారు పల్టీలు కొట్టింది. సీటు బెల్ట్ పెట్టుకోకపోవడంతో ఆమె ఇంటర్నల్ ఆర్గాన్స్ తీవ్రంగా దెబ్బతిన్నాయని వైద్యులు చెబుతున్నారు. లాస్య మృ్ఎతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రి కి తరలించారు. కూతురి మరణవార్త విని లాస్య తల్లి స్పృహ కోల్పోయారు. ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

**అతివేగమే ప్రమాదానికి కారణం**


బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదం దుర్మరణం పాలైన ఘటన తెలంగాణలో సంచలనం రేపుతోంది. తెల్లవారుజామునే కావడంతో ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న పూర్తి విషయాలైతే తెలియడం లేదు. కారును పూర్తిగా పరిశీలించి పోలీసులు ఇప్పుడిప్పుడే ఓ అంచనాకు పోలీసులు వస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ కేసులో ట్విస్ట్ ఒకటి వెలుగు చూసింది. ఇప్పటి వరకూ కారు అదుపుతప్పి రెయిలింగ్ను ఢీకొనడంతో ఇంత ఘోర ప్రమాదం జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ తాజాగా కారును పరిశీలించిన పోలీసులు కేవలం రెయిలింగ్ను ఢీకొనడం వల్లే ఇంత ఘోర ప్రమాదం జరగలేదన్న అంచనాకు వచ్చారు.రెయిలింగ్తో పాటు ముందున్న లారీని సైతం లాస్య నందిత కారు ఢీ కొట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతివేగంగా వచ్చిన కారు ముందున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు ఆనవాళ్లు కనిపించాయి. కారు బ్యానెట్ పైభాగం పూర్తిగా ధ్వంసమైంది. కారుకు ఎడమవైపు ఉన్న ముందు చక్రం సైతం పూర్తిగా





ధ్వంసమైంది. మీటర్ బోర్డ్ 100 కిలోమీటర్ల స్పీడ్ వద్ద స్ట్రక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. నందిత కారు బ్యానెట్ పై భాగంలో అంటుకొని ఉన్న ఇసుక క్లూస్‌ను పోలీసులు సేకరించారు. ఔటర్ రింగ్ రోడ్డు రెయిలింగ్‌ను ఢీ కొడితే ఈ స్థాయిలో ప్రమాదం జరగకపోవచ్చని నిపుణులు అంటున్నారు

## అధికార లాంఛనాలతో లాస్య అంత్యక్రియలు



**మంత్రి కోమటిరెడ్డి**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత చనిపోవడం దురదృష్టకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సాయన్న చనిపోయి ఏడాది అయిందని.. అయిన నాలుగు రోజులకే కూతురు చనిపోవడం బాధాకరమన్నారు. అధికారిక లాంచనాలతో అంత్యక్రియలను నిర్వహించాలని సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. తండ్రి లాగానే జనాలతో కలివిడిగా ఉండేదని చెప్పారు. ఆమె మృతి అందరిని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. సీటు బెల్ట్ పెట్టుకోలేదని తెలిపారని చెప్పారు. 25 ఏళ్ళు ఎమ్మెల్యేగా, ఎంపీగా హడావిడిగా కార్యక్రమాలకు పోతుంటామని... అందరూ సీటు బెల్ట్ పెట్టుకోవాలని.. జాగ్రత్తగా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృ్ఎత్యువాత పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, లాస్య నందిత భౌతిక కాయానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. తీవ్ర విషాదంలో ఉన్న లాస్య నందిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అటు, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా లాస్య నందిత భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను నిందితురాలిగా చేర్చిన సీబీఐ..




బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితకు మరో షాక్ తగిలింది. కవితను నిందితురాలిగా చేర్చుతూ సీబీఐ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 26న విచారణకు రావాలని ఆదేశించింది.గతంలో సమాచారం కోసం కవితను ప్రశ్నించిన సీబీఐ తాజాగా ఢిల్లీ లిక్కర్ కేసులో కల్వకుంట్ల కవితను నిందితురాలిగా చేర్చుతూ నోటీసులు జారీ చేసింది. మాగుంట రాఘవ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కవితను నిందితుల జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. దీంతో బీఆఎస్ వర్గాల్లో టెన్షన్ మొదలయ్యింది.కాగా 41–ఎ సీఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చామని సీబీఐ అధికారులు పేర్కొన్నారు. గత ఛార్జ్ షీట్లో కవిత పేరు ప్రస్తావించని సీబీఐ. కవిత పీఏ ఇచ్చిన సమాచారంతో ఆమెను ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఆమె పేరును చేర్చడంతో గులాబీ నేతల్లో గుబులు మొదలయ్యింది.

## ప్రజావాణిలో 1203 విజ్ఞాపనలు



హైదరాబాద్: ఫిబ్రవరి 23:: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు నుండి విశేష స్పందన లబిస్తుంది. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 1203 దరఖాస్తులందాయి. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడానికి ప్రజాభవన్ లో 16 కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెవెన్యూ , పోలీస్ , మున్సిపల్ , పౌరసరఫరాల శాఖ, పంచాయతీ రాజు, ఆరోగ్య శాఖ, ఉపాధి, విద్య, ఎసి.ఎస్టి,బి.సి, మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ పశుసంవర్ధక శాఖ, పరిశ్రమలు, అటవీ, విద్యుత్, నీటిపారుదల, దేవాదాయ తదితర పలు శాఖలకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు తమ అర్జీలను అధికారులకు అందచేయడానికి సులబతరం చేశారు.. ప్రజావాణి ప్రత్యేక అధికారి, సిడియంఎ శ్రీమతి దివ్య, ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖలకు పంపిచడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ చొరవ

- అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు
- ఆత్మవిశ్వాసమే హాస్టల్ విద్యార్థులకు కొండంత అండ
- డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డిలో సాంఘిక సంక్షేమ అధికారులకు సైకాలజీ అధ్యాపకుల బోధన
- ఓరియంటల్ శిక్షణ తరగతులు హాస్టల్ విద్యార్థులకు ఎంతో మేలు
- షెడ్యూల్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.శ్రీధర్
- కమిషనర్ రాహుల్ బొజ్జ సంతృప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము, చైతన్యమే కొండంత అండ అని సైకాలజీ ప్రొఫెసర్లు అన్నారు. ఇటీవల సంక్షేమ గృ్ఎహాలలో జరుగుతున్న వరస సంఘటనలపై డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.శ్రీధర్ సూచన మేరకు షెడ్యూల్ కులాల అభివృ్ఎద్ధి శాఖ అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంసిఆర్ హెచ్ఆర్డి డైరెక్టర్ జనరల్ మరియు తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ శశాంక్ గోయల్ మాట్లాడుతూ ఓరియంటల్ శిక్షణ తరగతులు హాస్టల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు మానసిక దృ్ఎఢత్వాన్ని పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడాన్ని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను అభినందించారు. జిల్లా అధికారులకు జరిగిన ఓరియంటేషన్ శిక్షణ తరగతుల తీరు పట్ల షెడ్యూల్ కులాల అభివృ్ఎద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్.శ్రీధర్, కమిషనర్ రాహుల్ బొజ్జ సంతృ్ఎప్తి వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం అంతా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

# మార్చి 3న మేదరమెట్లలో సిద్ధం నాలుగో సభ

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్సీపీ సిద్ధం నాలుగో సభ ఖరారైంది. మార్చి 3న బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో వైఎస్సార్సీపీ సిద్ధం సభ నిర్వహించనున్నారు. రాప్తాడులో నిర్వహించిన సభను మించి మేదరమెట్ల సభ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్ధం సభకు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల కార్యకర్తలు హాజరుకానున్నారు. సభ ఏర్పాట్లపై తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి సన్నాహక సమావేశం నిర్వహించారు. కాగా భీమిలి, ఏలూరు, రాప్తాడులలో నిర్వహించిన సభఏలకు జనం సంద్రంలా పోటెత్తడం.. జయహో జగన్, మళ్లీ సీఎం జగనే అన్న నినాదాలతో సభా ప్రాంగణాలు ప్రతిధ్వనించడంతో వైఎస్సార్సీపీ శ్రేణులు సమరోత్సాహంతో కదం తొక్కుతున్నాయి. కంచు కోటలను బద్దలు కొట్టేలా జరుగుతోన్న సిద్ధం సభకు కీలక ప్రాంతాలను వేదికలుగా వైఎస్సార్సీపీ ఎంచుకుంటోంది. భారీ సభల నిర్వహణ ద్వారా రాజకీయంగా పైచేయి సాధించటంతో పాటుగా వైఎస్సార్సీపీ కేడర్లో కొత్త ఉత్సాహం పెరుగుతోందని భావిస్తున్నారు. ఈ సభలోనే సీఎం జగన్ కీలక ప్రకటన చేస్తారని తెలుస్తోంది. గెలుపు నినాదంతో పాటు రైతులకు, మహిళలకు సంబంధించిన కీలక ప్రకటన ఉంటుందని సమాచారం. నాలుగు ముఖ్యమైన రీజియన్లలోని నాలుగు ప్రాంతాల్లో సిద్ధం సభలు పూర్తి అయిన తర్వాత పార్టీలో, ప్రభుత్వంలో కీలక సమావేశం ఉండవచ్చు. ఆ తర్వాత పాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే అభ్యర్థుల ఖరారు పూర్తి కకావడంతో పూర్తి స్థాయిలో ప్రచారంలోకి వైఎస్సార్సీపీ దూసుకెళ్తోంది.




## వైసీపీ అరాచకాలను
# ఎదిరించి గెలవాలి

- ఎన్నికల కురుక్షేత్రంలో సై అంటూ ముందుకు కదలాలి
- సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపు
- చిత్తూరులో కార్యకర్త మోహన్ కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ



చిత్తూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : రానున్న ఎన్నికల కురుక్షేత్రం మనకు చాలా ముఖ్యమైనదని, తెలుగుదేశంపార్టీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సై అంటూ ఎన్నికల కురుక్షేత్రంలోకి దూకాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పిలువు నిచ్చారు. సత్యేవేడు నియోజకవర్గం, నారాయణవనం మండలం, తుంబూరు గ్రామంలో పార్టీకార్యకర్త మునివేలు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం అక్కడికి వచ్చిన కార్యకర్తలు, గ్రామస్తులతో భువనేశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు, చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం భయపెట్టి ఇంట్లో కూర్చోబెట్టాలని ప్రయత్నాలు చేస్తోందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, అరెస్టులు, అక్రమాలతో ఇబ్బందులు పెట్టి బయటకు రాకుండా చేయాలని వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులను బయటకు రాకుండా చేసి, వచ్చే ఎన్నికల్లో ఏకపక్షంగా ఓట్లు వేయించుకుని గెలవాలని జగన్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జగన్ పాలనలో ఇప్పటి వరకు వేలాదిమంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులతో పాటు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని, రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకునేందుకు తెలుగుదేశం కార్యకర్తలంతా సిద్ధం అనే వాళ్లకు ధీటుగా సై అంటూ ముందుకు కదలాలని పిలువునిచ్చారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో పసుపుజెండాను ఎగరేయాలని, కార్యకర్తలే మా కుటుంబానికి కొండంత బలమన్నారు. నేను ధైర్యంగా పర్యటన చేస్తున్నానంటే దానికి గల కారణం మీరున్నారనే నమ్మకమని, చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో మీకు తెలుసని, వైసీపీ పాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు.

**చిత్తూరులో కార్యకర్త మోహన్ కుటుంబానికి భువనేశ్వరి పరామర్శ :** చిత్తూరు జిల్లాలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి శుక్రవారం పర్యటించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా చిత్తూరు రూరల్ మండలం, ముత్తుకూరు గ్రామంలో పార్టీ కార్యకర్త మోహన్ నాయుడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక 14-10-2023న మోహన్ నాయుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఈ క్రమంలో మోహన్ నాయుడు కుటుంబ సభ్యులను భువనమ్మ ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. మోహన్ నాయుడు కుటుంబానికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. మోహన్ నాయుడు పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి ఉచిత విద్య అందిస్తామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

**వినాయకస్వామిని దర్శించుకున్న భువనేశ్వరి :** కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని భువనేశ్వరి దర్శించుకున్నారు. మంగళ వాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు, జ్ఞాపికలు ఆలయ అర్చకులు, అధికారులు అందించారు. కాణిపాకం ఆలయంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న భువనేశ్వరి గోశాలలో గోవులకు పూజ చేసి, గోసేవ చేసుకున్నారు.

# విశాఖలో ఓట్ల తొలగింపు

## 10 మంది బీఎల్ఏలపై కేసు..



విశాఖపట్నం విశాఖలో జరిగిన ఓట్ల అక్రమాలపై ఎమ్మెల్యే గణబాబు ఫిర్యాదుతో ఎన్నికల సంఘం చర్యలకు ఉపక్రమించింది. గతేడాది అక్టోబర్ 27న విడుదల చేసిన ముసాయిదా జాబితాలో కొన్ని ఓట్లు తొలగించాలని దాదావు 163 మంది ఒకటికి మించి ఫారం-7లు దాఖలు చేశారు. దాదావు 5వేల ఓట్లు రద్దు చేయాలని ఆన్ లైన్ లో దరఖాస్తు చేశారు. ప్రతి పక్ష పార్టీల ఓట్లు తొలగించాలని ఈఆర్వోపై ఒత్తిడి తెచ్చారు. వైసీపీ నాయకులే ఓట్లు తొలగించినట్లు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పరిశీలనలో వెల్లడైంది. వైసీపీకి చెందిన 10 మంది బీఎల్ఏలు నిబంధనలు ఉల్లంఘించి ఫారం-7లు సమర్పించినట్లు రిటర్నింగ్ అధికారి తేల్చారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు పోలీస్ స్టేషన్లలో 10 మంది వైసీపీ బీఎల్ఏలపై కేసు నమోదైంది. వీరిలో కొందరు వైసీపీ పశ్చిమ ఇంచార్జి అడారి ఆనంద్ కార్యాయలంలో పని చేసే సిబ్బందిని గుర్తించారు.

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు..


## రాబోయే రెండు రోజులు తేలికపాటి వర్షాలు



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రల్లో పెరిగిపోతున్నా ఉష్ణోగ్రతలు. భానుడి భగభగలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫిబ్రవరి నెలలోనే మండే ఎండలతో ప్రజల అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ తరుణంలో వాతావరణ శాఖ ప్రజలకు కొంత ఊరట కలిగించిది. ఈ నెల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.
ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు తెలంగాణలో వర్షం పడే ఆవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపారు. ఓ మోస్తారు వర్షాలే కాని.. ఎలాంటి హెచ్చరికలు లేవని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. ఆ తరువాత సాధారణ వాతావర్ణమే ఉంటుందని పేర్కొంది. శుక్రవారం వాతావర్ణం సాధార ఉష్ణోగ్రతతోనే ఉంనట్లు వారు తిలిపారు. ఏపీలో కూడా వచ్చె రెండు రోజులు తెలికపాటి వర్షలు ఉండవచ్చు అని కేంద్ర వాతావర్ణ శాఖ అంచనాలు వేశారు. ఉత్తర కోస్తా ప్రాంతంలో శనివారం, ఆదివారం వర్షం పడే అవకాశం ఉంటుందన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతంలో కూడా వర్షలు సూచించారు. కాని కొన్ని చోట్ల మాత్రం పొడి వాతావరణమే ఉంటుంది.

# నేడు టీడీపీ మొదటి జాబితా?

- మంచి ముహూర్తం వచ్చేసిందన్న నేతలు
- సీనియర్లతో బాబు కీలక భేటి



అమరావతి : తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసే మొదటి జాబితాను రేపు విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు నాయడు శనివారం పార్టీ సీనియర్లతో కీలక సమావేశం నిర్వహించబోతున్నారు. శనివార జరిగే సమావేశానికి రావాలని సీనియర్లకు మెసేజ్ పంపించారు.
జనసేనతో పొత్తులో ఉన్న టీడీపీ తన మొదటి జాబితాను విడుదల చేయడానికి కసపరత్తు చేస్తోంది. ఇప్పటికే సీట్ షేరింగ్పై పవన్ కల్యాణ్తో పలు దఫాలు చర్చలు జరిపారు చంద్రబాబు. ఎవరు ఎక్కడ పోటీ చేయాలనే విషయంపై మాట్లాడుకున్నారు. ఎవరు ఎన్ని సీట్లపై పోటీ చేస్తున్నారో అన్నది క్లారిటీ ఇచ్చే ఛాన్స్ కూడా ఉందంటున్నారు. పది, పదిహేను రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోంది. అధికార వైసీపీ ఏడు జాబితాలను విడుదల చేసింది. వాటిలో కొన్ని మార్పులు చేర్పులు జరుగుతాయని అంటున్నారు. కూటమిగా బరిలో ఉంటామని చెబుతున్న టీడీపీ, జనసేన పోటీ చేసే అభ్యర్థులపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇది క్షేత్రస్థాయి కేడర్కు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. వాటికి చెక్ చెప్పేందుకు మొదటి జాబితా రిలీజ్ చేయాలని చూస్తోంది టీడీపీ.
బీజేపీతో పొత్తు విషయంలో క్లారిటీ రాలేదు. అయినా సర్వేల ఆధారంగా కొన్ని కీలకమైన సీట్లపై స్పష్టతతో ఉన్నామని టీడీపీ వర్గాలు అంటున్నాయి. ఈ దఫాలో టీడీపీ 36 సీట్లు ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. పొత్తులపై క్లారిటీ వచ్చిన తర్వాత మిగతా సీట్లు ప్రకటిస్తారని అంటున్నారు. ఈ విషయంలో పవన్ కల్యాణ్తో చర్చించిన తర్వాత జాబితాకు తుది మెరుగులు దిద్దారు. విజయవాడలో ముగ్గురు నేతలు చర్చించి శనివారం మంచి రోజు ఉందని ఈ జాబితాను విడుదల చేయబోతున్నారు.

# అద్దంకి సిద్ధం సభ చరిత్రలో నిలవాలి

## 'సిద్ధం సభ ఏర్పాట్ల సన్నాహక సమావేశంలో ఎంపి విజయసాయిరెడ్డి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బాపట్ల జిల్లా అద్దంకిలో మార్చి 3న జరగనున్న వైఎస్ఆర్ సిపి సిద్ధం సభ చరిత్రలో నిలవాలని రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పిలువునిచ్చారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నాల్గవ, చివరి సిద్ధం సభ ఏర్పాట్లపై గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో అద్దంకి సిద్ధం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు, బాపట్ల,పల్నాడు,ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల మధ్యలో ఉన్న అద్దంకి వద్ద నిర్వహించాలని నిర్ణయం తిసుకున్నట్టు చెప్పారు. ఈ సభ వచ్చే నెల 3 న ఆదివారం అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గం, కొర్సిపాడు మండలం, పిచ్చికల గుడిపాడు గ్రామ వద్ద జరుగుతుందని చెప్పారు. భీమిలి, ఏలూరు, రాప్తాడు సభలు ఎలా అయితే విజయవంతంగా నిర్వహించారో అదే విధంగా అద్దంకి సభను కూడా చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. గత మూడు సమావేశాలు విజయవంతమైన తరువాత తెలుగుదేశం పార్టీ నైతిక స్థైర్యం దెబ్బతిందని..ఆ పార్టీ సంగ్దిద్దంలో పడిపోయిందన్నారు. ఎన్నికలకు సిద్ధం అవుతున్న మన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఈ సిద్ధం సభలు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయాని చెప్పారు. మండల కేంద్రంగా కార్యకర్తలను సమీకరించాలని, దానికి పార్టీ అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. సభ వద్ద అన్ని మౌలిక సదుపాయలను పార్టీ కల్పిస్తుందని, సభ ఏర్పాట్లు, పర్యవేక్షణ కోసం 2000 మంది వాలంటీర్లు పని చేయనున్నారని తెలిపారు. సభ వద్ద రహదారుల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు ఏర్పాట్లు చూసుకుంటారని తెలియజేశారు. సిద్ధం సభ సన్నాహక సమావేశంలో మంత్రులు విడుదల రజని, మెరుగు నాగార్జున, ఎంపి మోపిదేవి వెంకటరమణ గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,పార్టీ సమన్వయకర్తలు పాల్గొన్నారు

# ఛలో విజయవాడ కంటిన్యూ

## ఏపీ సర్కారుతో ఉద్యోగ సంఘాల చర్చలు విఫలం

- ప్రభుత్వ తీరుపై మండిపాటు
- ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదని ఆగ్రహం
- ఉద్యమం కొనసాగించాలని నిర్ణయం
- పునరాలోచించుకోవాలని కోరిన ప్రభుత్వం



అమరావతి... ప్రభుత్వంతో చర్చలు విఫలమైనందున ఉద్యమాన్ని కొనసాగించాలని ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయి. ఈనెల 27న తలపెట్టిన చలో విజయవాడ ) కార్యక్రమంలు యథాతథంగా కొనసాగుతుందని ఉద్యోగ సంఘం నేతలు స్పష్టం చేశారు. గత సమావేశాల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ ప్రభుత్వం నెరవేర్చలేదని ఉద్యోగ సంఘ నేతలు మండిపడ్డారు. మధ్యంతర భృతి ప్రకటించాలని అడుగుతుంటే జులైలో పీర్సీ అమలు చేస్తామని తప్పించుకునేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల డిమాండ్ల విషయంలో ప్రభుత్వం నుంచి ఏమైనా పురోగతి కనిపిస్తే..అప్పుడు మరోసారి రాష్ట్ర కార్యవర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని లేకపోతే గతంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణ యథాతథంగా ఉంటుందని ఉద్యోగ సంఘ నేతలు తెలిపారు..

**ఉద్యోగుల పోరుబాట**

డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఉద్యమ పోరు నుంచి వెనక్కి తగ్గేది లేదని ఏపీ ఉద్యోగులు స్పష్టం చేశారు. మంత్రుల కమిటీతో జరిపిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేనందున ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తామని ఉద్యోగ సంఘ నేతలు బండి శ్రీనివాసరావు, బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. సంప్రదాయం ప్రకారం పీఆర్సీ నియమించినప్పుడు అది అమలయ్యే వరకు మధ్యంతర భృతి(.) ఇవ్వడం ఆనవాయితీ అని దాన్ని ప్రకటించాలని కోరితే జులై 31 లోవు పీఆర్సీ సెటిల్ చేస్తామని చెబుతోందన్నారు. పెండింగ్ బకాయిలే ఇవ్వలేని ప్రభుత్వం....14వేల 800కోట్ల పీఆర్సీ అరియర్స్ ఎక్కడ నుంచి తీసుకొచ్చి ఇస్తుందని ఉద్యోగ సంఘాలు ప్రశ్నించాయి. అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ , గత పీఆర్సీ అరియర్ లు, ఉద్యోగ విరమణ చేసిన వారికి చెల్లింపులు పై స్పష్టత ఇస్తామని గత సమావేశంలో మంత్రుల కమిటీ చెప్పింది. కానీ ఇప్పటికీ వాటిపై స్పష్టత ఇవ్వలేదని బొప్పరాజు వెంకటేశ్వర్లు మండిపడ్డారు. తాము చేసిన డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధకరణకు సంబంధించి ప్రభుత్వం ఇంకా ఇబ్బందులు పెడుతోందన్నారు. 10 వేల మందిని రెగ్యులర్ చేస్తామని చెప్పి ఇప్పటికీ 1300 మందిని మాత్రమే చేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని బొప్పరాజు వెంకటేశ్వర్లు మండిపడ్డారు. గత సమావేశంలో చెప్పిన వాటిని ప్రభుత్వం ఇంకా నెరవేర్చాల్సి ఉందని ఏపీ జేసీసీ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు అన్నారు. 30శాతం ఐఆర్ ప్రకటించాలని కోరితే...ప్రభుత్వం మాత్రం జూన్ నెలాఖరు కల్లా మొత్త పీఆర్సీ ఇస్తామని చెప్పిందన్నారు. పీఆర్సీ అరియర్స్ పైనా క్లారిటీ ఇవ్వలేదన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లుంవు, క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం చెబుతున్న దానికి, చేస్తున్నదానికి ఎక్కడా పొంతన కుదరడం లేదన్నారు.

**ప్రభుత్వం వాదన**

ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మార్చి నెలాఖరు కల్లా బకాయిల చెల్లింవు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పీఆర్సీని పూర్తిస్థాయిలో ప్రకటించనున్నందున ఐఆర్ గురించి ఆలోంచాల్సిన అవసరం లేదన్నారు. క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పై వచ్చిన వినతిపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ నెల 27 చలో విజయవాడను విరమించుకోమని ఉద్యోగ సంఘ నేతలను కోరామని....వారి నుంచి సానుకూల నిర్ణయమే వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

# తలకు తీవ్ర గాయాలతోనే ఎమ్మెల్యే మృతి

- పోస్టుమార్టం నివేదిక వెల్లడి
- విరిగిన దవడ ఎముక, ఎడమ కాలు, ఛాతి ఎముకలు
- ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదంలో భిన్న కోణాలు
- అతివేగమే కారణమంటూ ఎమ్మెల్యే సోదరి ఫిర్యాదు
- డ్రైవర్ ఆకాష్పై కేసు నమోదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత (37) శుక్రవారం తెల్లవారుజామున కారు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధిత˘మే. ఈ ఘటనపై ఎమ్మెల్యే లాస్య సోదరి నివేదిత పటాన్చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రైవర్ ఆకాశ్ నిర్లక్ష్యంగా కారు నడిపాడని లాస్య సోదరి నివేదిత తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతివేగంగా కారు నడిపి ఎమ్మెల్యే లాస్య మృతికి కారణమయ్యాడని, కారు డ్రైవర్ ఆకాశ్పై సెక్షన్ 304 ఏ కింద కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. ముందువెళ్తున్న వేరే వాహనాన్ని లాస్య కారు ఢీకొట్టినట్లుందని, ఎమ్మెల్యే సీటు బెల్టు కూడా పెట్టుకున్నట్లే ఉన్నారని ఆయన వెల్లడించారు.ప్రమాద ఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరా లప్రకారం.. గురువారం సదాశివపేటకు వెళ్లి వచ్చిన లాస్య నందిత శుక్రవారం ఉదయం అల్పాహారం కోసమని ఇంటి నుంచి బయల్దేరారు. శామీర్పేట వద్ద కారు ఔటర్ రింగ్ రోడ్డు పైకి చేరుకుంది. మరికొద్ది సేపట్లో ఓఆర్ఆర్ నుంచి ఎగ్జిట్ అవుతుందనుకున్న సమయం లో.. సుల్తాన్పూర్ వద్ద లాస్య ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తోన్న టిప్పర్ను ఢీకొట్టింది.ఆ తర్వాత నియంత్రణ కోల్పోయి రహదారి రెయిలింగ్ను ఢీకొట్టింది. రోడ్డు ప్రమాదం పటాన్చెరు పీఎస్ పరిధిలో జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. తలకు బలమైన గాయం, ఇంటర్నల్ బ్లీడింగ్ వల్లే లాస్య నందిత చనిపోయినట్లు పోస్టుమార్టం చేసిన వైద్యులు తెలిపారు. పోస్టుమార్టంను వీడియోగ్రఫీ చేసినట్లు, ఆ నివేదిక వచ్చేందుకు సమయం పడుతుందని పోలీసులు తెలిపారు.కాగా, తొలిసారి ఎమ్మెల్యే అయిన లాస్య నందిత మరణంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. లాస్య కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఇతర రాజకీయ పార్టీల నేతలు కూడా లాస్య మృతి పట్ల సంతాపం తెలిపారు. మరోవైపు, లాస్య నందిత కారు ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు.లాస్య నందిత అంతిమయాత్ర అశ్రునయనాల మధ్య శుక్రవారం సాయంత్రం జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొని ఆమె పాడె మోశారు.

**పోస్టుమార్టం రిపోర్ట్ విడుదల** కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. లాస్య నందిత పోస్ట్ మార్టం రిపోర్టును గాంధీ హాస్పిటల్ వైద్యులు విడుదల చేశారు. ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయని రిపోర్టులో వెల్లడైంది.లాస్య నందిత దవడ ఎముక విరిగిందని గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆమె ఎడమ కాలు ఎముక, ఛాతి ఎముకలు విరిగినట్లు పేర్కొన్నారు.

# బెయిల్పై విడుదలైన దస్తగిరి

- నాలుగు నెలలుగా కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి
- బందోబస్తు మధ్య పులివెందులకు
- ఎంపీ అవినాష్రెడ్డి ఇంటి పక్కనే ఉంటున్నా
- దేనికైనా సిద్ధమే నని ప్రకటించిన దస్తగిరి
- రామ్సింగ్కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని ప్రలోభాలు



కడప: గత అసెంబ్లీ ఎన్నికల్లో వివేకానందరెడ్డి హత్యను అడ్డం పెట్టుకొని సానుభూతితో జగన్ ఎన్నికల్లో గెలుపొందారని.. ఇప్పుడు మళ్లీ అదే కుట్రతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నారని వివేకా కేసులో అప్రూవర్గా మారిన దస్తగిరి ఆరోపించారు. నాలుగు నెలలుగా కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి.. శుక్రవారం సాయంత్రం బెయిల్పై విడుదలయ్యారు. యర్రగుంట్ల, వేముల పోలీసులు పెట్టిన అట్రాసిటీ, దాడి కేసుల్లో బెయిలు మంజూరు కావడంతో బయటికొచ్చారు. కడప జైలు అతిథిగృఏహంలో సీబీఐ అధికారులకు సమాచారం ఇచ్చి పోలీసు బందోబస్తు మధ్య పులివెందులకు వెళ్లారు.

**రాజీకి రావాలని అభ్యర్థించారు..**

వివేకా కేసులో అప్రూవర్గా ఉన్నాననే ఉద్దేశంతోనే.. వైకాపా పెద్దలు కుట్ర పన్ని కేసుల్లో ఇరికించి జైలుకు పంపించారని దస్తగిరి మీడియాకు వెల్లడించారు. జైల్లో ఉన్న సమయంలోనే వివేకా కేసులో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి తనను కలిశారన్నారు. డబ్బు ఆశచూపి రాజీకి రావాలని అభ్యర్థించారని పేర్కొన్నారు. సీబీఐ ఎస్పీ రామ్సింగ్కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని ప్రలోభపెట్టారన్న దస్తగిరి.. అప్రూవర్ నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పినట్టు వెల్లడించారు.
పులివెందులలో ఎంపీ అవినాష్రెడ్డి ఇంటి వద్దనే తాను నివాసం ఉంటున్నానని, ఎవరికీ భయపడే ప్రసక్తే లేదన్నారు. వివేకా విషయంలో తప్పు చేసి ప్రాయశ్చిత్తంతో అప్రూవర్గా మారానని, మరోసారి తప్పు చేయదల్చుకోలేదన్నారు. చావడానికైనా సిద్ధమే కానీ, జగన్, అవినాష్కు తలొగ్గనని స్పష్టం చేశారు

# అధికారులకు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము, చైతన్యమే కొండంత అండ అని సైకాలజీ ప్రొఫెసర్లు అన్నారు. ఇటీవల సంక్షేమ గృహాలలో జరుగుతున్న వరస సంఘటనలపై డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.శ్రీధర్ సూచన మేరకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంసిఆర్ హెచ్ఆర్డి డైరెక్టర్ జనరల్ మరియు తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ శశాంక్ గోయల్ మాట్లాడుతూ ఓరియంటల్ శిక్షణ తరగతులు హాస్టల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడాన్ని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను అభినందించారు. జిల్లా అధికారులకు జరిగిన ఓరియంటేషన్ శిక్షణ తరగతుల తీరు పట్ల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్.శ్రీధర్, కమిషనర్ రాహుల్ బొజ్జ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం అంతా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లాస్థాయిలో వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థులు, తల్లిదండ్రులను సమన్వయ పరిచే విధంగా శిక్షణ తరగతులను నిర్వహించాలని జిల్లా అధికారులకును కోరారు. హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, ఆరోగ్య సమస్యల విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి డి.ఉమాదేవి, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డిలు శిక్షణ తరగతులనుద్దేశించి సందేశం ఇచ్చారు. శిక్షణా తరగతుల కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.కందుకూరి ఉషారాణి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము మనోధైర్యాన్ని పెంచేలా శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నరు. చైతన్య సదస్సుల ద్వారానే విద్యార్థులకు మానసిక స్థైర్యం పెంపొందించడం సాధ్యమన్నారు. ఎంసిఆర్ హెచ్ఆర్డి హెడ్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ జి.పద్మజ, డాక్టర్ పి.స్వాతి, సైకాలజిస్ట్ శ్రీమతి సమత తదితరులు హాస్టల్ విద్యార్థులు నిత్యం సతమతమవుతున్న మానసిక ఒత్తిడి, నిద్రలేమి సమస్యలు, న్యూనత భావం తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయ అధికారులు, సిబ్బంది, తెలంగాణలోని 33 జిల్లా , సహాయ సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు దాదాపు 100 మంది తరగతులకు హాజరయ్యారు. జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. బిజీగా ఉండగా ఉదయం 9 గంటలకు ప్రారంభమైన శిక్షణా తరగతులు సాయంత్రం ఏడు గంటల వరకు జరగడం విశేషం తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సంక్షేమ శాఖ అధికారులు ఆసక్తిగా శిక్షణ తరగతులలో పాల్గొనడం మరో విశేషం.

# భారతావనిలో మోడీ అత్యుత్తమ ప్రధాని



## మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వేలో వెల్లడి

## సిఎంల ప్రజాదరణపైనా ఇండియా టుడే నివేదిక

**2047 నాటికి భారతదేశం 35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా అడుగులు వేస్తోంది. భారత్‌లో యువత ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశించి కొత్త ఆవిష్కరణలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్న పిలుపు ఇచ్చిన ప్రధాని మోడీ జాతీయవాదం, అంతర్జాతీయవాదానికి భవిష్యత్ తరాలు కృతజ్ఞతలు తెలుపుకునేలా వ్యవహరించడంతో పాటు అమృత కాలంలోనే పూర్తిగా అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి గట్టి పునాది వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే మూ డ్ ఆఫ్ ద నేషన్ పేరుతో ఇండియా టుడే నిర్వహించిన సర్వేలో 44 శాతం ప్రజాదరణతో మోదీ అగ్రస్థానం సాధించారు. దేశంలోనే ఎక్కువ పాపులారిటీ ఉంది ప్రధానికి అన్న విషయం తేల్చి చెప్పింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మరికొన్ని నెలల్లో పేళ్లు పూర్తి చేసుకోబో తోంది. ఈ పదేళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచ డానికి అనేక సంచలనాత్మక నిర్ణయాలు తీసు కుంది నరేంద్ర మోడీ సర్కార్. 2014లో కమలం పార్టీ అనూహ్య విజయం సాధించడంతో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చింది. ఇక అప్పటినుంచి నరేంద్రుడి ప్రభుత్వం వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఒక్కొటొక్కటిగా ప్రజలకు, దేశానికి మేలు చేసే అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది.

### అనేక కీలక నిర్ణయాలు


అది 2019..ఆగస్టు ఐదో తేదీన నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం ఓ సంచలన నిర్ణ యం తీసుకుంది. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ను నరేంద్ర మోడీ సర్కార్ రద్దు చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రా న్ని విభజించి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేసింది. ఇందులో ఒకటి జమ్మూ-కాశ్మీర్ కాగా రెండోది లడఖ్. ఈనేపథ్యంలో కాశ్మీర్ లోయలో ఉగ్రవాదంపై ఉ క్కుపాదం మోపింది. దీంతో గతంలో తుపాకుల చప్పుళ్లు వినిపించిన కాశ్మీర్ లోయ రూపురేఖలు ప్రస్తుతం మారిపోయాయి. కాశ్మీర్‌లోయలో ప్రస్తుతం ఎటు చూసినా పర్యాటకులు కనిపిస్తు న్నారు. నరేంద్ర మోడీ సర్కార్ తీసుకున్న నిర్ణయం ఫలితంగా కాశ్మీర్‌లో మళ్లీ పర్యాటకుల సందడి నెలకొంది. ఆర్థికంగా బలహీనమైన అగ్రవర్ణాల ప్రజల మేలు కోసం ఈడబ్ల్యుఎస్ కోటాను ప్రవేశపెట్టింది నరేంద్ర మోడీ సర్కార్. 2019లో కేంద్ర ప్రభుత్వం ఈ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈడబ్ల్యుఎస్ కోటా ఫలితంగా విద్య, ఉద్యోగ రంగాలలో అగ్రవర్ణాల పేద లకు రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుంది. అయితే ఈడబ్ల్యుఎస్ కోటా అర్హత పొందడానికి ఒక వ్యక్తి కుటుంబ ఆదాయం ఏడాదికి ఎనిమిది లక్షల రూపాయలు మించకూడదని షరతు విధించింది కేంద్ర ప్రభుత్వం.

### నేరంగా ట్రిపుల్ తలాక్

ముస్లిం మహిళల కన్నీళ్లకు కారణమైన ట్రిపుల్ తలాక్ కు సంబంధించి నరేంద్ర మోడీ సర్కార్ కీలక నిర్ణయం తీసు కుంది. ట్రిపుల్ తలాక్‌ను నేరంగా పరిగణించే బిల్లు 2019 జూలైలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసింది కేంద్రం. దీంతో ట్రిపుల్ తలాక్ పేరుతో తక్షణ విడాకులు తీసుకునే ముస్లిం పురుషులకు మూడేళ్ల జైలు శిక్ష పడుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడం అనేది ఎప్పటినుంచో ఉన్న డిమాండ్. ఎట్టకేలకు మహిళల కు సంబంధించిన ఈ బిల్లును సాకారం చేసింది నరేంద్ర మోడీ ప్రభుత్వం. ఆధునిక భారత రాజకీయాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఓ చారిత్రక ఘట్టం. దాదాపు 27 ఏళ్ల మహిళల సుదీర్ఘ కలను నరేంద్రుడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాకారం చేసింది.

### వస్తు సేవల పన్ను

వస్తు సేవల పన్ను విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అదే.. జీఎస్టీ. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం తీసుకున్న అత్యంత ముఖ్యమైన పన్ను సవరణే.. జీఎస్టీ. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తో కేంద్రం, రాష్ట్ర పన్నులు ఒకే గొడుగు కిందకు వచ్చాయి. అంతేకాదు లక్షలాది మంది వ్యాపారులను పన్ను పరిధిలోకి తెచ్చింది సర్కార్. దీంతో ప్రభుత్వ ఆదాయం కూడా భారీగా పెరిగింది. కిందటేడాది మే 28న పార్లమెంటు కొత్త భవనం ప్రారంభమైంది. సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోడీయే కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించారు.కొత్త భవనాన్ని పార్ల మెంట్ ఆఫ్ ఇండి యాగా ప్రకటించారు. అమృతకాలంలో భారతదేశ అత్యున్నత చట్టసభ సమున్నత లక్ష్యాలతో ముందుకె ళుతున్నట్లు నరేంద్ర మోడీ చెప్పారు. పార్లమెంటు కొత్త భవనం నిర్మాణానికి పెద్ద కసరత్తు జరిగింది. 2020 డిసెంబర్ 10న కొత్త భవనానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు.కొత్త భవనం నిర్మాణ పనులు శరవేగంగా జరిగాయి. అంతిమంగా పార్లమెంటు కొత్త భవనం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. పార్లమెంటు కొత్త భవనం నూటికి నూరుశాతం ప్రధాని నరేంద్ర మోడీ డ్రీమ్ ప్రాజెక్ట్. ఆధునిక వసతులతో , అధునాతన వసతులతో అంద రినీ ఆకట్టుకునేలా కొత్త భవనాన్ని నిర్మించింది కేంద్ర ప్రభుత్వం.





| రెండో స్థానం 15 శాతం | మూడో స్థానం 14శాతం | నాలుగో స్థానం 11 శాతం |
|---|---|---|
|  |  |  |
| వాజ్‌పేయీ | ఇందిరా గాంధీ | మన్మోహన్ సింగ్ |

### 'స్వచ్ఛ భారత్ అభియాన్'..

ఇది ప్రధాని నరేంద్ర మోడీ డ్రీమ్ మిషన్. దేశంలో పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహించడానికి 2014లో గాంధీ జయంతి రోజున ప్రధాని మోడీ 'స్వచ్ఛ భారత్ అభియాన్'ను ప్రారంభించారు. ఈ మిషన్‌లో భాగంగా ఐదేళ్లలో 100 మిలియన్లకు పైగా మరుగుదొడ్లను నిర్మించడం ద్వారా బహిరంగ మలవిసర్జన రహిత గ్రామీణ భారతదే శానికి రూపకల్పన చేసింది కేంద్ర ప్రభుత్వం. మరోవైపు అయోధ్య రామమందిర అంశం, నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ఒక కీలక ఘట్టంగా మారింది. ఐదు వందల ఏళ్లనాటి హిందువుల కలను సాకారం చేసిన హీరోగా ప్రధాని నరేంద్ర మోడీకి సామాన్య ప్రజల్లో ఇమేజ్ వచ్చింది. ప్రధాని కుర్చీలో నరేంద్ర మోడీ కాకుండా మరో నాయకుడు ఉంటే అయోధ్యలో రామమందిర నిర్మాణం ఇప్పటికీ అసంపూర్ణంగానే ఉండేదన్న అభిప్రాయం సమాజంలో నెలకొంది. పార్టీల కతీతంగా ప్రజలు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కర సేవకుడిగా సంకల్పం తీసుకున్న నరేంద్ర మోడీ, ప్రధాని అయ్యాక సంకల్పాన్ని నెరవేర్చుకున్నారన్న అభిప్రాయం సామాన్య జనంలో వినిపిస్తోంది.

జాతీయ రాజకీయాల్లో ఇప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీయే అత్యంత జనాకర్షణగల నాయకుడు. రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్మడం ద్వారా జీవితం మొదలెట్టిన నరేంద్ర మోడీ అంతిమంగా దేశ ప్రధాని అయ్యారు. ఈ మధ్యలో నరేం ద్రుడి జీవితం అనేక ఆటుపోట్లకు గురయ్యింది. విశ్వహిందూ పరిషత్ నుంచి 1987లో భారతీయ జనతా పార్టీలోకి ప్రవేశించారు నరేంద్ర మోడీ. ఆ తరువాత బీజేపీలో అంచె లంచెలుగా ఎదిగారు. 1990లో లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన అయోధ్య రథయాత్రకు అలాగే 1992లో మరళీ మనోహర్ జోషి చేపట్టిన కన్యాకుమారి-కాశ్మీర్ రథయాత్రకు నరేంద్ర మోడీ ఇన్‌చార్జీగా పనిచేశారు. మెల్లమెల్లగా గుజరాత్ బీజేపీలో ఒక ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. గుజరాత్ ముఖ్య మంత్రిగా కూడా నరేంద్ర మోడీ అనేక విజయాలు నమోదు చేశారు. నరేంద్ర మోడీ ప్రవేశించిన గుజరాత్ మోడల్, ఒక అభివృద్ధి నమూనాగా దేశమంతా పాపులరైంది. ఆ తరువాత జాతీయ రాజకీయాల్లో అనేక పరిణామాలు సంభవిం చాయి. ఈ నేపథ్యంలో 2014 మే 26న దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత 2019 లోక్ సభ ఎన్నికల్లో మ-రోసారి బీజేపీ విజయదుందుభి మోగించింది. నరేంద్ర మోడీ రెండోసారి ప్రధాని అయ్యారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ పదేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. అయినప్ప టికీ అవినీతి మరక అంటని రాజకీయ జీవితం ఆయనది. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అంటూ.. .సమాజంలోని అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటూ సాగిపోతున్నారు ప్రధాని నరేంద్ర మోడీ.

## దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రుల జాబితా

| అగ్ర స్థానం 52.7 శాతం ప్రజాదరణతో | రెండో స్థానం 51.3 శాతం | మూడో స్థానం 48.6 శాతం | నాలుగో స్థానం 42.6 శాతం | ఐదో స్థానం 41.4 శాతం | ఆరో స్థానం 41.1 శాతం | ఏడో స్థానం 40.1 శాతం | ఎనిమిదో స్థానం 36.5 శాతం | తొమ్మిదవ స్థానం 35.8 శాతం | పదో స్థానం 32.8 శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|
|  |  |  |  |  |  |  |  |  |  |
| ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ | ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ | అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ | గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ | త్రిపుర సీఎం మాణిక్ సాహా | గోవా సీఎం ప్రమోద్ సావంత్ | ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి | ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ | తమిళనాడు సీఎం స్టాలిన్ | బెంగాల్ సీఎం మమతా బెనర్జీ |



# బజ్‌బాల్‌కు గుడ్ బై.. జోరూట్ అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్!

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఎట్టకేలకు బజ్బాల్ అప్రోచ్కు గుడ్ బై చెప్పాడు. తన సహజ శైలికి తగ్గట్లు అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్తో ఇంగ్లండ్ను ఆదుకున్నాడు. భారత్తో రాంచీ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టో దూకుడే మంత్రంగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్..ఫస్ట్ సెషన్లోనే సగం వికెట్లు కోల్పోయింది.భారత అరంగేట్ర పేసర్ ఆకాశ్ దీప్ మూడు వికెట్లతో సత్తా చాటడంతో 112 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన బెన్ ఫోక్స్తో కలిసి జో రూట్ జట్టును ఆదుకున్నాడు. బజ్బాల్ అప్రోచ్కు గుడ్బై చెప్పి.. తన సహజ శైలిలో బ్యాటింగ్ చేశాడు. పూర్తిగా డిఫెన్స్కు పరిమితమవుతూ.. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. గత మ్యాచ్ల మాదిరి ఎలాంటి నిర్లక్ష్యపు షాట్లు ఆడకుండా జాగ్రత్తగా బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలో 108 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. జోరూట్(67 బ్యాటింగ్) నిలకడైన బ్యాటింగ్తో ఇంగ్లండ్ 198/5 స్కోర్తో టీ బ్రేక్కు వెళ్లింది. ఇక బజ్బాల్ అప్రోచ్ను పక్కనపెట్టిన తనదైన శైలిలో బ్యాటింగ్ చేయడంపై మాజీ క్రికెటర్లు ప్రశంసిస్తున్నారు. సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్.. జోరూట్ను కొనియాడుతూ ట్వీట్ చేశాడు.'ఇది టెస్ట్ మ్యాచ్లు గెలిపించిన జోరూట్ మోడ్. గ్లూ మోడ్. ప్లే బాల్కు కాస్త విశ్రాంతి ఇవ్వండి. భారత్ అద్భుతంగా ఆరంభిస్తే.. ఇంగ్లండ్ అసాధారణంగా పోరాడుతుంది. మొత్తానికి మంచి టెస్ట్ మ్యాచ్ను అభిమానులకు అందిస్తున్నారు.'అని ఏబీ డివిలియర్స్ పేర్కొన్నాడు. జోరూట్తో పాటు మైఖేల్ వాన్, సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజ ఆటగాళ్లు సైతం జోరూట్ బ్యాటింగ్ తీరును ప్రశంసిస్తున్నారు. ఈ మ్యాచ్లో బజ్బాల్ అప్రోచ్తో బ్యాటింగ్ చేసిన జాక్ క్రాలీ(42), బెన్ డక్కెట్(11), ఒలి పోప్(0), జానీ బెయిర్ స్టో(38), బెన్ స్టోక్స్(3) దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్కు మూడు వికెట్లు దక్కగా.. జడేజా, అశ్విన్ చెరో వికెట్ తీసారు.

# జో రూట్ సెంచరీ...




● తొలి మూడు వికెట్లను కుప్పకూల్చిన ఆకాశ్ దీప్ ● సిరాజ్‌కు రెండు వికెట్లు
● టీమిండియా-ఇంగ్లండ్ నాలుగో టెస్టు ● రాంచీలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్
● లంచ్ విరామం సమయానికి ఇంగ్లాండ్ స్కోరు 112/5 ● ఆదుకున్న రూట్, ఫోక్స్

రాంచీలో టీమిండియా, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఆట చివరికి ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ లో 7 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్టార్ బ్యాట్స్ మన్ జో రూట్ సెంచరీ సాధించి అజేయంగా నిలవడం విశేషం. రూట్ కు ఇది కెరీర్ లో 31వ టెస్టు సెంచరీ.

టీమిండియా కొత్త పేసర్ ఆకాశ్ దీప్ ధాటికి 112 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ జట్టును జో రూట్ ఆదుకున్నాడు. వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ బెన్ ఫోక్స్ తో కలిసి వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేశాడు. బెన్ ఫోక్స్ 126 బంతుల్లో 47 పరుగులు చేశాడు. ఈ జోడీని సిరాజ్ విడదీశాడు. బెన్ ఫోక్స్ ను అవుట్ చేసిన సిరాజ్... ఆ తర్వాత టామ్ హార్ట్ లేను పెవిలియన్ చేర్చాడు. దాంతో ఇంగ్లండ్ ఏడో వికెట్ కోల్పోయింది. ఈ క్రమంలోనే సెంచరీ పూర్తి చేసుకున్న రూట్... ఓల్లీ రాబిన్సన్ తో కలిసి విలువైన భాగస్వామ్యం నెలకొల్పాడు.

తొలి రోజు ఆట ముగిసే సమయానికి రూట్ 106 పరుగులతోనూ, రాబిన్సన్ 31 పరుగులతోనూ క్రీజులో ఉన్నారు. రూట్ మొత్తం 223 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు కొట్టాడు. టీమిండియా బౌలర్లలో ఆకాశ్ దీప్ 3, సిరాజ్ 2, జడేజా 1, అశ్విన్ 1 వికెట్ తీశారు.

ఈ మ్యాచ్ లో ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కెరీర్ లో తొలి టెస్టు ఆడుతున్న ఆకాశ్ దీప్ మూడు వికెట్లతో ఇంగ్లండ్ టాపార్డర్ ను దెబ్బతీశాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు జాక్ క్రాలే 42, బెన్ డకెట్ 11 పరుగులు చేశారు. ఓల్లీ పోప్ (0) డకౌట్ కాగా, జానీ బెయిర్ స్టో 38 పరుగులతో ఓ మోస్తరుగా రాణించాడు. కెప్టెన్ బెన్ స్టోక్స్ (3) నిరాశపరిచాడు.

## ఇంగ్లాండ్‌ను వణికించిన ఆకాశ్ దీప్..



రాంచీలో ఇంగ్లాండ్ తో జరుగుతున్న నాలుగో టెస్టులో యువ ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ చెలరేగాడు. అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్ లోనే ప్రత్యర్థి బ్యాట్స్ మెన్లను వణికించాడు. ఇంగ్లాండ్ ఓపెనర్లు జాక్ క్రాలే (42), బెన్ డకెట్ (11), వన్ డౌన్ లో వచ్చిన పోప్ (డకౌట్)లను పెవిలియన్ కు చేర్చి టాపార్డర్ ను కుప్పకూల్చాడు. ఆ తర్వాత బెయిర్ స్టో (38)ను అశ్విన్, బెన్ స్టోక్స్ (3)ను జడేజా ఔట్ చేశారు. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో లంచ్ విరామం సమయానికి 24.1 ఓవర్లలో 112 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయింది. అంతకు ముందు టాస్ గెలిచిన ఇంగ్లాండ్ బ్యాటింగ్ ను ఎంచుకుంది. టాస్ గెలిచిన ఆనందం వారికి ఎంతో సేపు నిలవలేదు.

## రాంచీ టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లండ్..



భారత్, ఇంగ్లండ్ మధ్య 5 మ్యాచ్ల టెస్ట్ సిరీస్లో కీలకమైన నాలుగవ మ్యాచ్ షురూ అయ్యింది. రాంచీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్లో టాస్ పడింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బ్యాటింగ్ ఎంచుకుని, ఆతిథ్య భారత్కు బౌలింగ్ అప్పగించాడు. ఇక భారత తుది జట్టులో ఒక మార్పు జరిగింది. పేసర్ ఆకాశ్ దీప్ అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేశాడు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ టీమిండియా క్యాప్ను ఆకాశ్ దీప్కు అందజేశారు. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వడంతో అతడి స్థానంలో ఆకాశ్ను జట్టులోకి తీసుకున్నారు.టాస్ గెలిస్తే తాము కూడా బ్యాటింగ్ చేసేవాళ్లమని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. పిచ్పై కొంచెం పొడిగా ఉండడంతో పాటు పగుళ్లు కనిపిస్తున్నాయని అన్నాడు. చివరి రెండు మ్యాచ్లో బాగానే రాణించామని, ఈ మ్యాచ్లోనూ అదే ప్రదర్శన చేయాలనుకుంటున్నామని అన్నాడు. జట్టులో చాలా మంది యువ ఆటగాళ్లు ఉండడం గర్వంగా ఉందని హిట్మ్యాన్ అన్నాడు. కుర్రాళ్లు బాధ్యతాయుతంగా, సవాలుగా తీసుకొని ఆడుతున్నారని, వారి ప్రతిభ, నైపుణ్యాలపై నమ్మకంగా ఉందని రోహిత్ శర్మ అన్నాడు. ఆకాశ్ దీప్ అరంగేట్రం చేస్తున్నాడని, జట్టులో ఇదొక్కటే మార్పు అని టాస్ అనంతరం రోహిత్ శర్మ చెప్పాడు.

## ఆకాశ్ దీప్ ఆగమనం అదిరింది



టీమిండియా యువ ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ ఆగమనం అదిరింది. అరంగేట్ర టెస్టులోనే నిప్పులు చెరిగే బంతులతో సత్తాచాటుతున్నాడు. అతడి ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్ బాట పట్టడానికి పోటీపడ్డారు. తన తొలి స్పెల్లోనే మూడు వికెట్లు తీసి తానెంతటి ప్రమాదకర బౌలరో ప్రపంచానికి ఆకాశ్ దీప్ చాటిచెప్పాడు.యువ పేసర్ ఆకాశ్ దీప్కు తోడుగా రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా కూడా రాణించడంతో నాలుగో టెస్టు తొలి రోజు టీ విరామానికి ఇంగ్లండ్ అయిదు వికెట్లు కోల్పోయి 198 పరుగులు చేసింది. అయితే ఆకాద్ దీప్ భారత టెస్టు క్యాప్ తీసుకునే సమయంలో రాంచీ స్టేడియం ఉద్వేగభరితంగా మారింది. టెస్టు క్యాప్ను అందజేసిన టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్తో పాటు ఆకాశ్ దీప్, తన కుటుంబం భావోద్వేగానికి గురయ్యారు. ఆకాశ్ దీప్ గురించి మాట్లాడుతూ ద్రవిడ్ ఎమోషనల్ అయ్యాడు. కష్టాల కడలి దాటుకుని వచ్చిన ఆకాశ్ను ఈ క్షణాన్ని ఆస్వాదించమని ద్రవిడ్ స్పీచ్ ఇచ్చాడు."బద్దీ అనే ప్రాంతం నుంచి ఆకాశ్ దీప్ ప్రయాణం మొదలైంది. రాంచీ నుంచి సుమారు 200 కిలోమీటర్ల దూరంలో ఆ ప్రాంతం ఉంది. ఆకాశ్ దీప్.. నీ ప్రయాణంలో ఎన్నో కష్టాలను దాటుకొనివచ్చావు. ఎంతో శ్రమించావు. ఒడిదొడుకులు ఎదుర్కొంటూ జీవితంలో ఎత్తుపల్లాలు చూశావు. అవిరామంగా పోరాడావు. క్రికెట్ కోసం బద్దీ నుంచి ఢిల్లీకి వెళ్లావు. 2007లో భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడం నీకు స్పూర్తిరగిలించింది. ఢిల్లీలో ఉండి కష్టపడ్డావు. ఆ తర్వాత ఢిల్లీ నుంచి కోల్కతాకు చేరుకున్నావు""దేశవాళీ క్రికెట్లో ఆకట్టుకునే ప్రదర్శనతో అదరగొట్టావు. నీ ప్రయాణం చివరకు రాంచీ చేరింది. ఇక్కడ నుంచి నీ సొంతూరు 200 కి.మీ దూరంలోనే ఉంది. ఈ రోజు టీమిండియా క్యాప్ను అందుకుంటున్నావు. ఈ మధురక్షణాన మీ తల్లి, మీ కుటుంబం నీతో పాటు ఉండటం స్పెషల్ ఫీలింగ్. కానీ దురదృష్టవశాత్తు మీ తండ్రి, మీ అన్నయ్య ఈ లోకాన్ని విడిచారు. కానీ ఎక్కడున్నా వాళ్ల ఆశీర్వాదం నీకు తప్పకుండా ఉంటుంది" "అరంగేట్రం చేస్తున్న నీకు టీమిండియా శుభాకాంక్షలు చెబుతుది. ఈ క్షణాన్ని, మ్యాచ్ను ఆస్వాదించు. దీనికి సంబంధించిన వీడియో బీసీసీఐ తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేసింది. రెండేళ్ల క్రితమే ఐపీఎల్లో ఆర్సీబీ ద్వారా భారత క్రికెట్కు పరిచయమైన ఆకాశ్ దీప్.. ఇప్పటి వరకు తన మార్క్ చూపించలేదు. కానీ దేశవాళీ క్రికెట్లో నిలకడగా రాణించి టీమిండియా పిలువు అందుకున్నాడు. క్రికెటర్ అవుతానంటే ముందుగా అతని తండ్రే ఒప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఒత్తిడి చేశాడు. కానీ ఆకాశ్ దీప్ మాత్రం ఆటపై మక్కువతో ఉద్యోగం చేసుకుంటూ ఓ లోకల్ అకాడమీలో చేరాడు.

### ఆసీస్ చేతిలో న్యూజిలాండ్

# ఘోర పరాజయం!




న్యూజిలాండ్ గడ్డపై ఆస్ట్రేలియా జైత్రయాత్ర కొనసాగుతోంది. మూడు మ్యాచ్ల టీ20 సిరీస్లో వరుసగా రెండు మ్యాచ్లు గెలిచింది. శుక్రవారం జరిగిన రెండో టీ20లో సమష్టిగా రాణించిన ఆస్ట్రేలియా 72 పరుగుల తేడాతో గెలుపొందింది.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 19.5 ఓవర్లలో 174 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్లతో 45), మిచెల్ మార్ష్(21 బంతుల్లో ఫోర్, 2 సిక్స్లతో 26), ప్యాట్ కమిన్స్( 22 బంతుల్లో 5 ఫోర్లతో 28) మెరుపులు మెరిపించారు. న్యూజిలాండ్ బౌలర్లలో లాకీ ఫెర్గూసన్(4/41) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. ఆడమ్ మిల్నే, బెన్ సియర్స్, మిచెల్ సాంట్నర్ తలో రెండు వికెట్లు తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన న్యూజిలాండ్.. 17 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది. గ్లేన్ ఫిలిప్స్(35 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్లతో 42) రాణించారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/34) నాలుగు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/16) రెండు వికెట్లు పడగొట్టారు. జోష్ హజెల్వుడ్, ప్యాట్ కమిన్స్, మిచెల్ మార్ష్ తలో వికెట్ తీసారు.ఆల్రౌండ్ ప్రదర్శనతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన ప్యాట్ కమిన్స్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. వరుసగా రెండు మ్యాచ్లు గెలిచిన ఆసీస్.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది.

# శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లపై బీసీసీఐ వేటు!




ఐపీఎల్ 2024 సీజన్ ప్రిపరేషన్స్ కోసం రంజీ ట్రోఫీకి దూరంగా ఉన్న టీమిండియా యువ బ్యాటర్లు శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోంది. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి ఈ ఇద్దరిని తొలగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ 2023లో శ్రేయస్ అయ్యర్ గ్రేడ్ బి కాంట్రాక్ట్తో రూ. 3 కోట్ల వార్షిక వేతనం పొందుతుండగా.. గ్రేడ్ సీలో ఉన్న ఇషాన్ కిషన్ ఏడాదికి కోటీ రూపాయల జీతం అందుకుంటున్నాడు. అయిదే బోర్డు ఆదేశాలను బేఖాతరు చేస్తూ రంజీ ట్రోఫీకి దూరంగా ఉన్న ఈ ఇద్దరిని సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి తొలిగించాలని బీసీసీఐ పెద్దలు నిర్ణయించినట్లు బోర్డు వర్గాలు తెలిపాయి.

అతిత్వరలోనే 2024కు సంబంధించిన కాంట్రాక్ట్స్ను బీసీసీఐ ప్రకటించనుంది. మానసిక సమస్యలతో సౌతాఫ్రికా పర్యటన నుంచి అర్థాంతరంగా తప్పుకున్నఇషాన్ కిషన్.. కొన్నాళ్లు ఆటకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా, కృఎనాల్ పాండ్యాతో కలిసి ఐపీఎల్ ప్రిపరేషన్స్ మొదలుపెట్టాడు.

మరోవైపు రంజీ క్రికెట్ ఆడాలని టీమిండియా మేనేజ్మెంట్ చేసిన సూచనలను అతను పట్టించుకోలేదు. దాంతో ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్కు ఇషాన్ కిషన్ను ఎంపిక చేయలేదు. ఇంగ్లండ్తో తొలి రెండు టెస్టో దారుణంగా విఫలమైన శ్రేయస్ అయ్యర్పై టీమిండియా మేనేజ్మెంట్ వేటు వేయగా.. అతను వెన్ను నొప్పి అంటూ రంజీ ట్రోఫీకి దూరంగా ఉన్నాడు.

అయితే అయ్యర్కు ఎలాంటి ఫిట్నెస్ సమస్యలు లేవని ఎన్సీఏ అధికారులు బీసీసీఐకి నివేదిక అందజేశారు. మరోవైపు రంజీ క్రికెట్ ఆడకపోవడంతో బోర్డు పెద్దలతో పాటు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆగ్రహంగా ఉన్నారు. బీసీసీఐ సెక్రటరీ జై షా.. ఎలాంటి ఫిట్నెస్ సమస్యలు లేకుండా.. జాతీయ జట్టుకు దూరంగా ఉన్న ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని ఆదేశించారు. స్వయంగా లేఖలు కూడా రాసారు. అయినా ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్లు ఈ ఆదేశాలను పట్టించుకోలేదు.

'అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ.. టీమిండియా ఆటగాళ్లకు సంబంధించిన సెంట్రల్ కాంట్రాక్ట్స్ను ఫైనలైజ్ చేసింది. అతి త్వరలోనే అధికారికంగా వెల్లడించనుంది. ఈ సెంట్రల్ కాంట్రాక్ట్స్ నుంచి ఇషాన్ కిషన్, అయ్యర్లను తొలగించే అవకాశం ఉంది. బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేస్తూ దేశవాళీ క్రికెట్ ఆడకపోవడంపై బోర్డు ఆగ్రహంగా ఉంది.'అని ఓ అధికారి మీడియాతో అన్నారు.

## చరిత్ర సృష్టించిన అశ్విన్..!




టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. టెస్ట్ ఫార్మాట్లో ఇంగ్లండ్పై వెయ్యికి పైగా పరుగుల చేయడంతో పాటు 100 వికెట్లు తీసిన తొలి ఆసియా ప్లేయర్గా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్తో రాంచీ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టో అశ్విన్ ఈ ఫీట్ సాధించాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జానీ బెయిర్ స్టోను ఔట్ చేయడం ద్వారా ఈ ఘనతను అందుకున్నాడు.ఈ వికెట్తో ఇంగ్లండ్పై అశ్విన్ 100 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఇప్పటికే బ్యాటింగ్లో ఇంగ్లండ్పై 1085 పరుగులు చేశాడు. ఓవరాల్గా టెస్టో ఇంగ్లండ్పై వెయ్యికి పైగా పరుగులతో పాటు 100 వికెట్లు తీసిన బౌలర్లలో అశ్విన్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో వెస్టిండీస్ దిగ్గజం సోబెర్స్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఆయన 3214 పరుగులతో పాటు 102 వికెట్లు తీసాడు. ఆస్ట్రేలియా బౌలర్ నోబెల్ 1905 పరుగులతో పాటు 115 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియాకే చెందిన జిఫ్ఫెన్ 1238 పరుగులతో పాటు 103 వికెట్లతో అశ్విన్ కన్నా ముందున్నారు. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన ఇంగ్లండ్కు భారత బౌలర్లు దిమ్మతిరిగే షాకిచ్చారు. అరంగేట్ర పేసర్ ఆకాశ్ దీప్ మూడు వికెట్లతో నిప్పులు చెరగగా.. అశ్విన్, జడేజా తలో వికెట్ తీయడంతో ఫస్ట్ సెషన్లోనే ఐదు వికెట్లు కోల్పోయింది.

## జో రూట్.. కోహ్లిని దాటి రోహిత్ సరసన!




రాంచీ వేదికగా భారత్తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ సెంచరీ సాధించాడు. 219 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్లో తన ఖాతాలో 31వ సెంచరీ వేసుకున్నాడు. బజ్బాల్ను వదిలిసే సెన్సార్లో జాగ్రత్తగా ఆడుతూ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. తొమ్మిది ఫోర్లు బాదాడు. 119 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసేసరికి జట్టు స్కోరును 302/7కి చేర్చాడు.

ఫామ్ కోల్పోయి విమర్శలు ఎదుర్కొంటున్న జో రూట్ ఎట్టకేలకు సెంచరీ సాధించాడు.

ఈ క్రమంలో పలు రికార్డులు బద్దలుకొట్టాడు. ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో 19వేల పరుగులు సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. ఇన్నింగ్స్ పరంగా 19వేల పరుగుల మార్కును వేగంగా అందుకున్న నాలుగో ఆటగాడు జో రూట్. 444 ఇన్నింగ్స్లో రూట్ ఈ ఘనత సాధించగా.. తొలి మూడు స్థానాల్లో విరాట్ కోహ్లి (399), సచిన్ టెండూల్కర్ (432), బ్రియాన్ లారా (433) ఉన్నారు.

అంతేగాక జో రూట్ మరో ఘనత సాధించాడు.

టెస్టు చరిత్రలో భారత్పై పది శతకాలు బాదిన తొలి క్రికెటర్గా జో రూట్ చరిత్రకెక్కాడు. 52 ఇన్నింగ్స్లో ఈ ఘనత అందుకున్నాడు. జో రూట్ తర్వాత స్థానాల్లో స్టీవ్ స్మిత్ (9 సెంచరీలు– 37 ఇన్నింగ్స్లు), గ్యారీ సోబర్స్ (8 సెంచరీలు – 30 ఇన్నింగ్స్లు), వివ్ రిచర్డ్స (8 సెంచరీలు – 31 ఇన్నింగ్స్లు) ఉన్నారు. ఇక అన్ని ఫార్మాట్లలో టీమిండియాపై రూట్కు ఇది 13వ సెంచరీ. ఈ జాబితాలో అగ్రస్థానంలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్ ఉన్నారు. వీరిద్దరు టీమిండియాపై 14 శతకాలు బాదారు.

ఇక ఫ్యాబ్–4లో అత్యధిక టెస్టు సెంచరీలు సాధించిన మూడో ఆటగాడిగా జో రూట్ నిలిచాడు. సుదీర్ఘ ఫార్మాట్లో విలియమ్సన్ (32), స్మిత్ (32), రూట్ (31), విరాట్ కోహ్లి (29) సెంచరీలు సాధించారు. కాగా, ప్రస్తుత అంతర్జాతీయ ఆటగాళ్లలో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మతో కలిసి రూట్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి రోహిత్, రూట్ 47 సెంచరీలు సాధించాడు. విరాట్ కోహ్లి (80), డేవిడ్ వార్నర్ (49) టాప్–2లో ఉన్నారు.

## మెరుగైన స్థితిలో ఇంగ్లండ్



రాంచీ వేదికగా భారత్తో జరుగుతున్న నాలుగో టెస్టు తొలి రోజు ఆటలో ఇంగ్లండ్ మెరుగైన స్థితిలోనే నిలిచింది. శుక్రవారం ఆట ముగిసేసరికి 90 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 302 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ (106★; 226 బంతుల్లో) అజేయ సెంచరీతో సత్తాచాటాడు. అతడికి తోడుగా క్రీజులో ఒలీ రాబిన్సన్ (31★; 60 బంతుల్లో) ఉన్నాడు.తొలి రోజు ఆటలో ఇరు జట్లు మధ్య హోరాహోరీ పోటీ సాగింది. అరంగేట్ర బౌలర్ ఆకాశ్ దీప్ చెలరేగడంతో ఇంగ్లండ్ 57 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. బెన్ డకెట్ (42; 42 బంతుల్లో), ఒలీ పోప్ (0; 2 బంతుల్లో), జాక్ క్రాలే (11; 21 బంతుల్లో) వరుసగా పెవిలియన్కు చేరారు. జడేజా, అశ్విన్ కూడా బంతిని తిప్పడంతో ఇంగ్లండ్ 112 పరుగులకే అయిదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన బెన్ ఫోక్స్ (47; 126 బంతుల్లో) కలిసి జో రూట్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఆరో వికెట్కు 113 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నమోదుచేశాడు. వీరద్దరు జాగ్రత్తగా ఆడటంతో రెండో సెషన్లో ఇంగ్లండ్ వికెట్ కోల్పోలేదు. ప్రస్తుత టెస్టు సిరీస్లో ఓ సెషన్లో ఇంగ్లండ్ వికెట్ పడకుండా ఆడటం ఇదే తొలిసారి.అయితే ఆఖరి సెషన్ ప్రారంభంలో మహ్మద్ సిరాజ్ చెలరేగడంతో స్వల్పవ్యవధిలోనే ఇంగ్లిష్ జట్టు రెండు వికెట్లు కోల్పోయింది. ఫోక్స్తో పాటు హార్ట్లీని సిరాజ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత బ్యాటింగ్కు వచ్చిన రాబిన్సన్తో కలిసి రూట్ ఎనిమిదో వికెట్కు అభేద్యమైన అర్ధశతక (57) భాగస్వామ్యాన్ని నమోదుచేశాడు. ఈ క్రమంలో 219 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు.

# కొత్త దంపతుల మెరుపులు

## తంత్ర రిలీజ్-డేట్ పోస్టర్

తమ సినిమాకి ఎ సర్టిఫికేట్ రావడంపై 'తంత్ర' టీమ్ డిఫరెంట్‌గా రియాక్ట్ అయ్యింది. మా సినిమాకి పిల్ల బచ్చాలు రావద్దని హెచ్చరిస్తూ ” ని పెద్దగా హైలైట్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేసింది చిత్ర బృందం. నిజానికి ఇదొక సరికొత్త క్రియేటివ్ ప్రమోషనల్ స్ట్రాటజీ. అలానే తమ సినిమా మంచి హర్రర్ ఎలిమెంట్స్‌తో థ్రిల్ చేస్తుందని కాన్ఫిడెంట్‌గా ఉన్న మేకర్స్ తమ సినిమాకి చిన్నపిల్లలు రావద్దని వారిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్‌ను యూత్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. హీరోయిన్ అనన్య నాగళ్ల పల్లెటూరి అమ్మాయిగా, క్షుద్ర పూజలకి గురైన బాధితురా లిగా టీజర్లో కనపడితే.. 'ధీరే ధీరే' సాంగ్లో అందమైన ప్రియురా లిగా కుర్రాళ్ల మనసుల్ని కొల్లగొడు తోంది. అనన్య నాగళ్లకి జోడీగా శ్రీహరి ఫ్యామిలీ నుంచి వచ్చిన ధనుష్ రఘుముద్ర మంచి స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నాడు. వీరే కాకుండా మర్యాదరామన్న ఫేం సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ఈ హార్ట్‌బీటింగ్ హర్రర్ డ్రామాకి తమదైన గాఢతని తీసుకొచ్చారని దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి తెలిపాడు. మారుమూల శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామం నుంచి వచ్చిన ఈ దర్శకుడు వాల్‌పోస్టర్లలో పనిచేసే స్థాయికి ఎదిగి, సినిమా తీయాలన్న తన లక్ష్యాన్ని తంత్రతో సాధించాడు.



## లవ్ గురు లిరికల్ సాంగ్

వైవిధ్యమైన కాన్సెప్ట్ మూవీస్ చేస్తూ సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో హీరోగా ఓ ప్రత్యేకత తెచ్చుకున్నారు విజయ్ ఆంటోనీ. తన ప్రతి సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ఈ టాలెంటెడ్ హీరో. విజయ్ ఆంటోనీ తొలిసారి రొమాంటిక్ ఎంటర్ టైనర్ జానర్ లో నటిస్తున్న రోమియో మూవీ తెలుగులో లవ్ గురు పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో మృణాళిని రవి హీరోయిన్‌గా నటిస్తోంది. లవ్ గురు సినిమాను విజయ్ ఆంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్ పై మీరా విజయ్ ఆంటోనీ సమర్పణలో విజయ్ ఆంటోనీ నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి 'చెల్లెమ్మవే..' అనే సిస్టర్ సెంటిమెంట్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు. భరత్ ధనశేఖర్ సంగీతాన్ని అందించగా..ఆదిత్య అర్కే పాడారు. 'చెల్లెమ్మవే చెయ్యి పట్టుకోవే..నా చెల్లివే..నువు నా చెల్లివే..నేనున్నదే నీ కోసమే..విధి రాసెనే, ఒక రాతనే...ఆ ఆటలో ఎద కృాఎంగెనే..' అంటూ హీరో తన సోదరిని తల్చుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలతో ఎమోషనల్‌గా సాగుతుందీ పాట. రొమాంటిక్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న లవ్ గురు సినిమాలో హార్ట్ టచింగ్ సెంటిమెంట్ కూడా ఉంటుందని ఈ పాటతో తెలుస్తోంది. లవ్ గురు సినిమాను సమ్మర్ లో విడుదల చేయబోతున్నారు. విజయ్ ఆంటోనీ ఈ సినిమాతో మరింతగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు.




## లైన్ మ్యాన్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్

తెలుగు, తమిళ సినిమాల్లో విభిన్నమైన సినిమాలు చేస్తూ తనదైన ప్రత్యేకతను సంపాదించుకున్న హీరో త్రిగుణ్. ఇప్పుడు ఆయన కన్నడ సినీ ఇండస్ట్రీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వటానికి సిద్ధమయ్యారు. ఆ సినిమాయే లైన్ మ్యాన్. వి.రఘుశాస్త్రి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాను కన్నడ, తెలుగు భాషల్లో విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. మాండ్య ప్రాంతంలోని సమీప గ్రామాల్లోనిఅక్కడి వాతావరణాన్ని చక్కగా ఆవిష్కరిస్తూ కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

ఈ క్రమంలో లైన్ మ్యాన్ మూవీకి సంబంధించి ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ను మేకర్స్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. దీనికి ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషనల్ కంటెంట్ అందరిలోనూ ఆసక్తిని మరింతగా పెంచింది. ఓ లైన్ మ్యాన్ జీవితంలోని ముఖ్యమైన, ఆసక్తికరమైన అంశాలను ఇందులో ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ను గమనిస్తే రెండు కరెంట్ స్తంభాలతో క్రియేటివ్గా డిజైన్ చేయబడింది. ఇక లైన్ మ్యాన్ ఈ స్తంభాలను ఎక్కడానికి ప్రధానంగా ఉపయోగించే నిచ్చెనను మన కథానాయకుడు త్రిగుణ్ పట్టుకుని ఉన్నారు. అలాగే సినిమాలోని ఇతర పాత్రలను కూడా ఈ పోస్టర్లో మనం గమనించవచ్చు. వీరి జీవితాలకు, లైన్ మ్యాన్ జీవితానికి ఉన్న సంబంధం ఏంటనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే మరి. లైన్ మ్యాన్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్తో ఇందులో ఎంటర్టైన్మెంట్ సహా ఇతర ప్రధానాంశాలు ఎలా ఉంటాయో చూడాలనే ఆసక్తి అందరిలోనూ పెరిగింది. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, కన్నడ భాషల్లో మార్చి 15న గ్రాండ్ రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాతో త్రిగుణ్ కన్నడ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టటమే కాకుండా, ఇలాంటి కథాంశంతో సినిమా చేయటం ద్వారా ప్రాంతీయత భావనను అందరిలోనూ తొలగించి భాషా పరమైన అడ్డంకులను అధిగమించవచ్చనని తెలియజేయటానికి ఇదొక నిదర్శనంగా చెప్పొచ్చు.



రకుల్ ప్రీత్ సింగ్ –జాకీ భగ్నానీ వివాహ బంధంతో ఒకటైన సంగతి తెలిసిందే. ప్రేమ బాంధవ్యానికి ఫుల్ స్టాప్ పెట్టి పెళ్లితో ఒకటయ్యారు. ఇక జోడీ పెళ్లి సెలబ్రేషన్స్ లో భాగంగా ఎంత అందంగా ముస్తాబ య్యారో? వర్ణించడానికి మాటలు చాలవు అనడంలో అతిశయోక్తి లేదు. ముందొస్తు పెళ్లి వేడుక ధోల్ నైట్ నుంచి వివాహం జరిగే వరకూ డిజైనర్ దుస్తుల్లో దంపతుల అలంకరణ ఎంతో ప్రత్యేకంగా హైలైట్ అయింది. పార్టీలో సంప్రదాయ దుస్తుల్లో మ మెరిసిపోగా.. గ్రీన్ కలర్ షమ్మీరీ షరారా ధరించి డైమండ్ చోకర్ నెక్లెస్ లో రకుల్ దర్శనమివ్వగా.. జాకీ కలర్ బ్లాక్ ఔట్ ఫిలో మెరిసాడు. ఇంకా సంగీత..వివాహ్ వేడుక కోసం మరింత ప్రత్యేకమైన డిజైనర్ దుస్తుల్లో తళకులీనారు. తరుణ్ తహిలియాని లెహంగా లో రకుల్ ఎంతో అందంగా ముస్తాబైంది. ధగధగలాడిపోతున్న డిజైనర్ దుస్తులకు మ్యాచింగ్ జ్యూయలెరీ అంతే అందంగా కుదిరింది. నుదిటిన పాపిడి బొట్టు..మెడలో పొడి డిజైన్ తో కూడిన ఏడు వారాల నగలు.. చేతులకు అంతే మందైన డిజైన్‌తో కూడిన గాజులు ధరించింది. ముఖానికి సమపాళ్లలో మ్యాకప్ అన్ని పక్కాగా కుదిరాయి. రకుల్ ని మ్యాచ్ చేస్తూ జాకీ కూడా అంతే మనోహరంగా ముస్తాబయ్యాడు. డ్రెస్ నుంచి ప్రతీది పక్కాగా రకుల్ ని మ్యాచ్ చేసాడు.




## తెలుగు చిత్ర పరిశ్రమ గర్వపడేలా దుబాయిలో గామా అవార్డ్స వేడుక

దుబాయ్లో ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా తెలుగు మూవీ అవార్డ్స 4 ఎడిషన్ అంగరంగ వైభవంగా జరగనుంది. మార్చి 3న దుబాయ్ లోని జబిల్ పార్క్ లో ప్రెస్టీజియస్ గా ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ ప్రెజెంట్స్ గామా అవార్డ్స వేడుక నిర్వహించనున్నారు. ఏ ఎఫ్ ఎం ప్రాపర్టీస్ సారధ్యంలో గామా అవార్డ్స చైర్మన్ కేసరి త్రిమూర్తులు గారు ఈ వేడుకను నిర్వహించబోతున్నారు. శుక్రవారం ఈ వేడుకకు సంబంధించి కర్టెన్ రైజర్ కార్యక్రమం హైదరాబాదులోని ప్రసాద్ లాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జ్యూరీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ కోటి, జ్యూరీ సభ్యులు వివిఎన్ ఆదిత్య, రఘు కుంచె, నిర్మాత డీ వీ వీ దానయ్య, దర్శకులు సాయి రాజేష్, ప్రసన్న, హీరోయిన్ డింపుల్ హయతి,గామా అవార్డ్స సీఈఓ సౌరభ్, ఏఎఫ్ఎం ప్రాపర్టీస్ సుశీల్, ఫణి మాధవ్ కలిసి ఈ అవార్డుకు సంబంధించి ట్రోఫీను లాంచ్ చేశారు.



ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కోటి మాట్లాడుతూ..గతంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన గామా అవార్డ్స కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. మధ్యలో మూడేళ్ల పాటు కోవిడ్ తో పాటు ఇతర కారణాలతో కేసరి త్రిమూర్తులుగారు ఈ వేడుకను నిర్వహించలేకపోయారు. కానీ ఈసారి టాలీవుడ్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ అవార్డ్స వేడుకను నిర్వహించబోతున్నారు. 2021, 2022, 2023 లో విడుదలైన చిత్రాలనుంచి – బెస్ట్ యాక్టర్(మేల్, ఫిమేల్), బెస్ట్ మూవీ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సింగర్ (మేల్, ఫిమేల్), బెస్ట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, బెస్ట్ లిరిక్స్, బెస్ట్ సెలబ్రిటీ సింగర్, వంటి వివిధ కేటగిరీలకు అవార్డ్స అందజేయనున్నాం. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి అతిరథ మహారథులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు అని చెప్పారు. దర్శకుడు వివిఎన్ ఆదిత్య మాట్లాడుతూ..ఈ జ్యూరీలో సభ్యుడిగా ఉండడం చాలా ఆనందంగా ఉంది. కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేయడానికి త్రిమూర్తులు గారు నిర్వహిస్తున్న ఈ వేడుక తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వకారణంగా చెప్పుకోవచ్చు. చాలా జెన్యూన్ గా అవార్డు వేడుకను నిర్వహించబోతున్నాం అని చెప్పారు.

## అందాల శ్రీలీల



పెళ్లి సందడి సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. ఈ అమ్మడు తెలుగు మూలాలు ఉన్న ముద్దుగుమ్మ అయినా కూడా స్టార్ హీరోల దృాఎష్టిని ఆకర్షిస్తుంది. రాఘవేంద్ర రావు పరిచయం చేయడంతో అదృాఎష్టం కలిసి వచ్చి మొదటి సినిమా నిరాశ పరిచినా కూడా వరుసగా ఆఫర్లు దక్కించుకుంది. హీరోయిన్ గా శ్రీలీలకు టాలీవుడ్ లో ధమాకాతో మంచి కమర్షియల్ హిట్ దక్కింది. దాంతో వెంటనే మూడు నాలుగు సినిమాల్లో చేసే అవకాశాలు దక్కించుకుంది. రికార్డ్ స్థాయి పారితోషికం కూడా అందుకుంటూ దూసుకు పోతుంది. ఈ మధ్య వరుసగా శ్రీలీల ఫ్లాప్స్ తో సతమతం అవుతుంది. అయినా కూడా చేతిలో సరిపోను సినిమాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒక వైపు షూటింగ్స్ తో బిజీగా ఉండి కూడా మరో వైపు ఇలా ఫోటో షూట్స్ తో అలరిస్తూ ఉంటుంది. అందాల ముద్దుగుమ్మ శ్రీలీల తాజాగా ఇలా లాంగ్ షాట్ లో కన్నుల విందు చేసింది. ఆకట్టుకునే కలర్ ఫుల్ డ్రెస్ లో డిమ్ లైట్ లో శ్రీలీల కెమెరాకు ఫోజ్ ఇచ్చిన తీరు అందరిని ఆకట్టుకుంది. అందాల శ్రీలీల మరింతగా ముందు ముందు స్కిన్ షో చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## మార్చి బాక్సాఫీస్

మార్చి నెల.. ఇట్స్ ఎగ్జామ్స్ టైమ్.. విద్యార్థులంతా పరీక్షల్లో బిజీగా ఉంటారు. తల్లిదండ్రులేమో వారిని చదివించే పనిలో ఉంటారు. చాలా మంది ఎలాంటి టూర్లు, క్యాంపులు పెట్టుకోరు. ఫంక్షన్లకు కూడా తక్కువగానే అటెండ్ అవుతుంటారు. కేవలం దృష్టంతా ఎగ్జామ్స్ పైనే పెడతారు. దీంతో ఈ సీజన్ లో సినిమాలు కాస్త తక్కువగానే రిలీజ్ అవుతుంటాయి. ఆడియన్స్ తాకిడిని దృష్టిలో పెట్టుకుని నెక్స్ట్ మంత్ లో రిలీజ్ చేస్తుంటారు మేకర్స్. అయితే ఈ సారి మాత్రం బాక్సాఫీస్ వద్ద సినిమాల రూట్ మారింది. ఎప్పుడూ లేనంతలా భారీ స్థాయిలో మూవీలు రిలీజ్ అవుతున్నాయి. టాలీవుడ్, హాలీవుడ్, బాలీవుడ్ చిత్రాలతో కలిపి 13 చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. ఇన్ని తెలుగు స్ట్రయిట్ మూవీలు.. మార్చి నెలలో రిలీజ్ అవ్వడం ఇదే తొలిసారి. అయితే ఏప్రిల్ లేదా మేలో పార్లమెంట్, ఏపీ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మార్చిలోనే రిలీజ్ చేసేందుకు మేకర్స్ మొగ్గు చూపిస్తున్నారు. ఓ సారి మార్చి బాక్సాఫీస్ పరిస్థితేంటో చూద్దాం.

ఇక మార్చి 1న శుక్రవారం పడుతుండడంతో ఫస్ట్ రోజు నుంచే సినిమాల సందడి మొదలు కానుంది. మెగా హీరో వరుణ్ తేజ్ హీరోగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో తెరకెక్కిన ఆపరేషన్ వాలంటైన్ రిలీజ్ కానుంది. ఇప్పటికే వరుణ్.. ఈ మూవీ కోసం పెద్ద ఎత్తున ప్రమోషన్లు నిర్వహిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమాపై మంచి బజ్ కూడా క్రియేట్ అయింది. ఈ మూవీతోపాటు చారి 111, భూతద్దం భాస్కర్ నారాయణ, రామ్ గోపాల్ వర్మ వ్యూహం, రజాకార్ మూవీలు కూడా విడుదల కానున్నాయి. లేటెస్ట్ గా మరో రెండు రెండో వారంలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ సందడి చేయనున్నారు. ఆయన నటించిన అడ్వెంచర్ థ్రిల్లర్ గామి మూవీ మార్చి 8వ తేదీన రిలీజ్ కానుంది. నాలుగేళ్ల పాటు షూటింగ్ జరుపుకున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ఫ్యాన్స్ తోపాటు మూవీ లవర్స్ ఈగర్లీ వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమాతోపాటు గోపీచంద్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ భీమా మూవీ కూడా అదే రోజు విడుదల కానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు గోపీచంద్. ఆర్జీవీ శపథం, ఉత్సవం కూడా శివరాత్రి కానుకగానే థియేటర్లోకి రానున్నాయి. బాక్సాఫీస్ కలెక్షన్స్ ఎంతంటే.. బ్రోచేవారెవరురా కాంబో మరోసారి రిపీట్ కానున్న విషయం తెలిసిందే. హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృాఎష్ణ నటిస్తున్న ఓం భీమ్ బుష్ మూవీ.. మార్చి 22వ తేదీన విడుదల కానుంది. వీరి కాంబోలో మరోసారి కడుపుబ్బా నవ్వుకోవడానికి ప్రేక్షకులు వెయిట్ చేస్తున్నారు. ఈ మూవీతోపాటు మరో రెండు చిత్రాలు.. ఆ ఒక్కటి అడక్కు, కలియుగం పట్టణంలో థియేటర్లో సందడి చేయనున్నాయి. ఇక మంత్ లాస్ట్ లో యంగ్ హీరో సిద్ధు జొన్నలగొడ్డ టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సందడి చేయనున్నారు. అనుపమ పరమేశ్వరన్ నటించిన రొమాంటిక్ క్రైమ్ కామెడీ మూవీ టిల్లు స్క్వేర్ మార్చి 29వ తేదీన విడుదల కానుంది. ఇప్పటికే ట్రైలర్.. యూత్ ను ఎంతో ఆకట్టుకుంది. మొత్తానికి మార్చి నెలంతా వరుస సినిమాలు సందడి చేయనున్నాయన్న మాట. మరి వసూళ్లు ఎలా ఉంటాయో చూడాలి.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044